సూర్య 19 వ వసంతంలోకి ...
www.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

గురువారం | 12 ఫిబ్రవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 113
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం, దశమి ఉ.11.45, జ్యేష్ఠ మ.1.27, వర్జ్యం రా.10.17 నుంచి 12.01 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.20 నుంచి 11.06 వరకు తిరిగి మ.2.52 నుంచి 3.37 వరకు

## ట్రేడ్‌డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో
# సవరణలు

● జాబితా నుంచి పప్పుధాన్యాలను తొలిగించిన వైట్‌హౌస్ ● భారత్ సుంకాలను తగ్గించే జాబితాలో శ్వేతసౌధం మార్పులు ● తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై సవరించిన 'ఫాక్ట్‌షీట్' విడుదల


6 లో




మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో భాగంగా భారత్ సుంకాలను తగ్గించే లేదా తొలగించే అమెరికా ఉత్పత్తుల జాబితా నుంచి పప్పుధాన్యాలను శ్వేతసౌధం తొలిగించింది. అలాగే భారత్‌కు సంబంధించిన ఒక కీలక పదాన్ని కూడా మార్చింది. ఈ మేరకు తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై సవరించిన 'ఫాక్ట్ షీట్'ను విడుదల చేసింది.భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందంలో ఉండనున్న కీలక వివరాలతో వైట్హౌస్ సోమవారం అర్ధరాత్రి ఒక ఫ్యాక్ట్ షీట్ను విడుదల చేసింది.

అందులో భారత్ కొన్ని రకాల పప్పుధాన్యాలపై సుంకాలను తగ్గిస్తుందని శ్వేతసౌధం పేర్కొంది. ఆ తర్వాత మంగళవారం విడుదల చేసిన సవరించిన నివేదికలో ప్రస్తావినను తొలగించింది. నట్స్, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి జాబితా నుంచి పప్పుధాన్యాలను తొలగించింది.

## అవిశ్వాస తీర్మానంలో లోపాలు

● సవరించి తిరిగి ప్రవేశపెట్టాలని ఓం బిర్లా ఆదేశం
● స్పీకర్‌పై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం
● తేదీలో పొరపాటు ఉందని గుర్తించిన స్పీకర్



వివరాలు-6లో

## కూటమి ఐక్యతే బలం
# అభివృద్ధే అజెండా

● ఐక్యంగా, బలంగా మరో 15 ఏళ్లు కూటమి కొనసాగాలి ● గుజరాత్ తరహాలో ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం ● సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ఎన్నికల నాటి కంటే ప్రజా మద్దతు రెట్టింపు ● ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ఎమ్మెల్యేలు, మంత్రులదే బాధ్యత ● కేంద్ర సాయం లేకపోతే ఇన్ని కార్యక్రమాలు సాధ్యం కాదు ● ఎన్నికల సమయంలో ఏ స్ఫూర్తితో పని చేశామో అదే స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగాలి ● ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు


2 లో

రాష్ట్రంలో మరో 15 ఏళ్ల పాటు కూటమి ఐక్యత ఇలాగే కొనసాగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు ఏర్పడలేదని, ఇది శుభ పరిణామమని చెప్పిన సీఎం ఇదే ఐక్యత ఇకపైనా కొనసాగాలని, అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇందుకు తగ్గట్టుగా మంచి పనులు చేసి ఎమ్మెల్యేలు పేరు తెచ్చుకోవాలన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అమరావతి నుంచి స్వర్ణాంధ్ర వరకు
# అభివృద్ధి ప్రయాణం

● సుస్థిర అభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉంది ● గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభాలుగా వ్యవసాయం, మత్స్యరంగం ● ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ● బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ విధాన ప్రకటన

రాష్ట్ర పునర్నిర్మాణం నుంచి స్వర్ణాంధ్ర లక్ష్య సాధన వరకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ తెలిపారు. బుధవారం శాసనసభ ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ ప్రభుత్వ విధానాలు, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర ప్రసంగం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన ఆర్థిక, పరిపాలనా సవాళ్లను అధిగమిస్తూ సుస్థిర అభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని, దీని కోసం దీర్ఘకాలిక దృష్టిపథం రూపొందించామని చెప్పారు.


2 లో


# హుషారుగా అసెంబ్లీ బాట

● అసెంబ్లీలో రాజకీయ రంగుల సందడి ● చాలా రోజుల తర్వాత ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు ● ఉత్సాహభరిత వాతావరణంలో ఆరంభం ● మంత్రులు, ఎమ్మెల్యేల సరదా సంభాషణలు


2 లో

చాలా రోజుల విరామం తర్వాత ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు తొలి రోజే ఉత్సాహం, ఉద్రిక్తత, రాజకీయ చమత్కారాలతో నిండిపోయాయి. ఉదయం నుంచే అసెంబ్లీ ప్రాంగణం సందడిగా మారింది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఒకరితో ఒకరు సరదాగా మాట్లాడుకుంటూ సభకు చేరుకోవడం కనిపించింది. ప్రత్యేకంగా మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు కలిసి అసెంబ్లీకి వచ్చిన దృశ్యాలు ఆకట్టుకున్నాయి. సభ ప్రారంభానికి ముందే లాబీలు, కారిడార్లు చర్చలతో కళకళలాడాయి. బడ్జెట్ సమావేశాల పై ఆశావహ వాతావరణం కనిపించింది. సభ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంతో ప్రారంభమైంది.

## అంతా ఇంతే!




అయితే రోజుకు ఏడుసార్లు డిన్నర్ చేస్తారా సార్ !

## భారతమాతను
# అమ్మేసిన సర్కార్


6 లో

● హోల్ సేల్‌గా అమెరికాకు సరెండర్ ● లోక్‌సభలో అమెరికా, భారత్ ట్రేడ్ డీల్స్‌పై రాహుల్ గాంధీ విమర్శలు ● ఒప్పందంలో అమెరికా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపణలు ● కేంద్రం తీరుపై కాంగ్రెస్ అగ్రనేత ఘాటు వ్యాఖ్యలు

# మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు


3 లో

● ఈ నెల 14న బడ్జెట్ ● 6 బిల్లులు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం ● బీఏసీ కీలక నిర్ణయాలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబంధించి బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశాల వ్యవధి, చర్చల సమయాలు, బడ్జెట్‌పై విస్తృత చర్చలకు కేటాయించే రోజులను బీఏసీ ఖరారు చేసింది.

# వందేమాతరం ఆలపించాకే జనగణమన

● ఉల్లంఘిస్తే మూడేళ్లు జైలు శిక్ష! ● వందేమాతరంలోని 6 చరణాలూ పాడాల్సిందే ● జాతీయ గేయంపై కేంద్రం కీలక నిర్ణయం

జాతీయ గేయం వందేమాతరం ఆలాపనపై కేంద్ర హోంశాఖ జనవరి 28న కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ గేయం వందేమాతరం, జాతీయ గీతం జనగణమన రెండింటినీ ఆలపించే చోట తొలుత వందేమాతరం 6 చరణాలను ఆలపించాలని హోంశాఖ నిర్దేశించింది. అధికారిక కార్యక్రమాలు, వేడుకల్లో తొలుత 3 నిమిషాల 10 సెకన్ల పాటు వందేమాతర గేయంలోని 6 చరణాలను ఆలపించాలని సూచించింది. రాష్ట్రపతి కార్యక్రమం, జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమాలు, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లోనూ ఈ ప్రొటోకాల్ను పాటించాలని కేంద్ర హోంశాఖ తెలిపింది.


6 లో

## వైసీపీ కుట్రల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి



ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల కూటమి పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమైన సంగతి తెలిసిందే.

వివరాలు-3లో




# కూటమి ఐక్యతే బలం...అభివృద్ధే అజెండా

● ఐక్యంగా, బలంగా మరో 15 ఏళ్లు కూటమి కొనసాగాలి ● గుజరాత్ తరహాలో ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం ● సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ఎన్నికల నాటి కంటే ప్రజా మద్దతు రెట్టింపు ● ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ఎమ్మెల్యేలు, మంత్రులదే బాధ్యత ● కేంద్ర సాయం లేకపోతే ఇన్ని కార్యక్రమాలు సాధ్యం కాదు ● ఎన్నికల సమయంలో ఏ స్ఫూర్తితో పని చేశామో... అదే స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగాలి ● సభను పకడ్బందీగా నడుపుదాం... అర్థవంతమైన చర్చలు నిర్వహిద్దాం

● ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి : రాష్ట్రంలో మరో 15 ఏళ్ల పాటు కూటమి ఐక్యత ఇలాగే కొనసాగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు ఏర్పడలేదని, ఇది శుభ పరిణామమని చెప్పిన సీఎం ఇదే ఐక్యత ఇకపైనా కొనసాగాలని, అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇందుకు తగ్గట్టుగా మంచి పనులు చేసి ఎమ్మెల్యేలు పేరు తెచ్చుకోవాలన్నారు. మొన్నటి ఎన్నికల కంటే నేడు కూటమి బలం, ప్రజల మద్దతు మరింత పెరిగిందని... ఎన్నికల ముందు ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తితో మున్ముందు పని చేయాలన్నారు. మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి ఉండాలన్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో ఎన్డీఏ శాసనసభ పక్ష ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. గుజరాత్‌లో వరుసగా ఐదుసార్లు బీజేపీ గెలిచి అధికారంలో ఉందని, ఇదే స్ఫూర్తితో ఇక్కడా విజయాలు సొంతం చేసుకోవాలన్నారు. శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడేలా అందరూ మంచి పేరు తెచ్చుకోవాలని సీఎం సూచించారు. ఈ 20 నెలల్లో చాలా కష్టపడి, ఐక్యంగా పని చేశామని సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ఐదేళ్ల ఏళ్ల విధ్వంసాన్ని అధిగమించి... ప్రగతి వైపు రాష్ట్రాన్ని తీసుకువెళుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుందని, ఐక్యంగా ముందుకు వెళతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో... భవిష్యత్‌లో అలాగే పని చేయాల్సి ఉంటుందన్నారు. పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉంటే అంతర్గతంగా కూర్చుని వాటిని పరిష్కరించుకోవాలని పవన్ కల్యాణ్ చెప్పారు. కూటమి ధర్మాన్నికి ప్రతి ఒక్కరం కట్టుబడి బడి పని చేయాలని సూచించారు.

**అర్థవంతమైన చర్చలు జరగాలి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...జిల్లాల వారీగా ఎమ్మెల్యే, ఎంపీలు, ఎస్పీ, కలెక్టర్లతో ఉమ్మడి సమావేశం నిర్వహిస్తాం. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎమ్మెల్యేల గౌరవాన్ని పెంచుతాం. నియోజకవర్గాల్లో పెండింగ్ పనులు గుర్తిస్తే ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేద్దాం. మనం చేసే అభివృద్ధి కార్యక్రమాలు ఫలితాలను ఇస్తున్నాయి. మనం ఇంకా పూర్తిగా కోలుకోలేదు... కానీ వ్యవస్థలను గాడిన పెట్టాం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా నియోజకవర్గాల్లో చేసిన పనులను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలి. అసెంబ్లీ సమావేశాలను సభ్యులు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సభ్యులు అంతా సభలో ఉండాల్సిందే. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతా... సభ్యుల ప్రసంగాలు, మంత్రులు సమాధానాలు వింటాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. మా సమస్యలపై మా ఎమ్మెల్యేలు మాట్లాడారు, మంత్రులు సమాధానం చెప్పారు అని ప్రజలు అనుకోవాలి. విప్‌లు సంతృప్తికరంగా పని చేయాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజల ఆమోదయోగ్యంగా సభ జరగాలి. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**కేంద్ర సాయంతోనే ఇంతటి పురోగతి**

ఎన్నికల్లో చెప్పిన అన్ని పథకాలు ఇస్తున్నామంటే కేంద్రం ఎంతో సహకారం అందిస్తోంది. అందుకే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టాం. కేంద్రం అమరావతి, పోలవరానికి డబ్బులు ఇవ్వకపోయి ఉంటే నేడు ఈ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యేవి కాదు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకిత చేస్తున్నామంటే కేంద్రం సాయం అందించడమే కారణం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర సాయంతో నిలబెట్టాం. మన ప్రజల కోసం, మన రాష్ట్రం కోసం, మన విశాఖ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుని సాయం చేసింది. ఇది చిన్న విషయం కాదు. కేంద్ర సాయంతో మొదటిసారిగా ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలను విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించింది. ఇదే స్థాయిలో పని చేస్తే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిలుస్తుంది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్నాం... కేంద్రం సహకారం వల్లనే ఇవన్నీ సాధ్యం అవుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్యేలు ఓనర్ షిప్ తీసుకోవాలి అని సీఎం చంద్రబాబు అన్నారు.

**నాడు అధికారంలో వైసీపీ అరాచకాలు**

ఎన్డీఏ-ఎల్పీ సమావేశంలో పాల్గొన్న వారిలో 90 శాతం మంది నాటి వైసీపీ ప్రభుత్వ బాధితులేనని సభ్యుల్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. నేడు నీతులు చెబుతున్న వైసీపీ నేతలు... నాడు అధికారంలో చేసిన అరాచకాలను మరిచిపోయారని విమర్శించారు. వాళ్ల హయాంలో పవన్ కల్యాణ్ విశాఖ వెళితే కనీసం కారు కూడా దిగనివ్వలేదన్నారు. హోటల్ గది నుంచి బయటకు రానివ్వకుండా అడ్డుపడ్డారని సీఎం చెప్పారు. తన అరెస్టు సమయంలో మద్దతుగా పవన్ కల్యాణ్ హైదరాబాద్ నుంచి వస్తుంటే... ఆయనకు అనేక అడ్డంకులు సృష్టించారని సీఎం అన్నారు. విమానంలో వచ్చే అవకాశం లేకుండా చేశారని, రోడ్డు మార్గాన కూడా రానివ్వలేదన్నారు. ఇలా అనేక సవాళ్లను, ఇబ్బందులను ఎదిరించి కూటమి ఐక్యంగా నిలబడి ఎన్నికల్లో గెలిచిందని సీఎం వివరించారు.

**20 నెలల పాలనలో ఎన్నో విజయాలు**

రాష్ట్రంలో ప్రతీ రంగంలోనూ వృద్ధి నమోదైందని, విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగతి సాధిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం 20 నెలల పాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అతి తక్కువ కాలంలో ప్రజలు మెచ్చే పాలన అందించామని... ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 20 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ఈ విజయాలను, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ఓనర్షిప్ తీసుకోవాలని అన్నారు. 20 నెలల్లో ప్రభుత్వం అమలు చేసిన ప్రధాన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.


తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం చేశాం. స్త్రీ శక్తి ద్వారా 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు...రూ.1,532 కోట్లు ఖర్చు చేశాం. దీపం 2 పథకం ద్వారా రాష్ట్రంలోని 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత. ఇందుకు రూ.2,891 కోట్లు వ్యయం చేశాం. అన్నదాత సుఖీభవ ద్వారా 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేల చొప్పున సాయం... ఇప్పటికి రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ చేశాం. ఎన్టీఆర్ భరోసా కింద ప్రతి నెలా 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం. దేశంలో అత్యధిక మొత్తంలో, అత్యధిక మందికి పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా రికార్డు సాధించాం. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం... వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం ఉందన్నారు. మత్స్యకార భరోసా ద్వారా ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నేతన్నలకు ఉచిత విద్యుత్ కింద మర మగ్గాలకు నెలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.. లక్షకు పైగా చేనేతల కుటుంబాలకు లబ్ది పొందుతున్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ది పొందుతున్నారు. అన్నా క్యాంటిన్ల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 113 నియోజకవర్గాల్లో 205 అన్న క్యాంటిన్లు, అన్న క్యాంటీన్ ద్వారా 7.50 కోట్ల భోజనాలు చేస్తున్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ...అన్ని వర్గాలకు సమన్యాయం చేశాం. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇచ్చాం. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. అర్చకులకు వేతనం నెలకు రూ.15,000కు పెంపు -నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం చెల్లిస్తున్నాం. మెగా డీఎస్సీద్వారా ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ చేశాం. అలాగే, 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచడం జరిగింది. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ - రెవెన్యూ సదస్సులు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు - బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు పంపిణీ చేశాం. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. పట్టణ ప్రాంతాల్లో 100 శాతం డోర్ టు డోర్ కలెక్షన్... ఇప్పటికి 105 లక్షల టన్నుల చెత్త తొలగింపు. చెత్తపన్ను రద్దు చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం - పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం చేపట్టం. కొత్తగా 25 పాలసీలు- పరిశ్రమగా పర్యాటక రంగం గుర్తింపు - పరిశ్రమలకు రాయితీల కోసం దేశంలో తొలిసారి ఎస్క్రో ఖాతాలు - 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం చుట్టాం. విశాఖ సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు కల్పించాం. 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.74 పెట్టుబడులకు ఆమోదం, 8.36 లక్షల ఉద్యోగాలు, విశాఖలో 15 బిలియన్ డాలర్లతో (రూ. 1.25 లక్షల కోట్లు) గూగుల్ ఎఐ డేటా సెంటర్ ఏర్పాటు చేశాం. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన. విశాఖ ఐటీ హబ్, రిలయన్స్ డేటా సెంటర్‌కు అడుగులు, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన, కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన. రెండేళ్లలో ఎగుమతులు, తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 20కిపైగా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు, విశాఖలో యోగాంధ్ర నిర్వహణ.., కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్ చేశాం. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం - పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు పెంచాం. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రాష్ట్ర మంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం... పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల. ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు. రూ.3,050 కోట్లతో ప్రాజెక్టుకు రూపకల్పన, 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యం. అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్ సౌకర్యం కల్పించాం. విద్యారంగం : విద్యా వ్యవస్థలో పెనుమార్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ -- గిన్నిస్ రికార్డ్. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా టీచర్ల బదిలీలు. విద్యార్థుల్లో పరిశుభ్రత పెంచేలా 'ముస్తాబు', గేట్స్ ఫౌండేషన్, టాటాలతో సంజీవని ప్రాజెక్టు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ప్రతిపాదనలు, గాడిన పడిన విద్యుత్ రంగం, విద్యుత్ చార్జీలు పెంచేది లేదని ప్రకటన,ట్రూ డౌన్ కింద యూనిట్‌కు రూ.0.13 పైసల చొప్పున తగ్గింపు, రూ.4,498 కోట్ల ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వం భరిస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం... పెరిగిన మూలధన వ్యయం, పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం కోసం దరఖాస్తుల స్వీకరణ పూర్తి. 3 లక్షల ఇళ్లకు ఇప్పటికే గృహ ప్రవేశాలు. త్వరలో మరో 5 లక్షల ఇళ్ల ప్రారంభం. ఉచిత ఇసుక పథకం అమలు. నాలా యాక్ట్ రద్దుతో పాటు నిర్మాణ రంగ అనుకూల నిర్ణయాలు.. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్. బీసీలకు రూ.20 వేల అదనపు సాయం అందిస్తున్నట్లు చంద్రబాబు వివరించారు.

## గవర్నర్ ప్రసంగం డొల్ల : వైఎస్ షర్మిల




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గవర్నర్ బడ్జెట్ ప్రసంగంపై ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగం పూర్తిగా డొల్లగా ఉందని, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ఎలాంటి దశా దిశ లేకుండా కేవలం అవాస్తవాలు, కల్పితాలతో నింపారని ఆమె ఆరోపించారు. ఎన్నికల మ్యానిఫెస్టోను మెరుగులు దిద్ది చదివినట్లే తప్ప పాలనలో కొత్తదనం లేదని వ్యాఖ్యానించారు. గత 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమే ఈ ప్రసంగమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి విజన్ లేదని, విజ్డమ్ లేదని, సుపరిపాలన, సమతూకం రెండూ కనిపించడంలేదని ఆమె విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని, రూ.33 వేల కోట్లతో అమలు చేస్తున్నామన్నది బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల భృతి హామీ అమలు కాలేదని, అన్నదాత సుఖీభవ కింద లక్షలాది రైతులు మోసపోయారని, తల్లికి వందనం పథకంలో లక్షలాది పిల్లలకు న్యాయం జరగలేదని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదని ఎద్దేవా చేశారు. కోటి మంది మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తున్నామన్నది హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. పేదరిక నిర్మూలన పేరుతో చేపట్టిన పథకాలు పచ్చి మోసమని, లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాల హామీలు అభూతకల్పనలేనని అన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో ఆరోగ్యశ్రీ బలహీనపరిచారని, కోట్లాది కుటుంబాలకు వైద్యం అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి రాష్ట్ర జీవనాడిని బలహీనపరిచారని, పెండింగ్ ప్రాజెక్టులపై పట్టింపు లేకపోయినా రాష్ట్రానికి భారమయ్యే ప్రాజెక్టులపై మాత్రం అధిక ఆసక్తి చూపుతున్నారని ఆరోపించారు. అమరావతికి చట్టబద్ధత పేరుతో డ్రామాలు చేస్తున్నారే తప్ప కార్యాచరణలో పురోగతి లేదని అన్నారు. స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ సిటీల పేరుతో ప్రకటించిన హబ్‌లు ఇప్పటివరకు కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ట్రూ అప్ పేరుతో వేల కోట్ల భారం మోపి, కొంత తగ్గించామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని తెలిపారు.

## బైకుపై మృతదేహం తరలింపుపై మంత్రి ఆరా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బాపట్ల ఏరియా ఆసుపత్రి నుండి ఒక శవాన్ని బైకుపై తీసుకెళ్లిన ఘటనపై బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు జిల్లా కలెక్టర్ డాక్టర్.వి. వినోద్ కుమార్ గారికి ఫోన్ చేసి ఆరా తీశారు. జిల్లాలో అందుబాటులో ఉన్న అంబులెన్సులు, అంబులెన్సుల కొరత, మహాప్రస్థానాలు తదితర అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. శవాన్ని బైకుపై తీసుకెళ్లేంత పరిస్థితి ఎందుకు వచ్చింది? అని కలెక్టర్ ను ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ.....బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం, చింతపాలెం గ్రామానికి చెందిన నక్క నాగేశ్వరరావు మృతదేహాన్ని బైకుపై తీసుకెళ్లిన ఘటనపై తాను ఆరా తీశానని....ఆసుపత్రి సిబ్బందికి చెప్పకుండా సదరు వ్యక్తులు నాగేశ్వరరావు మృతదేహాన్ని తీసుకెళ్లిపోయారని బాపట్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది చెప్పారని కలెక్టర్ బదులిచ్చారు. అప్రమత్తంగా వ్యవహరించాలని....పేదవారికి ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆదేశించారు.

**ప్రైవేటు వాహనం ఇచ్చేలోపే శవాన్ని తీసుకెళ్లిపోయారు : సూపరింటెండెంట్**

తదనంతరం బాపట్ల జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెట్ డాక్టర్ కె.సిద్ధార్థ గారితో మంత్రిగారు ఫోన్లో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఏంటి? అని అడగ్గా....ఏరియా ఆసుపత్రిల్లో మహాప్రస్థానం సౌకర్యం లేదని, ఒక వేళ ఎవరికైనా సొంతంగా వాహనాల్లో తమకు సంబంధించిన వారి మృతదేహాలను తీసుకెళ్లే పరిస్థితి లేకపోయినా, ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బంది ఉన్నా....ఆసుపత్రి నుండి ప్రభుత్వ ఖర్చులతో ఒక ప్రైవేటు వాహనాన్ని ఇస్తున్నా మని, దీనిపై జిల్లా కలెక్టర్ గారి నుండి సర్క్యులర్ కూడా ఉందని వివరించారు. సదరు ఘటనకు సంబంధించిన విషయంలో ఆసుపత్రి సిబ్బందికి తెలియకుండా నాగేశ్వరరావు మృతదేహాన్ని బైకుపై తీసుకెళ్లిపోయారని వివరించారు. అంతే గాకుండా.... నాగేశ్వరరావు ఇంటివద్దే గుండెపోటుతో చనిపోయారని....బాపట్ల ఏరియా ఆసుపత్రికి చనిపోయిన తర్వాత తీసుకొచ్చారని పేర్కొన్నారు. సొంత వాహనం మాట్లాడుకుని తీసుకెళతామని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బందికి చెప్పి, సిబ్బంది వేరొక ఎమర్జెన్సీ కేసును చూసే పనిలో ఉన్న సమయంలో ఈ విధంగా బైకుపై తీసుకెళ్లిపోయారని మంత్రిగారికి వివరించారు.


# అమరావతి నుంచి స్వర్ణాంధ్ర వరకు అభివృద్ధి ప్రయాణం

● సుస్థిర అభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉంది ● గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభాలుగా వ్యవసాయం, మత్స్యరంగం ● ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ● బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ విధాన ప్రకటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర పునర్నిర్మాణం నుంచి స్వర్ణాంధ్ర లక్ష్య సాధన వరకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ తెలిపారు. బుధవారం శాసనసభ ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ ప్రభుత్వ విధానాలు, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర ప్రసంగం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన ఆర్థిక, పరిపాలనా సవాళ్లను అధిగమిస్తూ సుస్థిర అభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని, దీని కోసం దీర్ఘకాలిక దృష్టిపథం రూపొందించామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గణనీయంగా విస్తరించి ప్రజల ఆదాయాలను పెంచే దిశగా దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధి పనులు పునరుద్ధరించబడ్డాయని, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాలను వృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. విశాఖ ఆర్థిక రాజధానిగా ఎదగడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తు న్నామని చెప్పారు. విజయవాడ-అమరావతి-గుంటూరు ప్రాంతాన్ని సమగ్ర పట్టణ సముదాయంగా అభివృద్ధి చేసే ప్రణాళికలు అమల్లో ఉన్నాయని వివరించారు. పరిశ్రమల ప్రోత్సాహం, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల సృష్టి ప్రభుత్వ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయని గవర్నర్ పేర్కొన్నారు. 'వికసిత పరిశ్రమ-సమగ్ర ఉద్యోగావకాశాల చట్టం-2025' ద్వారా ప్రతి పెద్ద పరిశ్రమలో స్థానికులకు కనీసం 100 నుంచి 125 వరకు ఉపాధి అవకాశాలు కల్పించే విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. ఎంఎస్ఎంఈల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. వ్యవసాయం మరియు మత్స్యరంగాన్ని గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభాలుగా బలోపేతం చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. రైతులకు ఆర్థిక సాయం, పంట భద్రత, మార్కెట్ మద్దతు చర్యలు అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో ఆర్థిక సాయం అందజేస్తూ వారి జీవనోపాధిని రక్షిస్తున్నామని చెప్పారు. సంక్షేమ రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూరు తోందని గవర్నర్ వివరించారు. మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు మద్దతు, భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. బాలికల రక్షణ, విద్య, పోషణకు ప్రత్యేక పథకాలు అమల్లో ఉన్నాయని చెప్పారు. ఆరోగ్య రంగంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ఆరోగ్య బీమా పథకాల ద్వారా లక్షలాది మందికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. విద్యా రంగంలో ఆధునిక సాంకేతికత ఆధారిత బోధన, నైపుణ్యా భివృద్ధి, అంతర్జాతీయ ప్రమాణాల భాగస్వామ్యంపై దృష్టి సారించామని వివరించారు. డిజిటల్ పరిపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇంటి వద్దనే సేవలు అందించే విధంగా పరిపాలనా వ్యవస్థను సులభతరం చేశామని చెప్పారు. ప్రభుత్వ సేవలను సమగ్ర డిజిటల్ వేదికల ద్వారా అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, మహిళలు, యువత, రైతులు, కార్మికుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని గవర్నర్ తెలిపారు.

## మహా శివరాత్రికి విద్యుత్ అంతరాయాలు ఉండొద్దు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాబోయే మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలు , పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో ఏ విధమైన అంతరాయం లేకుండా నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ డిస్కం లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. ఇంధన శాఖ మంత్రి బుధవారం డిస్కమ్‌ల సీఎండీలు ఎల్.శివశంకర్, ఐ.పృథ్వీ తేజ్, పి.పుల్లారెడ్డి లతో పాటు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే శివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా సన్నద్ధతపై ఆయన సమీక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రధాన శివాలయాలు , ఇతర దేవాలయాలకు వెళ్లే అవకాశం ఉన్నందున, నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత అవసరం అని మంత్రి పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం కోసం, ధార్మిక కార్యక్రమాలు అంతరాయం లేకుండా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.పండుగ కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ విద్యుత్ అందించేలా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు 24x7 మెయింటెనెన్స్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.అనుకోని సమస్యలు తలెత్తకుండా ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పంపిణీ లైన్లపై ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు.

# ఇలా వచ్చారు అలా వెళ్లారు

● 11వ తేదీ.. 11 మంది.. 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు ● వైసీపీ సభ్యులు అసెంబ్లీకి హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు ● గవర్నర్ ప్రసంగం ప్రారంభించగానే వైసీపీ సభ్యుల నినాదాలు ● 'ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వరు', 'సమస్యలపై ప్రస్తావించనీయరు' అంటూ ప్లకార్డుల ప్రదర్శన ● జై జగన్ అంటూ అసెంబ్లీ నుంచి వాకౌట్



అమరావతి, ఫిబ్రవరి 11: ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభమవగా.. కేవలం 11 నిమిషాల్లోనే వైసీపీ సభ్యులు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఉదయం 10:00 గంటలకు సభ మొదలైన వెంటనే గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభకు హాజరైన వైసీపీ సభ్యులు.. కాసేపటికే నిరసన తెలుపుతూ బయటకు వెళ్లిపోయారు. ఈ ఘటనపై అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు. గవర్నర్‌కు వీడ్కోలు పలికి తిరిగి వచ్చే సమయంలో మీడియా ప్రతినిధులతో సభాపతి మాట్లాడుతూ.. 'వైసీపీ సభ్యులు 11వ తేదీన.. 11 మంది ఎమ్మెల్యేలు వచ్చి.. 11 నిమిషాలు మాత్రమే ఉండి సభ నుంచి వెళ్లిపోయారు. అంతకుమించి ఎక్కువ సమయం లేరుగా.!' అని అన్నారు. సభ్యులు సభా సంప్రదాయాలను పాటిస్తే మంచిదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు.


ఇక అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగులుతూ వైఎస్సార్సీపీ నేతలు ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. సమావేశాలు మొదలు కావడానికి ముందే అసెంబ్లీ గేటు ముందు ప్రతిపక్ష హోదా గుర్తింపు ఇవ్వాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం మాజీ సీఎం జగన్ సైతం ప్లకార్డులను పట్టుకుని వైఎస్సార్సీపీ నేతల వెంట అసెంబ్లీలోకి వెళ్లారు. తొలిరోజు శాసనసభ సమావేశాలకు మాత్రమే హాజరు కావాలని నిర్ణయించుకున్న వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు అలా వచ్చి ఇలా వెళ్లిపోయారు. సమావేశాల ప్రారంభానికి ముందు అసెంబ్లీ గేటు 4 నంబరు వద్దకు చేరుకుని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ నడుచుకుంటూ శాసనసభ ప్రాంగణంలోకి వెళ్లారు. 'ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వరు', 'సమస్యలపై ప్రస్తావించనీయరు' అంటూ పలు కొటేషన్ల ప్లకార్డులు పట్టుకుని శాసనసభ ప్రాంగణంలోకి వెళ్లారు. శాసనసభలోకి ప్లకార్డుల అనుమతి లేదని పోలీసులు అభ్యంతరం చెప్పారు. పట్టించుకోకుండా ముందుకు కదలడంతో వైఎస్సార్సీపీ నేతల చేతుల్లోని ప్లకార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సభలోకి వెళ్లిన జగన్ సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఇరుసభలను ఉద్దేశించి ప్రసంగిస్తుండగా ఆందోళనలు చేపట్టారు. 11 నిమిషాలు మాత్రమే సభలో ఉండి బయటకు వెళ్లిపోయారు. మాయమాటలు చెబుతూ: ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం అబద్దాల మయమని వైఎస్సార్సీపీ ఆరోపించింది. చంద్రబాబు సహా కూటమి నేతలు నిరంతరం చెప్పే అబద్దాలనే గవర్నర్ తో చెప్పించాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విమర్శించారు. ఎన్టీఆర్ భవన్ నుంచి వచ్చిన స్క్రిప్టునే గవర్నర్ చదివారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలును విస్మరించిన కూటమి ప్రభుత్వం మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తోందని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 3.20లక్షల కోట్లు అప్పు చేసింది ఎవరికి ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. లోకేశ్ రాజ్యాంగాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ప్రశ్నించిన వైఎస్సార్సీపీ నేతలను జైలు పాలు చేస్తుందని ధ్వజమెత్తారు. మహిళలకు ఆడబిడ్డ నిధి ఇస్తామని మోసం చేశారని, కూటమి ప్రభుత్వం అన్ని రంగాలను విస్మరించిందని దుయ్యబట్టారు. ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్ పలు మార్లు కోరుతున్నా పట్టించుకోకపోవడం హేయమన్నారు.ప్రతిపక్షం హోదా అనేది వైఎస్సార్సీపీ హక్కు అని, ఎమ్మెల్యేలతో సమానంగా జగన్కు మాట్లాడేందుకు నిముషం లేదా 2 నిముషాలు సమయమిస్తామంటే ఒప్పుకోమని దీనికోసమే సభనుంచి బయటకు వచ్చినట్లు నేతలు తెలిపారు. కూటమి పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాలూ నిర్లక్ష్యానికి గురయ్యాయని, వ్యవస్థలు దారుణంగా తయారయ్యాయని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రేపట్నుంచి శాసన మండలి వేదికగా పోరాటం చేస్తామని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు స్పష్టం చేశారు. సభ్యులు సభా సంప్రదాయాలు పాటిస్తే మంచిది: అసెంబ్లీ లాబీలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు. 11వ తేదీన 11 మంది వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు 11 నిమిషాలు మాత్రమే సభలో ఉండి వెళ్లిపోయారు అని వ్యాఖ్యానించారు. అంతకుమించి ఎక్కువ సమయం లేరు కదా అన్నారు. సభ్యులు సభా సంప్రదాయాలు పాటిస్తే మంచిదని స్పీకర్ సూచించారు. 2019లో వ్యవస్థలు విధ్వంసమై రాష్ట్రాభివృద్ధి స్తంభించింది: రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎన్నో కీలక మార్పులు, పరిణామాలు చవిచూసిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.

## గ్రూప్ 1 పరీక్షల మూల్యాంకనపై సిట్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్షలు రాసిన అభ్యర్థులకు ఇవాళ భారీ షాక్ తగిలింది. గ్రూప్ 1 పరీక్షల మూల్యాంకలనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం ఇవాళ సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఈ పరీక్షల్లో అక్రమాలకు కారణమైనట్లు భావిస్తున్న మూల్యాంకనం విషయంలో హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్షల మూల్యాంకనంలో జరిగిన అక్రమాలపై పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన హైకోర్టు.. అదనపు డీజీ స్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేసి వీటిపై దర్యాప్తు చేయించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అలాగే మార్చి 16లోపు ఈ దర్యాప్తు పూర్తి చేసి నివేదికను హైకోర్టుకు అందజేయాలని పేర్కొంది. అలాగే ఈ కేసు దర్యాప్తులో ఏపీకి చెందిన వారు కాకుండా బయట రాష్ట్రాల ఫోరెన్సిక్ నిపుణుల సాయం తీసుకోవాలని ఆదేశించింది.

**జవాబు పత్రాలపై ఫోరెన్సిక్ దర్యాప్తు**

మరోవైపు అభ్యర్థులు రాసిన గ్రూప్ 1 జవాబు పత్రాల మూల్యాంకనంపై ఫిర్యాదుల నేపథ్యంలో వీటిని జాగ్రత్తగా ఉంచారా లేదా అని ఏపీపీఎస్సీని ప్రశ్నించింది.




ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన

# సత్ఫలితాలు ఇచ్చేనా..?



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పడనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరడంతో విశాఖ రైల్వేజోన్ ప్రక్రియ వేగం పుంజుకోనుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన బృందంతో కలిసి మంగళవారం హస్తినలో సుడిగాలిలా పర్యటించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ టూర్ సత్ఫలితాలను ఇస్తుందా అని సగటు మనిషి ఆశగా ఎదురు చూస్తున్నాడు. రాష్ట్ర సమస్యలతోపాటు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను నిర్వహించేందుకు అవసరమైన గెజిట్ నోటిఫికేషన్ ను విడుదల చేయాలని ముఖ్యమంత్రి బృందం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త రైలు మార్గాలు, రైలు సర్వీసులను ప్రారంభించాలని కోరుతూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ముఖ్యమంత్రి బృందం విజ్ఞాపన జ్ఞాపన పత్రాన్ని సమర్పించింది. ఆంధ్రప్రదేశ్ మీదుగా ఏర్పాటు చేయబోతున్న మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లు హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు లను కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు ప్రస్తావించిన ప్రధాన అంశాలు...బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ అయ్యే విధంగా మార్పులు చేయాలని, విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం పుష్కరకాలంగా ఎదురుచూస్తున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాల నిర్వహణను ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ ను విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను ప్రత్యేకంగా కోరినట్లు రైల్వే బోర్డు వర్గాల సమాచారం. అలాగే తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతుల కోసం 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లను కేటాయించాలని, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లను ఏర్పాటు చేయాలని, ఉత్తర-దక్షిణ భారతాన్ని అనుసంధానించేలా ఇటార్సి-విజయవాడ మధ్య ప్రత్యేక సరుకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలని, ఆంధ్రప్రదేశ్ లోని ఓడరేవులను (పోర్టులను) అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్-చెన్నైమధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ను ఏర్పాటు చేయాలని, రాయలసీమతో పాటు గిరిజన ప్రాంతాలను కలుపుతూ వివిధ నూతన రైల్వే మార్గాల ప్రతిపాదనలకు ఆమోదించాలని, విశాఖపట్నం-విజయవాడ మధ్య హై స్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హై స్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హై స్పీడ్ లింక్ కారిడార్‌లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరినట్లు రైల్వే బోర్డు వర్గాలు తెలిపాయి. హైదరాబాద్-శ్రీశైలం-మార్కాపురం నూతన రైలు మార్గం ద్వారా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించాలని, తిరుపతి మీదుగా విజయవాడ-బెంగళూరు మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రారంభించాలని, పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను కుప్పంలో స్టాపింగ్ ఇవ్వడంతోపాటు రైలుబోగీ నిర్వహణ టెర్మినల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, సాధ్యాసాధ్యాలను పరిశీలించిన పిమ్మట తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రైల్వేమంత్రిత్వ శాఖ సమాచారం.

## వైసీపీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో. అమరావతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల కూటమి పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమైన సంగతి తెలిసిందే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం అసెంబ్లీ వాయిదా పడింది. అనంతరం సీఎం చంద్రబాబు అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాలులో ఎన్డీయే శాసనసభపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ...వైసీపీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మతాన్ని రాజకీయంగా వాడుకునేందుకు వైసీపీ చూస్తుందని ఆరోపించారు. ఇక, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హిందూ ధర్మంపై ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి భక్తుడికి మతపరమైన బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. హిందూ ధర్మాన్ని హిందువులు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ భాషల్లో కూడా తన సందేశాన్ని పోస్టు చేశారు. "ప్రతీ భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంది. ప్రతీ సగటు హిందువు మనసులో ఉన్న అలసత్వం, నుంచి బయటకు రావాల్సిన సమయం వచ్చింది. మనందరిలో దేవుడిపై భయం ఉంది, ధర్మంపై గౌరవం ఉంది. కానీ హిందూ దేవతలను అవమానించినప్పుడు లేదా మన ధర్మాన్ని ఎగతాళి చేసినప్పుడు, మన బాధను మనలోనే దాచుకొని, "కర్మ చూసుకుంటుంది" అని అనుకొని మౌనంగా ముందుకు సాగుతున్నాము. ఈ విధానం ఖచ్చితంగా మారాలి. కులం, మతం, ప్రాంతం, భాషల ద్వారా మనం విడిపోయినట్టుగా కనిపించినా, మనందరి ధర్మం ఒకటే, దేవతలు ఒక్కరే. మన ధర్మం, మన విశ్వాసం తప్పుడు ఆలోచనలతో అపహాస్యం చేయబడినప్పుడు, మన వేదనను, బాధను బహిరంగంగా వ్యక్తపరచడం మన నైతిక బాధ్యత. అలాంటి సందర్భాల్లో మౌనం పాటించడం మనందరి సహనాన్ని బలహీనంగా చూపిస్తుంది. మనం కేవలం భక్తులుగా మాత్రమే కాకుండా, మన ధర్మ పరిరక్షకులుగా మారాలి. హిందూ ధర్మాన్ని కాపాడటం అంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదు. కేవలం మన ధర్మాన్ని మనం రక్షించుకోవడమే" అని పవన్ కల్యాణ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## ఏపీ బీజేపీ ఉపాధ్యక్షురాలుగా అల్లూరి పద్మ వర్మ

తనని నియమించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపిన పద్మ



ఏపీ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఉపాధ్యక్షురాలు గా అల్లూరి పద్మ వర్మ నియమితుల య్యారు. ఈ సందర్భంగా అల్లూరి పద్మ వర్మ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భారతదేశ రాజకీయాల మార్పుయే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత మూడు పర్యాయాలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టి, దేశ మార్పు కోసం కృషి చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో సైతం ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలుగా నియమించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ లో బిజెపి మరింత పటిష్టం చేయడానికి తమ వంతు బాధ్యతగా పనిచేస్తామన్నారు.

## 11 మంది ఎమ్మెల్యేలతో 11 నిమిషాల డ్రామా

- పదవులు పోతాయనే భయంతోనే అసెంబ్లీకి హాజరు
- పులివెందులలో జగన్‌కు పరాజయం ఖాయం
- జగన్‌పై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఘాటు విమర్శలు




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : వైసిపి ఎమ్మెల్యేలు తమ పదవులు కోల్పోతారనే భయంతోనే అసెంబ్లీకి హాజరయ్యారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్రంగా విమర్శించారు. గత ఏడాదిన్నర కాలంగా అసెంబ్లీకి రాకుండా ఉన్న పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి, స్పీకర్ అయ్యన్న పాత్రుడు మరియు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు హెచ్చరికల తర్వాతే సభకు వచ్చారని పేర్కొన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, కాలేజీ లేదా పాఠశాలకు విద్యార్థులు హాజరు కాకపోతే ఎలా చర్యలు తీసుకుంటారో, అదే విధంగా అసెంబ్లీకి హాజరు కాకపోతే ఎమ్మెల్యే పదవులు కోల్పోయే పరిస్థితి వస్తుంది. ఆ భయంతోనే జగన్ 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి సభకు వచ్చారు అని అన్నారు. ప్రజా సమస్యలపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా కేవలం 11 నిమిషాలు మాత్రమే సభలో గడిపి బయటకు వెళ్లిపోవడం ప్రజాస్వామ్యానికి అవమానమని ఆయన వ్యాఖ్యానించారు. "ఒక షికారుకు వచ్చినట్టుగా అసెంబ్లీని డ్రామాలకు వేదికగా మార్చడం దురదృష్టకరం. ఇలాంటి ప్రవర్తన కారణంగానే ప్రజలు ఎన్నికల్లో కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. ఈ తీరు చూస్తే ఆ 11 సీట్లు కూడా అవసరం లేదని ప్రజలు భావించే పరిస్థితి ఉంది" అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పండుగ వాతావరణం నెలకొన్నదని, ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అయితే ప్రజలు ఆనందంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేక అసభ్య భాష ఉపయోగిస్తూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేసినా ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారని స్పష్టం చేశారు. "11 మంది ఎమ్మెల్యేలతో 11 నిమిషాలు గడిపిన జగన్‌కు రాబోయే రోజుల్లో పులివెందుల్లో కూడా పరాజయం తప్పదు" అని హెచ్చరించిన ఎంపీ శివనాథ్, ఇప్పటికైనా అసెంబ్లీకి క్రమం తప్పకుండా హాజరై ప్రజా సమస్యలపై మాట్లాడాలని సూచించారు. ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రజల తరఫున మాట్లాడే బాధ్యత వైసిపిపై ఉందని హితవు పలికారు.

## మాదకద్రవ్యాల శిక్షలపై ఈగల్ సమన్వయ కృషి

రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్త




ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మాదకద్రవ్యాల కేసులో శిక్షలను ఖరారు చేయడంలో ఏపీ పోలీస్ శాఖ ఈగల్ మరియు ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయ కృషి ఉందని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 60 కిలోల గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడైన అప్పలనాయుడుకు చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు సంచలన తీర్పును వెలువరించిందని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో ఎన్‌డిపిఎస్ కేసులో శిక్షలు ఖరారు కావడానికి కీలక పర్యవేక్షణ పాత్ర పోషించిన జిల్లా ఎస్పీని రాష్ట్ర డిజిపి ప్రత్యేకంగా అభినందించారు. గత ఏడాది ఒకటవ తేదీ నుంచి ఈనెల ఆరవ తేదీ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఎండి పిఎస్ చట్టం కింద వివిధ కోర్టులలో మొత్తం 72 కేసులలో 1507 మంది ఎన్ డి పి ఎస్ ముద్దాయిలను న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలను ఖరారు చేయడం జరిగిందని తెలిపారు. వీటిలో భాగంగా అనకాపల్లిలో 21 అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11 విజయనగరం జిల్లాలో ఏడు విశాఖపట్నం మరియు గుంటూరు జిల్లాలలో ఆరు కేసులను నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల విక్రయం రవాణా లేదా నిల్వలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు ఈగల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 1972కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేల ఆహ్వానం

శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన పలువురు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం కలిసి తమ నియోజకవర్గాల గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం శాసనసభలో జరిగిన ఎన్డీఏ శాసనసభ్యుల భేటీ అనంతరం వారు ఉప ముఖ్యమంత్రిని కలిసి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. పల్లెపండగ 2.0, సాస్కీ నిధుల ద్వారా రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం చేపట్టడంతో పాటు జల జీవన్ మిషన్ నిధులతో రక్షిత మంచినీటి పథకాల అమలు వేగంగా కొనసాగుతున్నందుకు ఎమ్మెల్యేలు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు ప్రారంభం కావడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. కోనసీమ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో రూ. 65.15 కోట్ల సాస్కీ నిధులతో 40 ప్రధాన రోడ్ల అభివృద్ధి చేపడుతున్నారు. మండపేట నియోజకవర్గానికి రూ. 22.75 కోట్లు, అమలాపురానికి రూ. 16.18 కోట్లు, కొత్తపేటకు రూ. 14.93 కోట్లు, ముమ్మిడివరానికి రూ. 11.28 కోట్లు కేటాయించారు. అదనంగా 216వ జాతీయ రహదారి నుంచి వాడపల్లి క్షేత్రానికి వెళ్లే కరకట్ట రహదారి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభ్యర్థన మేరకు రూ. 6 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తదితరులు ఉన్నారు.

ఇదే సందర్భంగా శాసనసభలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తదితరులు కూడా ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ నియోజకవర్గాల పరిధిలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. శ్రీకాళహస్తిలో జరగనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ బొజ్జల సుధీర్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## నలుగురు మంత్రులకు బెదిరింపు లేఖలు

- జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరికలు
- మొదట మంత్రి కందుల దుర్గేష్‌కు.. ఆ తరువాత మరో ముగ్గురు మంత్రులకు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో నలుగురు మంత్రులకు ఒకే సారి బెదిరింపు లేఖలు రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. ఏకంగా నలుగురు మంత్రులకు బెదిరింపులు రావడం సంచలనంగా మారింది. చంపేస్తాం అంటూ నిషేధిత మావోయిస్టుల పేరుతో లేఖలు రావడంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గృహనిర్మాణ శాఖ మంత్రి కొల్లు రవీంద్రలకు ఈ బెదిరింపు లేఖలు అందాయి. చంపేస్తాం...తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించినట్లు తెలుస్తోంది. మంత్రులకు నిషేధిత మావోయిస్టుల పేరుతో లేఖలు రావడంతో అసెంబ్లీ లాబీల్లో ఈ అంశంపైనే విస్తృతంగా చర్చ జరుగుతుంది.

**మంత్రులకు భద్రత పెంచే అవకాశం**

మావోయిస్టుల బెదిరింపు లేఖ నేపథ్యంలో నలుగురు మంత్రులకు ప్రభుత్వం భద్రతను మరింత కట్టుదిట్టం చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రుల నివాసం, పర్యటనలు, కార్యాలయాల వద్ద పోలీసు పహారాను పెంచాల్సిందిగా ఉన్నతాధికారులు నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా నలుగురు మంత్రులను చంపేస్తాం అంటూ నిషేధిత మావోయిస్టుల నుంచి లేఖలు రాయడం....ఆ లేఖలు నేరుగా మంత్రుల చాంబర్‌లో ప్రత్యక్షం కావడం ఒక్కసారిగా భయాందోళనలకు గురి చేసినట్లు అయ్యింది.

**నిజంగా మావోయిస్టుల పనేనా?**

తెలుగు రాష్ట్రాలతోపాటు ఏవోబీలో కూడా మావోయిస్టుల అలజడి లేదు. ఆపరేషన్ కగార్ నేపథ్యంలో మావోయిస్టులను పోలీసులు ఏరివేసింది. మిగిలిన వారు జనజీవ స్రవంతిలో కలిసిపోయారు. మరికొందరు అజ్ఞాతంలో ఉన్నారు. మార్చి నెలాఖరుకు మావోయిస్టు రహిత భారతదేశంగా ఉండాలన్నది కేంద్ర ప్రభుత్వ సంకల్పం. ఈ నేపథ్యంలో మావోయిస్టులను పోలీసులు ఏరివేస్తున్నారు. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన కీలకమైన మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇలాంటి తరుణంలో మావోయిస్టుల పేరుతో చంపేస్తామంటూ ఏకంగా మంత్రులకు బెదిరింపు లేఖలు రావడం కలకలం రేపుతోంది. ఇది నిజంగా మావోయిస్టుల పనేనా? ఉనికి కోసమే ఇలా చేశారా?...ఆకతాయిల పనా? అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. సాంకేతిక ఆధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీని సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. సాధారణంగా మావోయిస్టులు పంపే లేఖలు పార్టీ లెటర్ హెడ్ మీద, వారి సిద్ధాంతపరమైన భాషలో ఉంటాయి. కానీ ఈ లేఖలు సాధారణ పోస్ట్ ద్వారా వచ్చాయి. ఇవి మావోయిస్టులు రాసినట్లుగా లేవని, ఎవరో ఉద్దేశపూర్వకంగా మంత్రులను భయపెట్టడానికి పంపినట్లుగా కనిపిస్తోందని మంత్రి కందుల దుర్గేశ్ స్వయంగా వెల్లడించారు. మంత్రి కందుల దుర్గేశ్ వ్యక్తిగత కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదుతో తుళ్లూరు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ లేఖ ఎక్కడి నుండి పోస్ట్ అయింది? ఆ ఫోన్ నంబర్ ఎవరిది? అనే కోణంలో నిఘా వర్గాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి.



## ఉద్యోగుల సమస్యలపై అధిక ప్రాధాన్యత

- విద్యుత్ ఉద్యోగుల పని ఒత్తిడి తగ్గించేందుకు నూతన నియామకాలు
- గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థని గాడిలో పెడుతున్నాం
- బీసీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో మంత్రి గొట్టిపాటి




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్ ను ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ తో కలిపి మంత్రి గొట్టిపాటి సచివాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, పరిపాలనా వ్యవస్థ బలోపేతంపై ప్రభుత్వ దృక్పథాన్ని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను ప్రథమ ప్రాధాన్యతతో పరిష్కరిస్తుందని స్పష్టం చేశారు. ప్రజల్లో సంతృప్త స్థాయిలు పెరిగేలా విద్యుత్ ఉద్యోగులు విధులు నిర్వహించాలని సూచించారు. అదే విధంగా విద్యుత్ ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించేందుకు సీఎం చంద్రబాబు అనుమతితో త్వరలోనే నూతన నియామకాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. మెడికల్ ఇన్సూరెన్స్ లిమిట్ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యుత్ ఉద్యోగులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన డిమాండ్లలో 90 శాతంపైగా పరిష్కరించామని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ట్రూ అప్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసిన రాష్ట్రం కూడా దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. ప్రైవేటు సంస్థల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లను తగ్గించడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న వనరులను వినియోగించుకుని రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ఏదేమైనా విద్యుత్ ఉద్యోగులకు అన్ని విషయాల్లోనూ సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి భరోసా ఇచ్చారు. పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన విద్యుత్ సంస్కరణలను నేడు దేశంలో అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. టీడీపీ అంటేనే బీసీలు అని.., బీసీలు అంటేనే టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలాకీ శ్రీనివాసరావు మాట్లాడుతూ., ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పీఆర్సీ, డీఏ, ఇంక్రిమెంట్లతో పాటు విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కే.అప్పారావు, ఫైనాన్స్ సెక్రటరీ ఎస్.వెంకటరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ జీ.రాము, బీసీ సంఘం నేత కేశన శంకర్రావుతో పాటు వివిధ జిల్లాల నుంచి పలువురు ఉద్యోగ సంఘ నేతలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# హుషారుగా అసెంబ్లీ బాట...

- అసెంబ్లీలో రాజకీయ రంగుల సందడి
- చాలా రోజుల తర్వాత ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు
- ఉత్సాహభరిత వాతావరణంలో ఆరంభం
- మంత్రులు, ఎమ్మెల్యేల సరదా సంభాషణలు...



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : చాలా రోజుల విరామం తర్వాత ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు తొలి రోజే ఉత్సాహం, ఉద్రిక్తత, రాజకీయ చమత్కారాలతో నిండిపోయాయి. ఉదయం నుంచే అసెంబ్లీ ప్రాంగణం సందడిగా మారింది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఒకరితో ఒకరు సరదాగా మాట్లాడుకుంటూ సభకు చేరుకోవడం కనిపించింది. ప్రత్యేకంగా మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు కలిసి అసెంబ్లీకి వచ్చిన దృశ్యాలు ఆకట్టుకున్నాయి. సభ ప్రారంభానికి ముందే లాబీలు, కారిడార్లు చర్చలతో కళకళలాడాయి. బడ్జెట్ సమావేశాల పై ఆశావహ వాతావరణం కనిపించింది. సభ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంతో ప్రారంభమైంది. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రస్తావన మధ్య అధికార పక్ష సభ్యులు తమ మద్దతు తెలిపారు. అయితే సభలో వైసీపీ సభ్యులు ప్రతిపక్ష హోదా అంశాన్ని లేవనెత్తుతూ నినాదాలు చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలో చట్టవ్యవస్థ క్షీణించిందని ఆరోపిస్తూ గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే యత్నం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ సభ్యులు గవర్నర్ ప్రసంగానికి గౌరవం ఇవ్వాలని కోరినా వైసీపీ సభ్యులు తమ నిరసన కొనసాగించారు. కొద్దిసేపటికే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహా వైసీపీ ఎమ్మెల్యేలు వాక్‌అవుట్ చేశారు. సభ బయట కూడా వారు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలపై అసెంబ్లీ లాబీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సరదాగా స్పందిస్తూ, "ఈ రోజు 11వ తేదీ...11 మంది వచ్చారు...11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు" అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. సభా మర్యాదలు కాపాడటం ప్రతి సభ్యుడి బాధ్యత అని స్పీకర్ స్పష్టం చేశారు. ఇక మరో ముఖ్యాంశంగా అసెంబ్లీ చరిత్రలో తొలిసారిగా డిజిటల్ హాజరు వ్యవస్థ అమల్లోకి వచ్చింది. ఫేషియల్ రికగ్నిషన్ ఆధారంగా సభ్యులు సభలో కూర్చొని ఉన్నప్పుడే హాజరు నమోదు అయ్యే విధానాన్ని ప్రవేశపెట్టారు. మాన్యువల్ రిజిస్టర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేశారు. మొత్తం మీద బడ్జెట్ సమావేశాల తొలి రోజు ఉత్సాహం, రాజకీయ వేడి, సాంకేతిక నవీనత కలగలిసి ప్రత్యేక వాతావరణాన్ని సృష్టించాయి. అధికార పక్షం అభివృద్ధి అజెండాను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పం వ్యక్తం చేయగా, ప్రతిపక్షం తన హక్కుల కోసం నిరసన గళం వినిపించింది. రాబోయే రోజుల్లో ఈ సమావేశాలు మరింత చర్చనీయాంశంగా మారనున్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు

- ఈ నెల 14న బడ్జెట్
- 6 బిల్లులు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- బీఏసీ కీలక నిర్ణయాలు




ఏపీ స్టేట్ బ్యూరో. అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబంధించి బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశాల వ్యవధి, చర్చల సమయాలు, బడ్జెట్‌పై విస్తృత చర్చలకు కేటాయించే రోజులను బీఏసీ ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను 17 రోజులపాటు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. 12న అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి సభ్యులు ధన్యవాదాలు తెలుపనున్నారు. 14న అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈనెల 15 ఆదివారం, 16 శివరాత్రి సందర్భంగా సెలవులు ప్రకటించారు. మార్చి 5 ,6, 7 తేదీల్లో ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. అసెంబ్లీలో మొత్తం 6 బిల్లులను ప్రభుత్వంప్రవేశపెట్టనున్నది. ఉదయం 9 నుండి 11 గంటల వరకు ప్రశ్నోత్తరాలు. 17, 18 తేదీల్లో బడ్జెట్‌పై చర్చ జరగనుంది. 18న ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇవ్వనున్నారు.

## ఆత్మనిర్భర్ భారత్‌కు తోడుగా గ్రీస్

ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ తాజాగా విడుదల చేసిన 2025 అవినీతి అవగాహన సూచీలో భారతదేశం తన పనితీరును స్వల్పంగా మెరుగుపరుచుకుంటూ 91వ స్థానానికి చేరుకుంది. గత ఏడాది 96వ స్థానంలో ఉన్న భారత్, ఈసారి ఐదు స్థానాలెగబాకడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, ప్రపంచ సగటు స్కోరు కంటే తక్కువగా ఉండటం గమనార్హం. ఈ సూచీలో దేశాల ప్రభుత్వ రంగంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో నిపుణులు మరియు వ్యాపారవేత్తల అభిప్రాయాల ఆధారంగా 0 నుండి 100 వరకు స్కోరు కేటాయిస్తారు. భారత్ ఈ ఏడాది 39 స్కోరును సాధించింది, ఇది గత ఏడాది కంటే కేవలం ఒక పాయింట్ మాత్రమే ఎక్కువ. డెన్మార్క్ వంటి దేశాలదాదాపు 89 స్కోరుతో ప్రథమ స్థానంలో నిలవగా, అమెరికా మరియు బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలు మొదటి 30 స్థానాల్లో కొనసాగుతున్నాయి. భారత్ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నా, అవినీతి నిర్మూలనలో వాటి స్థాయికి చేరుకోవడానికి ఇంకా సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంది. అమెరికా మరియు బ్రిటన్ వంటి దేశాల పోటీలో నిలవాలంటే కేవలం సాంకేతిక మార్పులుమాత్రమే సరిపోవు, వ్యవస్థాగతమైన లోతైన సంస్కరణలుఅవసరం. ఆయా దేశాల్లో ప్రభుత్వ వ్యవస్థల్లో జవాబుదారీతనం మరియు పారదర్శకత అత్యున్నత స్థాయిలో ఉంటాయి. భారత్ కూడా అదే స్థాయిని అందుకోవాలంటే మొదటగా రాజకీయ నిధుల సేకరణలో సంపూర్ణ పారదర్శకతను తీసుకురావాలి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు అందే విరాళాల మూలాన్నిస్పష్టంగా ఉండాలి మరియు అవి ప్రజలకు అందు బాటులో ఉండాలి. అధికార యంత్రాంగంలో డిజిటలైజేషన్‌ను మరింత విస్తృతం చేయడం ద్వారా సామాన్యులకు ప్రభుత్వ సేవమధ్యవర్తులేకుండా అందేలా చూడాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి పనికి ఒక కాలపరిమితిని నిర్దేశించి, ఆ లోపు పని పూర్తి కాకపోతే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలుతీసుకునే జవాబుదారీతనం పెరగాలి. న్యాయ వ్యవస్థలో సంస్కరణలుఅవినీతి నిరోధంలో కీలక పాత్ర పోషిస్తాయి. అవినీతి కేసుల విచారణ ఏళ్ల తరబడి సాగకుండా ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసి, త్వరితగతిన శిక్షపడేలా చూడటం ద్వారా నేరస్తుల్లో భయం నెలకొల్పవచ్చు. విజిలెన్స్ కమిషన్ మరియు లోక్‌పాల్ వంటి సంస్థలకు మరిన్ని స్వతంత్ర అధికారాలిచ్చి, రాజకీయ ప్రమేయం లేకుండా అవి పనిచేసేలా చూడాలి. అలాగే విచారణాధికారులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా తగిన రక్షణ కల్పించడం ముఖ్యం. దర్యాప్తు సంస్థల పనితీరును ఆధునీకరించడం మరియు సమాచార హక్కు చట్టాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా అవినీతిని మూలాల నుండి నిర్మూలించే అవకాశం ఉంటుంది. పౌర సమాజం మరియు మీడియా పాత్రను కూడా ఈ విషయంలో తక్కువ అంచనా వేయలేము. అవినీతిని ప్రశ్నించే సామాన్యులకు మరియు దానిపై పరిశోధనాత్మక కథనాలారాసే విలేకరులకు పూర్తి స్థాయి భద్రతను కల్పించాలి. ప్రభుత్వ నిర్ణయ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం పెంచడం ద్వారా అవినీతికి అస్కారం తగ్గుతుంది. విద్యారంగంలో నైతిక విలువ అవగాహన పెంచడం ద్వారా భవిష్యత్తు తరాల్లో నిజాయితీని పెంపొందించవచ్చు. కేవలం చట్టాలుమాత్రమే కాకుండా, ప్రజల్లో అవినీతి పట్ల సామాజిక వ్యతిరేకత పెరిగినప్పుడే భారతదేశం డెన్మార్క్ లేదా బ్రిటన్ వంటి దేశాల స్థాయికి చేరుకుని, ప్రపంచంలోనే అత్యున్నత పారదర్శక దేశంగా అవతరించగలదు. అవినీతిని సమూలంగా తుడిచిపెట్టే ప్రక్రియలో కేవలం పైపైన మార్పులుకాకుండా, లోతైన వ్యవస్థాగత ప్రక్షాళన జరగాలి. ముఖ్యంగా ప్రభుత్వ కొనుగోళ్లు మరియు కాంట్రాక్టుల కేటాయింపుల్లో పారదర్శకతను పెంచడం ద్వారా పెద్ద ఎత్తున జరిగే అవినీతిని అరికట్టవచ్చు. దీనికోసం ప్రతి టెండరు ప్రక్రియను డిజిటల్ పద్ధతిలో బహిరంగంగా నిర్వహించాలి. అభివృద్ధి చెందిన దేశాల్లోని ఈ-గవర్నెన్స్ నమూనాలను అనుసరించి, ప్రతి ప్రభుత్వ ఫైఎక్కడ ఉందో మరియు ఎందుకు ఆలస్యం అవుతుందో ప్రజలకు తెలిసేలాట్రాకింగ్ వ్యవస్థను తీసుకురావాలి. దీనివల్ల అధికారుల విచక్షణ అధికారాతగ్గి, నిబంధనల ప్రకారం పనుజరిగే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, భారతదేశంలో పోలీస్ వ్యవస్థను రాజకీయాల నుండి వేరు చేయడం అత్యంత ముఖ్యమైన సంస్కరణ. శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేర పరిశోధన విభాగాలను స్వతంత్రంగా పనిచేయనిస్తే, రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా అవినీతిపరులపై చర్యతీసుకోవడం సాధ్యమవుతుంది. బ్రిటన్ వంటి దేశాల్లో చట్టం ముందు అందరూ సమానులనే భావన బలంగా ఉండటానికి కారణం అక్కడి దర్యాప్తు సంస్థల స్వయంప్రతిపత్తి. భారత్ కూడా అదే దిశగా అడుగువేయాలి. లంచం అడిగే వారికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసే పౌరులకూవిజిల్ బ్లోయర్ల చట్టం ద్వారా పూర్తి రక్షణ కల్పించాలి. వారి వివరాగోప్యంగా ఉంచడం మరియు వారిపై ఎలాంటి వేధింపుజరగకుండా చూడటం ద్వారా సామాన్యుకూడా అవినీతిపై పోరాటంలో భాగస్వాములవుతారు. సమాజంలో నైతిక విల పెంపుదల కోసం విద్యారంగంలో ప్రత్యేక పాఠ్యాంశాలను చేర్చాలి. చిన్నతనం నుండే పిల్లలకు నిజాయితీ యొక్క ప్రాముఖ్యతను మరియు అవినీతి వల్ల దేశానికి కలిగే నష్టాన్ని వివరించాలి. ప్రభుత్వ రంగ సంస్థలనే కాకుండా, రాజకీయ పార్టీల ఆదాయ వ్యయాలను కూడా ఆడిటింగ్ పరిధిలోకి తీసుకురావడం ద్వారా దేశంలో ఆర్థిక పారదర్శకత ఏర్పడుతుంది. భారత్ 91వ స్థానం నుండి మొదటి 10 స్థానాలకు చేరుకోవాలంటే అది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడు లంచం ఇవ్వబోమని మరియు తీసుకోవడాన్ని సహించబోమని ప్రతిజ్ఞ చేసినప్పుడే సాధ్యమవుతుంది. ఈ సమగ్ర మార్పుసంభవించినప్పుడే మనం అగ్రరాజ్యాల సరసన నిజాయితీ గల దేశంగా నిలబడగలం. ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంచడానికి కృత్రిమ మేధ మరియు బ్లాక్‌చైన్ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగించుకోవడం మరో కీలకమైన అడుగు. ఈ సాంకేతికతప్రభుత్వ రికార్డులను తారుమారు చేయడం అసాధ్యం చేస్తాయి, దీనివల్ల భూమి రిజిస్ట్రేషన్లు, సంక్షేమ పథకాల పంపిణీ మరియు పన్నుల వసూళ్లలో అవకతవకలను అడ్డుకోవచ్చు. అమెరికా వంటి దేశాల్లో ప్రభుత్వ లావాదేవీడిజిటల్ రూపంలో ఉండటం వల్ల అక్కడ అవినీతికి అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. భారత్ కూడా గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అన్ని రకాల చెల్లింపులను నగదు రహితంగా మార్చడం ద్వారా లంచగొండితనానికి చెక్ పెట్టవచ్చు. అలాగే ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో మానవ ప్రమేయం తగ్గించి, అర్హత ఆధారిత ఆటోమేటెడ్ వ్యవస్థలను ప్రవేశపెట్టడం వల్ల రాజకీయ పక్షపాతానికి తావు ఉండదు. ఆర్థిక నేరగాళ్లపై కఠినమైన ఆంక్షవిధించడం మరియు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తిరిగి తీసుకు రావడానికి అంతర్జాతీయ ఒప్పందాలను బలోపేతం చేసుకోవడం కూడా భారత్ చేయాల్సిన ముఖ్యమైన పని. పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని హాటీ చేసి విదేశాలకు పారిపోయే వారిపై అంతర్జాతీయ సంస్థల సహకారంతో త్వరితగతిన చర్యతీసుకోవాలి. దీనివల్ల వ్యవస్థపై సామాన్య ప్రజలకు నమ్మకం పెరుగుతుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో పన్నుల వసూవ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉండటం వల్ల అక్కడ ఆదాయం పక్కదారి పట్టే అవకాశం తక్కువ. భారత్ కూడా పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరిస్తూనే, నిజాయితీగా పన్నుచెల్లించే వారికి ప్రోత్సాహకా అందించడం ద్వారా పారదర్శక ఆర్థిక వ్యవస్థను నిర్మించవచ్చు. సంస్కరణకేవలం కాగితాల మీద కాకుండా క్షేత్రస్థాయిలో అమకావాలంటే స్థానిక సంస్థలకు మరిన్ని అధికారామరియు స్వయంప్రతిపత్తి కల్పించాలి. పంచాయతీ రాజ్ మరియు మునిసిపల్ వ్యవస్థల్లో సామాజిక తనిఖీలను తప్పనిసరి చేయాలి. ప్రతి గ్రామంలో లేదా వార్డులో ఖర్చు చేసిన ప్రతి రూపాయికి సంబంధించిన వివరాలను బహిరంగంగా ప్రదర్శించడం ద్వారా అవినీతిని నిరోధించవచ్చు. ప్రజల నుండి నేరుగా అభిప్రాయాసేకరించే వ్యవస్థలను ఏర్పాటు చేసి, తప్పు చేసిన ప్రజాప్రతినిధులను ప్రశ్నించే అధికారం ఓటర్లకు ఉండాలి. ఈ విధమైన విప్లవాత్మక మార్పుసంభవించినప్పుడు మాత్రమే భారతదేశం ప్రపంచ అవినీతి అవగాహన సూచీలో తన స్థానాన్ని గణనీయంగా మెరుగుపరుచుకుని, అగ్రదేశాల సరసన సగర్వంగా నిలవగగుతుంది.

# ఆహార-ఆదాయ' భద్రతలు రైతులకి ఉంటాయా?

- దేశాల మధ్య కుదురుతున్న నూతన వాణిజ్య ఒప్పందాలు
- తక్కువ ధరకు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి అయ్యే అవకాశం
- మన మార్కెట్లను దిగుమతులు ముంచెత్తితే రైతుల మనుగడ ప్రశ్నార్థకమే
- రైతులకు ప్రభుత్వాలిచ్చే ఇచ్చే కనీస మద్దతు ధర తగ్గించే ఛాన్స్
- మద్దతు ధర లేకపోతే రైతులపంట కార్పొరేట్ల పాలు



తేజస్విని
హైదరాబాద్

భారతదేశం, అమెరికా దేశాల మధ్య కుదురుతున్న నూతన వాణిజ్య ఒప్పందం ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెను చర్చకు దారితీసింది. పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో పురోగతి సాధిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఈ ఒప్పందంలోని నిబంధనలు మన దేశ వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అమెరికా నుండి తక్కువ ధరకు దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులు భారతీయ మార్కెట్లను ముంచెత్తితే, ఇక్కడి రైతుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ ఒప్పందం కేవలం వస్తువుల మార్పిడికి సంబంధించింది మాత్రమే కాదు, ఇది కోట్లాది భారతీయ అన్నదాతల ఆహార, ఆదాయ భద్రతలకు సంబంధించిన అంశం. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలు తమ రైతులకు భారీగా సబ్సిడీలు అందిస్తూ పండించే పంటలు, మన దేశంలోని చిన్న, సన్నకారు రైతుల ఉత్పత్తులతో పోటీ పడటం అసాధ్యం. ఈ నేపథ్యంలో, స్థానిక రైతాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతను పక్కనపెట్టి, విదేశీ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం రూపొందించినట్లుగా కనిపిస్తున్న ఈ ఒప్పందంపై దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి.

**వ్యవసాయంపై ఒప్పందం ప్రభావం – కీలక భయాలు**

**కనీస మద్దతు ధర కనుమరుగు:** అమెరికా వంటి దేశాలు భారత ప్రభుత్వం రైతులకు ఇచ్చే కనీస మద్దతు ధరను ఒక రకమైన సబ్సిడీగా భావిస్తాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారం వీటిని తగ్గించాలని అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ ఒప్పందం అమలైతే ప్రభుత్వం క్రమంగా మద్దతు ధర నుండి తప్పుకునే ప్రమాదం ఉంది. మద్దతు ధర లేకపోతే రైతులు తమ పంటను బహిరంగ మార్కెట్లో కార్పొరేట్ సంస్థలు నిర్ణయించిన ధరకే అమ్ముకోవాల్సి వస్తుంది. దీనివల్ల పండించిన పంటకు పెట్టుబడి కూడా రాక, రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**జన్యుమార్పిడి ఉత్పత్తుల చొరబాటు:** అమెరికాలో పండించే మొక్కజొన్న, సోయాబీన్ వంటివి అధిక శాతం జన్యుమార్పిడి చేసినవే. ఈ ఒప్పందం ద్వారా అటువంటి ఆహార ఉత్పత్తులను భారత్‌కు ఎగుమతి చేయడానికి అమెరికా ప్రయత్నిస్తోంది. ఇది మన దేశ ఆహార భద్రతను, ఆరోగ్య భద్రతను సవాలు చేసే అంశం. జన్యుమార్పిడి ఉత్పత్తుల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా, మన దేశీయ విత్తన వైవిధ్యం అంతరించిపోతుంది. రైతులు విత్తనాల కోసం విదేశీ కంపెనీలపై ఆధారపడాల్సి వస్తుంది, ఇది మన వ్యవసాయ సార్వభౌమాధికారానికి పెను ముప్పుగా మారుతుంది.

**పాడి పరిశ్రమ సంక్షోభం:** భారతదేశంలో పాడి పరిశ్రమ గ్రామీణ మహిళలు, చిన్న రైతులకు ప్రధాన ఉపాధి మార్గం. అమెరికా నుండి వచ్చే చౌకైన పాల పొడి, చీజ్, ఇతర డైరీ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తే స్థానిక పాల ఉత్పత్తిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. అమెరికా పాడి పరిశ్రమ భారీ యంత్రాలతో, వేల ఎకరాల్లో సాగుతుంది, అందుకే అక్కడ ఖర్చులు తక్కువ. మన దేశంలోని కోట్లాది మంది చిన్న పాడి రైతులు ఆ ధరలతో పోటీ పడలేక తమ జీవనోపాధిని కోల్పోయే ప్రమాదం ఉంది.

**ఆహార సబ్సిడీల తగ్గింపు:** భారత ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా అందించే బియ్యం, గోధుమల సబ్సిడీలపై అమెరికా మొదటి నుంచీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా ఆహార భద్రత పథకాలను తగ్గించాలని ఒత్తిడి వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ సబ్సిడీలు తగ్గితే, పేద ప్రజల ఆహార భద్రత దెబ్బతింటుంది. అటు రైతులకు గిట్టుబాటు ధర దక్కక, ఇటు సామాన్యులకు ఆహారం భారమై, దేశంలో ఆకలి సూచీ మరింత పెరిగే అవకాశం ఉంది.

**పురుగుమందుల అవశేషాల నిబంధనలు:** అమెరికా ఎగుమతి చేసే ఉత్పత్తులలో రసాయనాలు, పురుగుమందుల అవశేషాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, వాటిని భారత్ అంగీకరించాలని అమెరికా కోరుతోంది. మన దేశ నాణ్యతా ప్రమాణాలను సడలించాలని ఈ ఒప్పందం ద్వారా ఒత్తిడి తెస్తోంది. తక్కువ నాణ్యత గల విదేశీ ఉత్పత్తులు మన మార్కెట్లోకి వస్తే ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. అదే సమయంలో, మన రైతులు పండించిన పంటలను మాత్రం అత్యంత కఠినమైన నిబంధనల పేరుతో అమెరికా తిరస్కరించే అవకాశం ఉంటుంది.

**పౌల్ట్రీ, మాంసం రంగాలపై దెబ్బ:** అమెరికా నుండి చికెన్ లెగ్స్ (కోడి కాళ్లు) దిగుమతిపై ఉన్న ఆంక్షలను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అమెరికాలో కోడి కాళ్లను వ్యర్థాలుగా భావిస్తారు, కాబట్టి వాటిని చాలా తక్కువ ధరకు భారత్‌కు ఎగుమతి చేస్తారు. దీనివల్ల మన దేశంలోని లక్షలాది మంది కోళ్ల ఫారాల యజమానులు, కూలీలు రోడ్డున పడతారు. తక్కువ ధరకే విదేశీ మాంసం దొరికితే స్థానిక పౌల్ట్రీ పరిశ్రమ కుప్పకూలిపోవడం ఖాయం.

**డిజిటల్ అగ్రికల్చర్, సమాచార చోరీ:** వ్యవసాయ రంగంలోకి అమెరికన్ టెక్నాలజీ కంపెనీల ప్రవేశం మరో ప్రధాన భయం. మన దేశ రైతుల భూములు, పంటలు, వాతావరణం సంబంధించిన డేటాను అమెరికా కంపెనీలు సేకరించి, తమ వ్యాపార ప్రయోజనాలకు వాడుకునే అవకాశం ఉంది. ఈ డేటా ద్వారా విత్తనాల ధరలను, పురుగు మందుల అమ్మకాలను ఆ కంపెనీలు నియంత్రిస్తాయి. రైతు ఏ పంట వేయాలి, ఎప్పుడు అమ్మాలి అనే విషయాలను కూడా కార్పొరేట్ శక్తులే శాసించే పరిస్థితి వస్తుంది.

**విత్తనాలపై పేటెంట్ హక్కులు:** మేధో సంపత్తి హక్కుల పేరుతో అమెరికా కంపెనీలు మన దేశీయ విత్తనాలపై హక్కులు సాధించే ప్రయత్నం చేస్తున్నాయి. దీనివల్ల రైతు తన వద్ద ఉన్న విత్తనాలను తిరిగి వాడుకునే హక్కును కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రతి ఏటా విత్తనాల కోసం విదేశీ కంపెనీల వద్దకు వెళ్లాల్సి రావడం రైతుకు ఆర్థిక భారమవుతుంది. ఇది అంతిమంగా రైతును కంపెనీల బానిసగా మారుస్తుందని రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**ఇ-కామర్స్, రిటైల్ మార్కెట్ ఆధిపత్యం:** అమెజాన్, వాల్‌మార్ట్ వంటి సంస్థలకు భారత రిటైల్ మార్కెట్లో పూర్తి స్వేచ్ఛ కల్పించడం వల్ల స్థానిక చిన్న వ్యాపారులు, రైతు బజార్లు దెబ్బతింటాయి. ఈ సంస్థలు నేరుగా రైతుల నుండి తక్కువ ధరకే సేకరించి, అధిక లాభాలకు అమ్ముకుంటాయి. మధ్యతరగతి వ్యాపారులు తమ ఉపాధిని కోల్పోవడమే కాకుండా, మార్కెట్ మొత్తం ఈ రెండు మూడు పెద్ద కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. దీనివల్ల ధరల నియంత్రణ ప్రభుత్వం చేతుల్లో ఉండదు.

**సార్వభౌమాధికారానికి ముప్పు:** ఏదైనా వివాదం తలెత్తితే మన దేశ చట్టాల ప్రకారం కాకుండా, అంతర్జాతీయ ట్రిబ్యునల్స్‌లో పరిష్కరించుకోవాలనే నిబంధనలు ఈ ఒప్పందంలో ఉండవచ్చు. దీనివల్ల భారత ప్రభుత్వం తన సొంత రైతులను కాపాడుకోవడానికి చేసే ప్రయత్నాలు విదేశీ కోర్టుల్లో వీగి పోయే అవకాశం ఉంది. మన దేశ విధానాలను విదేశీ శక్తులు శాసించడం వల్ల ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటాయి. కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం దేశ ప్రయోజనాలను పణంగా పెట్టడమే ఈ ఒప్పందం వెనుక ఉన్న అసలు భయం.

**ఇథనాల్ తయారీ, మొక్కజొన్న దిగుమతుల ముప్పు:** అమెరికా తన వద్ద మిగిలిపోయిన అదనపు మొక్కజొన్నను భారత్‌కు ఎగుమతి చేయాలని చూస్తోంది. మన దేశంలో ఇథనాల్ తయారీ కోసం స్థానిక రైతుల నుండి మొక్కజొన్న సేకరించే బదులు, అమెరికా నుండి దిగుమతి చేసుకుంటే ఇక్కడి రైతులకు గిట్టుబాటు ధర దక్కదు. దీనివల్ల మొక్కజొన్న పండించే రైతులు భారీగా నష్టపోతారు. ప్రభుత్వం ఇంధన అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఆధారపడటం వల్ల దీర్ఘకాలంలో దేశీయ సాగు విస్తీర్ణం తగ్గిపోయే ప్రమాదం ఉంది.

**ఎరువుల సబ్సిడీలపై కోత:** రైతులకు ఇచ్చే ఎరువుల సబ్సిడీలను తగ్గించాలని అమెరికా ఒత్తిడి చేస్తోంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రకారం, ఒక దేశం తన ఉత్పత్తులకు సబ్సిడీలు ఇస్తే అది అంతర్జాతీయ మార్కెట్లో అసమాన పోటీకి దారితీస్తుందని అమెరికా వాదన. ఒకవేళ ఎరువుల సబ్సిడీలు ఎత్తివేస్తే, పెట్టుబడి వ్యయం రెట్టింపు అవుతుంది. అప్పుల ఊబిలో ఉన్న రైతుకు ఇది కోలుకోలేని దెబ్బగా మారుతుంది.

**కస్టమ్స్ డ్యూటీ (దిగుమతి సుంకాలు) రద్దు:** అమెరికా నుండి వచ్చే ఎలక్ట్రానిక్ వస్తువులు, పారిశ్రామిక ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పూర్తిగా తొలగించాలని ఈ ఒప్పందం కోరుతోంది. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పడిపోవడమే కాకుండా, విదేశీ వస్తువులు మన మార్కెట్లను ముంచెత్తుతాయి. సుంకాలు లేకపోతే మన దేశీయ పరిశ్రమలు అమెరికన్ కంపెనీల బ్రాండ్ల ముందు నిలబడలేవు. ఇది మన మేక్ ఇన్ ఇండియా ఆశయాలకు గొడ్డ లి పెట్టుగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పర్యావరణ నిబంధనల సాకు: అమెరికా తన పర్యావరణ ప్రమాణాలను భారత్‌పై రుద్దడానికి ప్రయత్నిస్తోంది. మన దేశ రైతులు పండించే పంటలు పర్యావరణ హితంగా లేవనే సాకుతో మన ఎగుమతులను అడ్డుకునే అవకాశం ఉంది.

అదే సమయంలో, అమెరికాలోని భారీ పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యాన్ని పట్టించుకోకుండా, మన చిన్న రైతులపై నిబంధనలు విధించడం ఈ ఒప్పందంలోని ద్వంద్వ ప్రమాణాలకు అద్దం పడుతోంది.

**కార్మిక చట్టాల్లో మార్పులు:** వాణిజ్య ఒప్పందంలో భాగంగా మన కార్మిక చట్టాలను అమెరికా కంపెనీలకు అనుకూలంగా మార్చాలని ఒత్తిడి పెరుగుతోంది. దీనివల్ల కార్మికులకు ఉన్న కనీస హక్కులు, పని గంటలు, భద్రత కరువయ్యే ప్రమాదం ఉంది. కార్పొరేట్ సంస్థలకు హైర్ అండ్ ఫైర్ (కావాలనుకున్నప్పుడు తీసుకోవడం, వద్దనుకున్నప్పుడు తీసేయడం) హక్కులు లభిస్తే, లక్షలాది మంది ఉపాధి భద్రతను కోల్పోతారు.

**నీటి వినియోగం, ప్రైవేటీకరణ:** వ్యవసాయానికి అందించే ఉచిత విద్యుత్, సాగునీటి సరఫరాపై అమెరికా తన అసహనాన్ని వ్యక్తం చేస్తోంది. ఈ ఒప్పందం ద్వారా నీటి వినియోగాన్ని కూడా వాణిజ్యీకరించాలని, అంటే రైతు నీటికి కూడా భారీగా డబ్బు చెల్లించేలా చేయాలని వారు ప్రయత్నిస్తున్నారు. నీటి ప్రైవేటీకరణ జరిగితే సాగు ఖర్చు పెరిగి, వ్యవసాయం లాభసాటి కాకుండా పోతుంది. ఇది అంతిమంగా రైతులను భూముల నుండి దూరం చేసే కుట్ర అని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**సప్లై చైన్ (సరఫరా వ్యవస్థ)పై నియంత్రణ:** అమెరికన్ సంస్థలు మన దేశంలోని గిడ్డంగులు, శీతలీకరణ గిడ్డంగులు (కోల్డ్ స్టోరేజ్), రవాణా వ్యవస్థపై పెట్టుబడులు పెట్టడం ద్వారా సరఫరా వ్యవస్థను తమ గుప్పిట్లోకి తీసుకుంటాయి. దీనివల్ల రైతు నుండి వినియోగదారుడి వరకు ధరలను ఆ కంపెనీలే నిర్ణయిస్తాయి. మధ్యలో ఉండే స్థానిక వ్యాపారులు కనుమరుగై, మార్కెట్ అంతా విదేశీ శక్తుల చేతుల్లోకి వెళుతుంది.

**సేవా రంగంలో అసమానతలు:** కేవలం వస్తువులే కాకుండా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ వంటి సేవా రంగాల్లో కూడా అమెరికా కంపెనీలు చొరబడుతున్నాయి. అమెరికా కంపెనీలు మన దేశంలో వ్యాపారం చేయడం సులభం అవుతుంది కానీ, మన దేశ నిపుణులు అమెరికా వెళ్లి పనిచేయడానికి వీసాల విషయంలో నిబంధనలు కఠినంగానే ఉంటాయి. ఈ అసమానత వల్ల మన దేశ మేధో సంపదను అమెరికా కంపెనీలు ఇక్కడే తక్కువ ధరకు వాడుకుంటాయి, కానీ మన దేశానికి రావాల్సిన ఆదాయం విదేశాలకు తరలి పోతుంది.

**ప్రభుత్వ కొనుగోలు విధానం :** ప్రభుత్వ అవసరాల కోసం చేసే కొనుగోళ్లలో (ఉదాహరణకు రైల్వేలు, రక్షణ శాఖ) అమెరికా కంపెనీలకు కూడా సమాన అవకాశం ఇవ్వాలని ఈ ఒప్పందం చెబుతోంది. దీనివల్ల మన స్వదేశీ పరిశ్రమలకు దక్కాల్సిన ఆర్డర్లు అమెరికా కంపెనీల పాలవుతాయి. స్థానిక పరిశ్రమలు దెబ్బతినడం వల్ల నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమవుతుంది.

**గిరిజన, అటవీ భూములపై కార్పొరేట్ కన్ను:** ఖనిజ సంపద, అటవీ ఉత్పత్తుల కోసం అమెరికా కంపెనీలు మన దేశ సహజ వనరులపై దృష్టి పెట్టాయి. ఈ ఒప్పందం ద్వారా అటవీ చట్టాలను సడలించి, కార్పొరేట్ సంస్థలకు మైనింగ్ హక్కులు కల్పించే ప్రమాదం ఉంది. ఇది గిరిజనుల మనుగడను దెబ్బతీయడమే కాకుండా, ప్రకృతి విధ్వంసానికి దారితీస్తుంది. అభివృద్ధిపేరుతో దేశ వనరులను విదేశీయులకు ధారాదత్తం చేయడం ఆహార, పర్యావరణ భద్రతలకు గొడ్డలి పెట్టు.

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె – రైతుల నిరసన** కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఈ వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, పలు కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12, 2026న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ ఒప్పందాన్ని రైతు మరణశాసనంగా అభివర్ణిస్తూ, భారత వ్యవసాయాన్ని అమెరికన్ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని వారు మండిపడుతున్నారు. సుమారు 30 కోట్ల మంది కార్మికులు, లక్షలాది మంది రైతులు ఈ నిరసనలో పాల్గొననున్నారు. ఈ సమ్మెలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల తగ్గింపును వెనక్కి తీసుకోవాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 600 జిల్లాల్లో రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించి, ఈ ఒప్పందానికి వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించాలని అన్నదాతలు సిద్ధమయ్యారు. భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కేవలం అంకెలు, లాభనష్టాల లెక్క మాత్రమే కాదు. ఇది ఈ దేశపు కోట్లాది మంది రైతుల భవిష్యత్తును, మన ప్లేటులో ఉండే ఆహారపు నాణ్యతను శాసించే కీలక నిర్ణయం. పారిశ్రామిక వృద్ధి పేరుతో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఆహార సార్వభౌమాధికారం విదేశీ శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. రైతులకు ఆదాయ భద్రత, ప్రజలకు ఆహార భద్రత లేని ఏ ఒప్పందమైనా దేశ ప్రగతికి ఆటంకమే అవుతుంది. అందుకే, ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె ద్వారా అన్నదాతలు వినిపిస్తున్న గళం, ప్రభుత్వం తన విధానాలను పునఃసమీక్షించుకోవడానికి ఒక హెచ్చరికగా నిలుస్తోంది. దేశ ప్రయోజనాలను, కార్పొరేట్ లాభాల కంటే మిన్నగా చూసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

# రాష్ట్రం వచ్చింది రాజ్యం రాలేదు

- ఉద్యమాలలో బహుజనులదే పెద్దన్న పాత్ర
- బడుగులకు ఒరిగింది శూన్యం
- అధికారం రాజకీయ పార్టీ మారిన అగ్రకుల చేతుల్లోనే
- రెడ్డివెలమ ఆధిపత్యం కొనసాగడానికి కారణాలేమిటి?



టి చిరంజీవులు, రిటైర్డ్ ఐఏఎస్
బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్
9849058266

తెలంగాణ చరిత్ర అనేది పోరాటాల చరిత్ర. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతు పోరాటం, భూస్వామ్య దోపిడీకి ఎదురు నిలిచిన నక్సలైట్ ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి దశ, మలిదశ పోరాటాలు,బలి దానాలు , జగిత్యాల, సిరిసిల్ల రైతాంగ పోరాటాలు, గ్రామీణ- అరణ్య ప్రాంతాల్లో జరిగిన అనేక త్యాగాలు, ఇవన్నీ తెలంగాణ నేలపై రక్తంతో రాసిన అధ్యాయాలు. అయితే ఒక ప్రశ్న మాత్రం వెంటాడుతుంది: ఇన్ని ఉద్యమాలు జరిగినా, రెడ్డివెలమ వర్గాల ఆధిపత్యం అన్ని రంగాల్లో ఎందుకు కొనసాగుతోంది?(సంయుక్త ఆంధ్ర ప్రదేశ్ లో కమ్మల ఆధిపత్యం కొన సాగింది,కాని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము లొ వారు రాజకీయంగా ఆధిపత్యం చెలాయించే స్థాయిలో లేరు) ఈ ప్రశ్నకు సమాధానం భావోద్వేగాల్లో కాదు. నిర్మాణాత్మక విశ్లేషణలో ఉంది. తెలంగాణలో జరిగిన చాలా ఉద్యమాలు భూస్వామ్య దోపిడీని లక్ష్యంగా చేసుకున్నాయి. కానీ రాజ్యాన్ని ఎవరు నడపాలి? అధికారాన్ని ఎవరు చేపట్టాలి? అనే ప్రశ్నను కేంద్రంగా చేసుకోలేదు. దోపిడీదారుడిని కూల్చారు, కానీ అతని స్థానంలో బహుజన అధికార నిర్మాణాన్ని పెట్టలేకపోయారు. దీంతో దోపిడీ రూపం మారింది ,ఆధిపత్యం మాత్రం కాదు.

ఆధిపత్య రెడ్డివెలమ వర్గాలు ముందుగానే భూమిని సంపాదించాయి, ఆ భూమిని పెట్టుబడిగా మార్చాయి, పట్టణ రియల్ ఎస్టేట్, కాలేజీలు, ఆసుపత్రులు, కాంట్రాక్టులు, మీడియా రంగాల్లోకి ప్రవేశించాయి. ఇతర వర్గాలు ఉద్యమాల్లో త్యాగాలు చేస్తుంటే, ఈ వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా తమను ఆధునీకరించుకున్నాయి. నక్సలైట్ ఉద్యమానికి బలమైన సామాజిక బలం బీసీ, ఎస్సీ, ఎస్టీ యువత నుంచే వచ్చింది. తుపాకీ పట్టింది బహుజనుడే . జైళ్లకు వెళ్లింది బహుజనుడే .ప్రాణాలు కోల్పోయింది బహుజనుడే , కాని ఉద్య మం అనంతరం రాజకీయ అధికార స్థానాల్లోకి వెళ్లింది ఎవరు? అదే ఆధిపత్య వర్గాలు. త్యాగం బహుజనలది లాభం ఇతరులది. నిజాం కాలం నుంచి ఇప్పటి వరకు పాలకులు మారారు, పార్టీలు మారాయి, కాని రాష్ట్ర యంత్రాంగం మాత్రం ఆధిపత్య వర్గాలనే కాపాడింది. భూసంస్కరణలు బలహీనపడ్డాయి. భూమి సీలింగ్ చట్టాలు అమలుకాలేదు. ఉద్యమాలు "అతివాదం"గా ముద్రవేయబడ్డాయి. రాజ్య హింస పెరిగి ఎన్కౌంటర్ల పేరిట వందల మంది కాల్చి చంప బడ్డారు. రాజ్యం ఎప్పుడూ తటస్థంగా లేదు .అది ఒక వర్గానికి అనుకూలంగా పనిచేసింది. తెలంగాణలో ఈ ప్రభుత్వ లెక్కల ప్రకారం బీసీలు జనాభా లొ 56.36% కానీ రాజకీయంగా ఏకత లేదు. ఉపకులాలుగా చీలిక ఆధిపత్య కులాల పార్టీల్లో చేరటం స్వతంత్ర బీసీ రాజకీయ దిశ లేకపోవడం బలమైన బీసీ సిద్ధాంతం,నాయకత్వం లేకపోవడం ఇది అత్యంత కీలకమైన లోపం. సంఖ్య ఉన్నా ,సంఘటితము కాలేకపోతే అధికారం రాదు. ఆధిపత్యం కేవలం భూమి మీదే కాదు, ఆలోచనల మీద కూడా. చరిత్రను తమకు అనుకూలంగా రాశారు. ఉద్యమాలను "కుల రహితంగా" చూపించారు . ఆధిపత్యాన్ని సహజంగా కనిపించేలా చేశారు. దీంతో ప్రజలకు కూడా "ఇదే సహజం" అన్న భావన అలవాటైంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కానీ అది భౌగోళిక విజయం మాత్రమే. కుల గణన లేదు(మొన్న జరిగింది తు తు మంత్ర కులగణన) అధికారాల్లో తగు న్యాయం లేదు . భూమి, వనరుల పునర్విభజన లేదు. కొత్త రాష్ట్రంలో పాత పాలకులే కొనసాగారు. తెలంగాణ చరిత్ర ఒక పాఠం చెబుతోంది: ప్రతిఘటనతో ఆధిపత్యం కూలదు. అధికారంతోనే అది మారుతుంది. త్యాగం కాదు, ప్రాతినిధ్యం ఉద్యమంకావాలి. రాజ్యాధికారం (హుకుమత్) ఆవేదన కాకూడదు – కావలిసింది సంఘటిత రాజకీయ శక్తి ఇవి లేకుండా ఏ ఆధిపత్యమైనా రూపం మార్చుకుని తిరిగి వస్తుంది. తెలంగాణలో ఉద్యమాలు విఫలమయ్యాయి అనడం తప్పు. వాటితో భూస్వామ్యం కుదేలైంది. కానీ అధికార బదిలీ జరగలేదు. అందుకే నేడు కూడా అన్ని రంగాల్లో ఆ వర్గాలదే పట్టు. ఇక ముందు తెలంగాణకు కావాల్సింది మరొక ఉద్యమం .అది బహుజనుల రాజ్యాధికారం (హుకుమత్) అందుకు కావాల్సింది రాజకీయ ప్రత్యామ్నాయం, బలమైన ఉద్యమ సిద్ధాంతం, ప్రజలను ఏకం చేసి ,చైతన్య పరిచే సమర్థ నాయకత్వం. అప్పుడు ఖచ్చితంగా తెలంగాణ బహుజనులు పోరాటం చేస్తారు. తమ హిస్సా (వాటా) ఇజ్జత్ (ఆత్మ గౌరవం)హుకుమత్ (రాజ్యాధికారం) సాధించుకుంటారు.

# లెప్రసీ-రహిత భారత నిర్మాణమే లక్ష్యంగా 'లెప్రా సొసైటీ'

మహాత్మా గాంధీ తన జీవితకాలంలో "కుష్టు వ్యాధి" లేదా "లెప్రసీ" లేదా "హాన్సెన్స్" రోగానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే, దాని నివారణకు ఎంతగానో కృషి చేశారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా 30 జనవరి రోజు "జాతీయ కుష్టు వ్యతిరేక దినం(ఆంటీ-లెప్రసీ డే)"పాటించడం ఆనవాయితీగా మారింది. దీనికి కొనసాగింపుగా కుష్టు వ్యాధి వ్యతిరేకంగా నిరంతరం అవిరళ కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థ "లెప్రా సొసైటీ" సారథ్యంలో 30 జనవరి నుంచి 14 ఫిబ్రవరి 2026 వరకు పెద్ద ఎత్తున "కుష్టు వ్యాధి వ్యతిరేక పక్షోత్సవాలు (ఆంటీ-లెప్రసీ ఫోర్ట్‌నైట్)"ను నిర్వహిస్తూ ప్రజలకు, ముఖ్యంగా లెప్రసీ బాధిత కుటుంబాలకు అవగాహన కల్పిస్తూ, రోగుల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే కృషి చేయడం, పౌర సమాజాన్ని జాగృత పరచడం జరుగుతోంది. గత ఏడు దశాబ్దాలకు పైగా ప్రతి ఏట జనవరి మాసం చివరి ఆదివారం, అనగా 25 జనవరి 2026 రోజు "ప్రపంచ కుష్టు వ్యాధి దినం"గా కూడా పాటించడం జరుగుతోంది. కుష్టు వ్యాధిని ముందస్తు గుర్తించడం, తగు చికిత్స తీసుకోవడం, సూచించినా జాగ్రత్తలు తీసుకోని ఆ వ్యాధి వ్యాప్తిని కట్టడి చేయడం, వ్యాధి పట్ల కనీస అవగాహన కలిగిన ఉండడం, వ్యాధిగ్రస్థుల పట్ల ఆదరణ చూపడం లాంటి అంశాలను వివరించడానికి "కుష్టు వ్యతిరేక పక్షోత్సవాల" వేదికలు ఉపయోగపడుతున్నాయి. కుష్టు వ్యాధి చుట్టు భయం, అపోహలు, సామాజిక కళంకాలు, వివక్ష, సామాజిక బహిష్కరణలు అంటుకొని ఉన్నాయి. డబ్ల్యూహెచ్ఓ అంచనాల ప్రకారం, 2005లోనే కుష్టు వ్యాధిని నిర్మూలించబడిన ప్రజారోగ్య సమస్యగా గుర్తించినప్పటికీ 2021లో ప్రపంచవ్యాప్తంగా 1.41 లక్షల కొత్త కేసులు నమోదు అయ్యాయి. ప్రపంచ దేశాల్లో భారత్, ఇండోనేషియా, బ్రెజిల్, ఆఫ్రికన్ దేశాలు, ఆగ్నేయ ఆసియా దేశాల్లో దాదాపు 74 శాతం కుష్టు రోగులు ఉన్నట్లు తేలింది. ఇండియాలో 2020-21 ఏడాదిలో ప్రతి 10,000 జనాభాలో 0.4 శాతం కుష్టు రోగులు నమోదు అయ్యారు. కుష్టు రోగులు నేటికీ కళంకితులుగానే పరిగణించబడుతున్నారు. ఈ రోగులను పౌర సమాజం వెలి వేయడం జరుగుతున్నది. 1981లో ప్రతి పది వేల జనాభాకు 57.2 మందికి వ్యాధి సోకగా, 2025లో కేవలం 0.57కి తగ్గి పోవడం హర్షదాయకం. నయం చేయదగిన వ్యాధి అయినప్పటికీ దాని పట్ల అపోహలు మాత్రం డిజిటల్ కాలంలో కూడా కొనసాగడం దురదృష్టకరం.

'లెప్రా' అనగా 'లెప్రసీ రిలీఫ్ అసోసియేషన్' అని గమనించాలి. కుష్టు వ్యాధి బాధితులు మానసికంగా కుంగిపోవడం, ప్రజల చిన్న చూపు లేదా అపోహలు చుట్టు ముట్టడంతో రోగుల బాధలు రెట్టింపు అవుతున్నాయి. కుష్టు వ్యాధి అంతానికి కంకణం కట్టుకొని 1989లో హైదరాబాదు కేంద్రంగా ఏర్పడిన "లెప్రా సొసైటీ" అనబడే స్వచ్ఛంద సంస్థ గత మూడున్నర దశాబ్దాలకు పైగా అవిశ్రాంత సేవలను అందిస్తూ కుట్టు రోగులు/కుటుంబాల పాలిట అమృత హస్తాలుగా, అక్షయపాత్రగా విశేష సేవలను స్వచ్ఛందంగా, ఉచితంగా అందిస్తున్నది. కుష్టు వ్యాధిగ్రస్తుల రోగాన్ని నయం చేయడంతో పాటు వారికి గౌరవాన్ని, గౌరవంగా జీవించే మానవ హక్కులను కల్పించడానికి ఎనలేని సేవలను విస్తరిస్తున్నది. హైదరాబాదులో ప్రారంభమైన లెప్రా సొసైటీ సేవా హస్తాలు నేడు దేశవ్యాప్తంగా తెలంగాణ, ఏపీ, ఎంపీ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఒడిసా, ఛత్తీస్‌గఢ్, యూపీ, ఢిల్లీ, అస్సాంబీహార్ లాంటి రాష్ట్రాల 143 జిల్లా లకు విస్తరించి 146 ఆరోగ్య కేంద్రాల ద్వారా కుష్టు రోగులకు చికిత్సలు, అవసర చేయూతలు మారుమూల ప్రాంతాల అభాగ్యులకు సహితం అందిస్తున్నది. లెప్రా సొసైటీ లక్ష్యాలుగా కుష్టు రోగుల పట్ల కరుణ కుమ్మరించడం, నూతన ఆవిష్కరణలకు ఊతం ఇవ్వడం, రోగులకు గౌరవంగా జీవించే ఆత్మస్థైర్యాన్ని నూరి పోయడం, సమ్మిళిత సేవలను విస్తరించడా కొనసాగడం హర్షదాయకం. కొన్ని సందర్భాల్లో స్మార్ట్‌ఫోన్ ఫోటో ద్వారా కూడా తమ ముంగిట లెప్రా సొసైటీ బాధ్యులు ప్రత్యక్షం అయ్యే స్థాయికి చేరడం, తమ చీకటి జీవితాల్లో నవ్వుల వెలుగులు నింపడం శుభ పరిణామం. లెప్రా సొసైటీ పరిధి కుష్టు వ్యాధి చికిత్స మాత్రమే కాకుండా టీబీ, హెచ్ఐవి, లింఫాటిక్ ఫైలేరియాసిస్, నేత్ర వ్యాధుల చికిత్స వరకు విస్తరించడా అభినందనీయం. కోవిడ్-19 విపత్తు సమయంలో కూడా లెప్రా సొసైటీ చేసిన అమూల్య సేవలు ప్రశంసనీయం.

"ప్రాజెక్ట్ డింపుల్ (డిజిటల్ మెజర్‌మెంట్ ఫర్ పాదుక)" వేదికగా కుష్టు రోగులకు సరిపోయే వేల కొద్ది పాదరక్షలను రోగుల పాదాలకు సరిపోయే విధంగా తయారు చేసి, ఉచితంగా అందించి, వారి జీవనశైలిని సమూలంగా మార్చడం జరుగుతోంది. కుష్టు వల్ల రోగుల పాదాల వైకల్యం, ఆకృత్నీలు మారకపోవడం జరుగుతున్న క్రమంలో వారికి సరిపోయే చెప్పులు దొరకడం అసాధ్యమని గమనించి ప్రాజెక్ట్ డింపుల్ ప్రవేశ పెట్టడం సముచితంగా ఉన్నది. వ్యాధిగ్రస్తులకు ఫిజియోథెరపీ, అవసర సర్జరీ, ఆర్థిక-సామాజిక పునరావాసం, మానసిక స్థైర్యం కలిగించడం, అపోహలను రూపుమాపడం, ఆత్మవిశ్వాసం నింపడం, జీవితంపై ఆశలు చిగిరింపజేయడం లాంటి సేవలను ఉచితంగా చేయడం లెప్రా సొసైటీ ప్రత్యేకం.

కెప్టెన్: డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037

# బిజినెస్

## టర్కిష్ ఎయిర్‌లైన్స్ జనవరిలో భారీ ప్రయాణికుల వృద్ధి




టర్కిష్ ఎయిర్‌లైన్స్ 2026 జనవరిలో మొత్తం 76 లక్షల ప్రయాణికులను రవాణా చేసి గణనీయమైన వృద్ధిని సాధించింది. అందుబాటులో ఉన్న సీట్ల దూర సామర్థ్యం గత సంవత్సరంతో పోలిస్తే 10 శాతం పెరిగి 2370 కోట్లకు చేరుకోగా, మొత్తం ప్రయాణికుల నింపుదల శాతం 84గా నమోదైంది; ఇందులో అంతర్జాతీయ మార్గాల్లో 83.7 శాతం, దేశీయ మార్గాల్లో 87.5 శాతం నమోదయ్యాయి. ఇతర దేశాల మధ్య ప్రయాణించిన వారి సంఖ్య 28 లక్షల నుండి 31 లక్షలకు పెరిగి 10.8 శాతం వృద్ధిని చూపింది. సరుకు మరియు తపాలా రవాణా 18.8 శాతం పెరిగి 178.3 వేల టన్నులకు చేరుకుంది. జనవరి చివరి నాటికి సంస్థ వద్ద 522 విమానాలు ఉన్నాయి. ఈ గణాంకాల్లో టర్కిష్ ఎయిర్‌లైన్స్ ప్రధాన సంస్థతో పాటు ఏజెట్ సేవల వివరాలు కూడా చేర్చబడ్డాయి.

## బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రవాసీయులకు రాయితీ



బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రవాస భారతీయులు మరియు విదేశీ భారతీయ పౌరుల కోసం "ఎన్ ఆర్ ఇన్సూర్" అనే కొత్త అదనపు సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. ఇది సంస్థ ఆరోగ్య సంరక్షణ ప్రణాళికకు అనుబంధంగా అందించబడుతూ, ప్రాథమిక పాలసీ ప్రీమియంపై 35 శాతం రాయితీని అందిస్తుంది. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ భారతదేశంలో ఆరోగ్య బీమా కొనసాగించాలనుకునే వారికి ఈ సదుపాయం ఉపయోగపడుతుంది. కొత్త పాలసీ తీసుకునే సమయంలో ప్రవాస స్థితిని ధృవీకరించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే ఈ రాయితీ లభిస్తుంది. ప్రాథమిక పాలసీలో ఉన్న అన్ని ప్రయోజనాలు, నిబంధనలు యథాతథంగా కొనసాగుతాయి. 2001లో స్థాపితమైన ఈ సంస్థ దేశవ్యాప్తంగా సుమారు 1500 పట్టణాలు, నగరాల్లో సేవలు అందిస్తూ విస్తృత బీమా పరిష్కారాలను అందిస్తోంది.

## శిరీష భావోద్వేగ ధైర్యయాత్ర ఆవిష్కరణ

హైదరాబాద్‌కు చెందిన 25 ఏళ్ల శిరీష ఏడు సంవత్సరాల దీర్ఘకాల సంబంధం ముగిసిన తర్వాత తీవ్ర నిరాశ, ఒంటరితనాన్ని ఎదుర్కొంది. సామాజిక మాధ్యమాల్లో ఉపశమనం కోసం ప్రయత్నించినప్పటికీ, ఆమెకు అవసరమైన నిజమైన అర్థం చేసుకునే వాతావరణం అక్కడ దొరకలేదు. 2023లో ఆమె 'ఎఫ్ ఆర్ ఎన్ డీ' అనే వేదికను చేరి, మొదట సమూహ సంభాషణలతో ప్రారంభించి, తరువాత వ్యక్తిగత సంభాషణ గదుల ద్వారా తన భావాలను స్వేచ్ఛగా పంచుకునే అవకాశం పొందింది. ఒక ప్రత్యేక సంభాషణ ఆమె ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందడానికి మలుపు తిరిగే ఘట్టంగా మారింది. దుఃఖం, ఆత్మసందేహం నుంచి బయటపడుతూ, ఆమె తన జీవితాన్ని కొత్త దృక్పథంతో ముందుకు నడిపింది. ఇప్పుడు అదే వేదికలో ఇతరులకు ధైర్యం, సాంత్వన అందిస్తూ, ఒంటరితనం లేదా మానసిక సమస్యలను ఎదుర్కొనే వారికి తోడుగా నిలుస్తోంది. శిరీష కథ భావోద్వేగ ఆరోగ్యం కోసం పరస్పర అర్థం చేసుకోవడం, వినడం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది.


## మధుమేహం పై కేర్ సిప్లా అవగాహన

సిప్లా చఇన్ హాల్‌ది ఛాంజి పేరుతో ఒక ఇనీషియేటివ్ ని లాంచ్ చేసింది, ఇది ఒక జాతీయ స్థాయి అవగాహన ఇనీషియేటివ్, ఇందులో బాలీవుడ్ యాక్ట్రెస్ రవీనా టండన్ ఫాల్గొన్నారు, ఇన్సులిన్ థిరపీతో పాటు అసోసియేట్ అయ్యే ఎమోషనల్ మరియు ప్రవర్తనా అడ్డంకులను పరిష్కరించడము దీని ఉద్దేశ్యము. మధుమేహము భారతదేశములోని ప్రజల ఆరోగ్యపు ఛాలెంజ్లలో అత్యంత వత్తిడి కలిగించే సమస్యగా మారింది, ఇది దీర్ఘ–కాల రుగ్మతలు మరియు జీవితాలు కోల్పోవడానికి దోహదము చేస్తోంది. 10 కోట్ల మంది భారతీయులు ఈ రోగముతో బాధపడుతున్నారు మరియు మన దేశముని 'ప్రపంచపు మధ–ుమేహపు రాజధాని' అని పిలుస్తున్నారు, ఆందోళనకరమైన విషయము ఏమిటంటే, కేవలము 27.5% మంది ప్రజలకు మాత్రమే వారి పరిస్థితి పట్ల అవగాహన వుంది మరియు 7%మంది ప్రజల రక్తపు చక్కెర స్థాయిలు కంట్రోలులో వున్నాయి. , ఈ సంఖ్యలు క్లీనికల్ ఛాలెంజ్లను హైలైట్ చేయడమే కాక, ఈ రోగుల దైనందిన పోరాటాలను ప్రతిబింబిస్తాయి, ఈ రోగుల భయము, స్టిగ్మా లేదా వారి పరిస్థితి పట్ల అవగాహన లేక మరియు లభ్యతలో వున్న ఆప్షన్లు తెలియక చికిత్సను ఆలస్యము చేసుకుంటున్నారు లేదా వదిలి వేస్తున్నారు.




## ఓల్డ్ బ్రిడ్జ్ ఫ్లెక్సీ క్యాప్ నిధి ప్రారంభం

ఓల్డ్ బ్రిడ్జ్ మ్యూచువల్ ఫండ్ తన ఈక్విటీ విభాగాన్ని విస్తరించుతూ 'ఓల్డ్ బ్రిడ్జ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్'ను ప్రకటించింది. ఈ ఓపెన్ ఎండెడ్ డైనమిక్ ఈక్విటీ పథకం పెద్ద, మధ్య, చిన్న స్థాయి కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెట్టే విధంగా రూపొందించబడింది. కొత్త నిధి ఆఫర్ ఫిబ్రవరి 13, 2026న ప్రారంభమై ఫిబ్రవరి 23, 2026న ముగుస్తుంది. యూనిట్ ప్రారంభ ధర రూ.10 కాగా, లంప్‌సమ్ పెట్టుబడికి కనీసం రూ.5,000 మరియు నెలసరి పెట్టుబడి పద్ధతికి రూ.1,000 నిర్ణయించారు. నిధి వ్యూహం సంస్థల నాణ్యత, దీర్ఘకాల వృద్ధి సామర్థ్యాన్ని ఆధారంగా చేసుకుని మార్కెట్ పరిస్థితుల అనుగుణంగా పెట్టుబడి పంపిణీని మార్చుకునే విధంగా ఉంటుంది. ఈ పథకాన్ని ఓల్డ్ బ్రిడ్జ్ ఆస్తి నిర్వహణ సంస్థ వ్యవస్థాపకుడు మరియు ప్రధాన పెట్టుబడి అధికారి కెన్నెత్ ఆండ్రేడ్ నిర్వహించనున్నారు. భారతీయ మూలధన మార్కెట్లలో 34 సంవత్సరాలకుపైగా అనుభవం మరియు 24 సంవత్సరాలకుపైగా ఈక్విటీ నిధుల నిర్వహణ అనుభవం ఆయనకు ఉంది. ఈ నిధి బీఎస్ఈ 500 టీఆర్ఐ సూచికను ప్రమాణంగా తీసుకుని డైరెక్ట్, రెగ్యులర్ పథకాలలో గ్రోత్ మరియు ఆదాయం పంపిణీ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది.



## అమెజాన్ ప్రైమ్: భారతీయుల కోసం వేగవంతమైన డెలివరీ




అమెజాన్ ప్రైమ్ 2025 లో భారత్‌లో అత్యంత వేగవంతమైన డెలివరీ సేవలను అందించింది. 55 కోట్లకు మించిన ఉత్పత్తులను ఒకే రోజు లేదా తదుపరి రోజులో ప్రైమ్ సభ్యులకు డెలివరీ చేసింది, గత ఏడాదితో పోలిస్తే 40% పెరుగుదల సాధించింది. ప్రైమ్ సభ్యులు సగటున వార్షిక ప్రైమ్ సభ్యత్వం ధరతో పోలిస్తే రెండు రెట్లు ఎక్కువ ఆదా చేసుకున్నారు. అమెజాన్ ప్రైమ్ సభ్యత్వం, వేగవంతమైన డెలివరీతో పాటు, ప్రత్యేక ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, ప్రైమ్ వీడియో, అమెజాన్ మ్యూజిక్, ప్రైమ్ రీడింగ్, ప్రైమ్ గేమింగ్ వంటి వినోద మరియు ప్రయోజనాలను అందిస్తుంది. 70% కొత్త సభ్యులు నాన్-మెట్రో నగరాల నుంచి వస్తుండటం, మరియు అమెజాన్ నౌ అల్ట్రా-ఫాస్ట్ డెలివరీ ద్వారా షాపింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు, దేశవ్యాప్తంగా వినియోగదారులకు అధిక విలువ, సౌకర్యం మరియు వేగవంతమైన డెలివరీని అందించడంలో ప్రైమ్ కీలక పాత్ర పోషిస్తోంది.

## సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి



అంతర్జాతీయ సానుకూల సంకేతాలు, భారత్–అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ఆశావాదం కలిసిరావడం, అధిక స్థాయిల్లో మదుపర్లు లాభాలు స్వీకరణకు దిగినా, సూచీలు సానుకూలంగానే స్థిరపడ్డాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 10 పైసలు పెరిగి 90.56 వద్ద ముగిసింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 0.20% తగ్గి 68.89 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో జపాన్, హాంకాంగ్, దక్షిణ కొరియా, షాంఘై సూచీలు సానుకూలంగా ముగిశాయి. ఐరోపా మార్కెట్లు ఇదే ధోరణిలో ట్రేడయ్యాయి. బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.1.14 లక్షల కోట్లు పెరిగి, రూ.474.48 లక్షల కోట్ల (5.24 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. సెన్సెక్స్ ఉదయం 84,210 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. దాదాపు రోజంతా లాభాల్లోనే కొనసాగిన సూచీ ఒక దశలో 84,482.95 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని, 84,063.47 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 208.17 పాయింట్ల లాభంతో 84,273.92 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 67.85 పాయింట్లు పెరిగి 25,935.15 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 25,989.45–25,870.45 పాయింట్ల మధ్య కదలాడింది. సెన్సెక్స్ 30 షేర్లలో 18 లాభపడ్డాయి. ఎటర్నల్ 5.19%, టాటా స్టీల్ 2.89%, ఎం అండ్ ఎం 1.79%, పవర్‌గ్రిడ్ 1.69%, టెక్ మహీంద్రా 1.43%, ఎన్‌టీపీసీ 1.37%, ఎల్ అండ్ టీ 1.36%, టీసీఎస్ 1.26%, మారుతీ సుజుకీ 1.17%, యాక్సిస్ బ్యాంక్ 1.12% చొప్పున పెరిగాయి. హెచ్‌సీఎల్ టెక్ 1.86%, బజాజ్ ఫైనాన్స్ 1.8%, భారతీ ఎయిర్‌టెల్ 1.36%, ఏషియన్ పెయింట్స్ 0.94% నష్టపోయాయి. రంగాల వారీగా.. వాహన, లోహ, పారిశ్రామిక, యుటిలిటీస్, చమురు–గ్యాస్, ఫోకస్డ్ ఐటీ, ఐటీ, టెలికాం సూచీలు రాణించాయి. బీఎస్ఈలో బ్యాంకింగ్, మన్నికైన వినియోగ వస్తువులు, బ్యాంకింగ్, ప్రైవేటు బ్యాంకుల సూచీలు డీలాపడ్డాయి. బీఎస్ఈలో 2,587 షేర్లు సానుకూలంగా, 1,675 షేర్లు ప్రతికూలంగా ముగిశాయి. 145 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. ఫండ్ సేవల కోసం తపాలా, ఎన్ఎస్ఈ జట్టు: ఎన్ఎస్ఈ ఎంఎఫ్ ఇన్వెస్ట్ ప్లాట్‌ఫామ్ ద్వారా మ్యూచువల్ ఫండ్‌లకు ప్రజలకు చేరువ చేయడానికి తపాలా విభాగం (డీఓపీ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) మంగళవారం ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం కింద దేశవ్యాప్తంగా ఉన్న 1.64 లక్షల తపాలా కార్యాలయాల్లోనూ ఫండ్ సేవలు అందుతాయి. దశల వారీగా ఈ సేవలను విస్తరిస్తారు. ఆర్‌బీఐ బోర్డు సమావేశంలో 23న ఆర్థిక మంత్రి ప్రసంగం: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కేంద్ర బోర్డును ఉద్దేశించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 23న ప్రసంగించనున్నారు. దేశీయంగా తయారీ రంగ వృద్ధికి దోహదపడే చర్యలు, వ్యవసాయ, పర్యాటక రంగానికి మద్దతు, 2026–27 బడ్జెట్‌లోని ముఖ్య అంశాలపై ఆర్థిక మంత్రి మాట్లాడతారని సమాచారం. సంక్షిప్తంగా ఇటలీకి చెందిన బోన్‌ఫిగ్లియోలి గ్రూప్ భారతీయ అనుబంధ సంస్థ బోన్‌ఫిగ్లియోలి ట్రాన్స్‌మిషన్స్, ఐపీఓ ద్వారా నిధులు సమీకరించడానికి సెక్యూరిటీల నియంత్రణ సంస్థ సెబీ వద్ద ప్రాథమిక ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది. ఈ ఇష్యూ పరిమాణం రూ.2,000 కోట్లకు పైగా ఉండొచ్చని తెలుస్తోంది. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో ఉండబోతోంది. ప్రమోటర్ బోన్‌ఫిగ్లియోలి ఎస్‌పీఏ 4.7 కోట్ల షేర్లను విక్రయించనుంది. రెవా అల్యా మెగా సోలార్ లిమిటెడ్ నుంచి రూ.1,700 కోట్ల సౌర ప్రాజెక్టును దక్కించుకున్నట్లు ప్రకటించడంతో, సీగల్ ఇండియా షేరు బీఎస్ఈలో 3.96% పెరిగి రూ.295.35 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఒక దశలో 8.52% లాభపడి రూ.308.30 వద్ద 52 వారాల గరిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఫ్రాక్టల్ అనలిటిక్స్ ఐపీఓ రెండో రోజుకు 20% స్పందన లభించింది. కంపెనీ 1,85,79,360 షేర్లను ఆఫర్ చేయగా, 36,40,320 షేర్లకు మదుపర్ల నుంచి బిడ్లు దాఖలయ్యాయి. రిటెయిల్ విభాగంలో 27%, సంస్థాగతేతర మదుపర్ల విభాగంలో 60%, అర్హులైన సంస్థాగత మదుపర్ల (క్యూఐబీ) విభాగంలో 2% స్పందన దక్కింది.


## అంతర్జాతీయ మైన అవార్డులు, చట్టవిరుద్ధ వ్యాపారంపై దృష్టి

భారత ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో చట్టవిరుద్ధ వ్యాపారాన్ని ఎదుర్కోవడానికి తన సామర్థ్యాన్ని మరింత పెంచింది. ఇప్పటికే 42 అంతర్జాతీయ మైత్రి ఒప్పందాలు కుదిరినవి, ఇంకా 21 ఒప్పందాలపై చర్చలు జరుగుతున్నాయి. స్మగ్లింగ్ నెట్‌వర్కులు కేవలం ఒక వస్తువుకు పరిమితం కానివి, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఆర్థిక మరియు గూఢచార కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. సమగ్ర సమీక్ష ప్రకారం, గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నో స్మగ్లింగ్‌లు, అతిక్రమించిన సిగరెట్లు, డ్రగ్స్, వన్యప్రాణి ఉత్పత్తులు మరియు నకిలీ కరెన్సీ వంటి వస్తువులను ఆపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ చర్యలు కేవలం సరుకుల ఆపకే పరిమితం కాకుండా, మొత్తం నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని, ఆర్థిక మార్గాలు, సరఫరా లైన్లు మరియు అంతర్జాతీయ సంబంధాలను అడ్డుకోవడం వంటి వ్యూహాలను అమలు చేస్తున్నట్లు చెప్పబడింది. సాంకేతిక ఆధారిత పద్ధతులు, మిషన్ ఆధారిత తనిఖీలు, ఎయిర్‌పోర్ట్ మరియు సముద్రపోర్టులలో ఆధునిక పరికరాలు స్మగ్లింగ్ గుర్తింపు, పరిక్షలలో కీలకంగా మారుతున్నాయి. కొత్త బడ్జెట్ ప్రకటనల ద్వారా కంటెయినర్ స్కానింగ్, కృత్రిమ మేధో విశ్లేషణలు మరింత పెంచబడి, చట్టప్రకారం వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతున్నాయి. సమావేశాలు మరియు ప్యానెల్ చర్చల ద్వారా అంతర్జాతీయ సహకారం, గూఢచార సమాచార మార్పిడి, సాంకేతిక పరికరాల వినియోగం మరియు జవాబుదారీ తత్త్వాలను గుర్తించడం ముఖ్యమని గుర్తించబడింది. యువతలో నైతిక వినియోగాన్ని ప్రోత్సహించడానికి డిజిటల్ కళ పోటీలను కూడా ఏర్పాటు చేసి, సామాజికంగా చట్టవిరుద్ధ వ్యాపారాన్ని ఎదుర్కోవడం అత్యంత అవసరం అని స్పష్టంగా చెప్పారు.




## సామ్సంగ్ స్మార్టింగ్స్ హోమ్ కేర్ ఎయిర్‌కండిషనర్లు

సామ్సంగ్ 2026 సంవత్సరానికి కొత్త బెస్పోక్ ఏఐ ఎయిర్‌కండిషనర్ల పరిచయం చేస్తూ, వాటికి ప్రత్యేకంగా "స్మార్టింగ్స్ హోమ్ కేర్" అనే రక్షణ మరియు సేవా పరిష్కారాన్ని ప్రకటించింది. ఈ సౌకర్యం వినియోగదారులకు ఎయిర్‌కండిషనర్ పనితీరు పర్యవేక్షణను నిరంతరం అందిస్తూ, సమస్యలు ఏర్పడే ముందు గుర్తించడంలో సహాయపడుతుంది. దీని ద్వారా వినియోగదారులు చల్లని వాతావరణాన్ని ఎటువంటి అడ్డంకులులేకుండా అనుభవించగలుగుతారు. సాధారణంగా, నిత్య జీవితంలో చలికాల ఉపకరణాల నిర్వహణను వల సందర్భాల్లో ఆలస్యంగా చేస్తారు. సమస్యలు సమస్యగా మారినప్పుడు మాత్రమే గమనిస్తారు. "స్మార్టింగ్స్ హోమ్ కేర్" ఈ సమస్యను పరిష్కరిస్తుంది. ఇది ఎయిర్‌కండిషనర్ పనితీరును స్వయంచాలకంగా గమనించి, సమస్యలు ముందే గుర్తించి వినియోగదారులకు అప్రమత్తం చేస్తుంది. వినియోగదారులు సమస్యలను జాగ్రత్తగా పరిగణించాల్సిన అవసరం లేకుండా, సౌకర్యవంతమైన అనుభవాన్ని పొందగలుగుతారు. ఈ సౌకర్యం సాంకేతిక పరిష్కారాలను కూడా కలిగి ఉంది. సమస్యను గుర్తించినప్పుడు, సేవా కేంద్రానికి నేరుగా సమాచారం చేరుతుంది. తద్వారా సాంకేతిక నిపుణులు సరైన పరికరాలు, మునుపటి నిర్ధారణ మరియు పని ప్రణాళికతో వినియోగదారుల వద్ద చేరుతారు. ఇది మళ్లీ బ్యాండాన్ని పంపించాల్సిన అవసరాన్ని తగ్గిస్తుంది. మొదటి సందర్శనలోనే సమస్య పరిష్కరించడం ద్వారా వినియోగదారుల సమయం మరియు ఖర్చులను తగ్గిస్తుంది. "స్మార్టింగ్స్ హోమ్ కేర్" ద్వారా వినియోగదారులు ఎయిర్‌కండిషనర్ సమస్యలను స్వయంచాలకంగా గుర్తించడం, సమస్యలు తలెత్తక పరిష్కరించడం మరియు సాంకేతిక సహాయం త్వరగా పొందడం వంటి ప్రత్యేక ప్రయోజనాలను పొందుతారు. ఇది వినియోగదారుల జీవనశైలిని సౌకర్యవంతం, సురక్షితం మరియు నిరవధికంగా మారుస్తుంది.




## హెచ్డీఎఫ్సీ లైఫ్ ముత్తూట్ ఫిన్‌కార్ప్ భాగస్వామ్యం

హెచ్డీఎఫ్సీ లైఫ్, భారతదేశంలో ప్రముఖ జీవిత బీమా సంస్థ, ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా ముత్తూట్ ఫిన్‌కార్ప్ వినియోగదారులకు వ్యక్తిగత మరియు గ్రూప్ జీవిత బీమా పరిష్కారాలను పొందగలుగుతారు. దీని ద్వారా వారి దీర్ఘకాల ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయం లభిస్తుంది. ఈ సేవలు ముత్తూట్ ఫిన్‌కార్ప్ యొక్క 3750ం శాఖల నెట్‌వర్క్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా అందుబాటులో ఉంటాయి. హెచ్డీఎఫ్సీ లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ విభా పడాల్కర్ ప్రకారం, ఈ భాగస్వామ్యం "2047 వరకు అందరికీ బీమా" లక్ష్యాన్ని చేరుకునే దిశలో ముఖ్యమైన అడుగు. ముత్తూట్ ఫిన్‌కార్ప్ వినియోగదారులకు సమగ్ర జీవిత బీమా పరిష్కారాలను అందించడం ద్వారా వారి ఆర్థిక భవిష్యత్తును భద్రపరచడం సంస్థల కర్తవ్యం. అంతేకాక, ప్రాసెస్ ఇంటిగ్రేషన్ ద్వారా డిజిటల్ సౌకర్యాలు వినియోగదారులకు మరియు శాఖ సిబ్బందికి సులభంగా అందుబాటులోకి వస్తాయి. ముత్తూట్ ఫిన్‌కార్ప్ సీఈఓ, షాజీ వర్గీస్ తెలిపారు, రెండు సంస్థలకీ వినియోగదారులపై గల నమ్మకం సాధారణం. ఈ భాగస్వామ్యం ద్వారా 3,750ం శాఖలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, మిలియన్ల వినియోగదారుల సంబంధాల లోకు మరియు హెచ్డీఎఫ్సీ లైఫ్ ఉత్పత్తుల మరియు రిస్క్ నిపుణతను కలిపి, భారతీయ కుటుంబాల కోసం సమర్థవంతమైన రక్షణను అందించగలుగుతాము. భాగస్వామ్యం ద్వారా జీవిత బీమా సౌలభ్యం పెరుగుతుంది, ఆర్థిక సమస్యల నుంచి రక్షణను ప్రోత్సహిస్తుంది మరియు దేశంలోని కుటుంబాల భద్రతను బలోపేతం చేస్తుంది. దీర్ఘకాల ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి వినియోగదారులు బీమా సేవలను సులభంగా పొందగలరు.




## స్టెల్లాంటిస్-టాటా 20 ఏళ్ల భాగస్వామ్యం

స్టెల్లాంటిస్ మరియు టాటా మోటార్స్ పాసెంజర్ వెహికల్స్ 20 ఏళ్ల విజయవంతమైన భాగస్వామ్యాన్ని ఘనంగా జరుపుకుంటూ, కొత్త సంధి పత్రం (అవగాహన ఒప్పందం) పై సంతకం చేశారు. ఈ భాగస్వామ్యం ఫియాట్ ఇండియా ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎఫ్.ఐ.ఎ.పి.ఎల్) ద్వారా కొనసాగుతోంది. ఈ సంధి ద్వారా ఉత్పత్తి, ఇంజినీరింగ్ మరియు సరఫరా శ్రేణి లో మరిన్ని అవకాశాలను పరిశీలించి, భవిష్యత్తులో భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు కృషి చేయబడుతుంది. ఎఫ్.ఐ.ఎ.పి.ఎల్. 50:50 జాయింట్ వెంచర్ ద్వారా, రెండు సంస్థల శక్తిని ఒకచోట చేర్చి, ఉత్పత్తి, పవర్‌ట్రైన్ మరియు సరఫరా శ్రేణి నైపుణ్యాలను బలోపేతం చేసింది. 1.37 మిలియన్లకు పైగా వాహనాలు ఉత్పత్తి చేసి, సంవత్సరానికి 2,22,000 వాహనాల ఉత్పత్తి సాధించింది. ప్రస్తుతం ఎఫ్.ఐ.ఎ.పి.ఎల్. ప్లాంట్‌లో 4 జీప్ మరియు 3 టాటా వాహనాలను ఉత్పత్తి చేస్తున్నారు. స్టెల్లాంటిస్ ఆసియా పసిఫిక్ సీఓఓ గ్రెగోయిర్ ఒలివియర్ ప్రకారం, ఎఫ్.ఐ.ఎ.పి.ఎల్. భాగస్వామ్యం రెండు శక్తివంతమైన సంస్థలు కలిసినప్పుడు సాధించగల సామర్థ్యానికి ప్రతీక. ఈ మైలురాయిని జరుపుకుంటూ, భవిష్యత్తు–తయారైన ఉత్పత్తి, ఆవిష్కరణ మరియు సుస్థిర వృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో భాగస్వామ్యం ప్రాముఖ్యత కొనసాగుతుంది. టాటా మోటార్స్ పాసెంజర్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ శైలేశ్ చంద్రా మాట్లాడుతూ, ఎఫ్.ఐ.ఎ.పి.ఎల్. ద్వారా స్టెల్లాంటిస్‌తో భాగస్వామ్యం నమ్మకం, పంచుకున్న విలువలు మరియు సామాన్య దృష్టిపై స్థిరమైన బంధాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి మరియు భవిష్యత్తులో వాహన పరిశ్రమలో సృజనాత్మక, సుస్థిర మార్గాలను అన్వేషించడానికి కట్టుబడి ఉన్నాం.




## శరత్ ఇండస్ట్రీస్ క్యూ3ఎఫ్‌వై26 లాభ వృద్ధి

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ క్యూ3ఎఫ్‌వై26 లో 79.55% సంవత్సరానికి పైగా నికర లాభం వృద్ధిని నమోదు చేసింది. ఆపరేటింగ్ ఆదాయం ₹142.55 కోట్లుగా, ఇబిటిడిఎ ₹9.51 కోట్లుగా, పిఏటి ₹4.74 కోట్లుగా నమోదయ్యాయి. గత సంవత్సరం తో పోలిస్తే ఈ వృద్ధి సంస్థ విభిన్న భౌగోళిక మార్కెట్లు, విలువ కలిగిన ఉత్పత్తుల విస్తరణ మరియు ఎగుమతి డిమాండ్ ద్వారా సాధించబడింది. కంపెనీ వివిధ మార్కెట్లు మరియు ఉత్పత్తి కొత్తతనాన్ని కొనసాగిస్తూ, నాన్–యుఎస్ మార్కెట్లలో, ముఖ్యంగా రష్యా మరియు ఆసియాలో మంచి ట్రాక్షన్ పొందింది. టారిఫ్‌ల పెరుగుదల, లాజిస్టిక్స్ లో అవరోధాలు మరియు ఇన్పుట్ ఖర్చుల ఒత్తిడి వంటి సవాళ్లను ఈ వృద్ధి ద్వారా మలచింది. తొమ్మిది నెలల కాలంలో ప్రధాన ఎగుమతి గమ్యస్థానాల్లో వాల్యూమ్ నిరంతర వృద్ధిని సాధించింది, విలువ కలిగిన ఉత్పత్తుల మంచి రియలైజేషన్ తో సహా. శరత్ రెడ్డి సబేళ్ల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రకారం, సంస్థ వ్యూహాత్మక ప్రణాళికల ద్వారా ఈ వృద్ధి కొనసాగించింది. అంతర్గత వ్యవసాయం, ప్రాసెసింగ్, సరఫరా శ్రేణి లో ఆపరేషనల్ సామర్థ్యాలను పెంచడం, ఉత్పత్తి నూతనత మరియు నాణ్యత మెరుగుదలలో పెట్టుబడులు పెట్టడం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు మరియు సామర్థ్యాన్ని నిర్మించడం ఈ వృద్ధికి ప్రధాన కారణాలు. ఈ ఫలితాల ద్వారా సంస్థ సుస్థిర మరియు భవిష్యత్తులో భారతీ సీ ఫుడ్ ఎగుమతి పరిశ్రమకు అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశముంది. భవిష్యత్తులో భారతీ సీ ఫుడ్ ఎగుమతి పరిశ్రమకు అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశముంది. యూరోపియన్ యూనియన్ (ఎఫ్‌టీఏ), యునైటెడ్ కింగ్‌డమ్‌లతో ఒప్పందాలు ద్వారా కొత్త మార్కెట్ అవకాశాలు, ఎగుమతిదారులకు సహాయపడతాయి. నాన్–యుఎస్ మార్కెట్లలో డిమాండ్ పెరుగుదల, ఉత్పత్తి విస్తరణ, దేశీయ వినియోగాన్ని ప్రోత్సహించే చర్యలు మరియు సవరణల ద్వారా వృద్ధిని ప్రోత్సహిస్తాయి.

## అశోక విశ్వవిద్యాలయం యువ భారత ఫెలోషిప్ దరఖాస్తులు




అశోక విశ్వవిద్యాలయం 2026–27 సంవత్సరానికి యువ భారత ఫెలోషిప్ 16వ విడతకు దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ కార్యక్రమం 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపికైన ప్రతి ఫెలోకు పాక్షిక లేదా పూర్తి విద్యావేతనం అందించనున్నట్లు ప్రకటించింది. దరఖాస్తు ప్రక్రియ ఆదితంగా ఉండగా, ప్రాధాన్య గడువు ఫిబ్రవరి 23, 2026 మరియు తుది గడువు మార్చి 23, 2026గా నిర్ణయించారు. ఒక సంవత్సరం పాటు నివాస విధానంలో జరిగే ఈ అంతరశాఖీయ పీజీ డిప్లొమా కార్యక్రమంలో వివిధ రంగాల నుంచి సుమారు 100 మంది ఫెలోలను ఎంపిక చేస్తారు. విద్యా ఫీజు, వసతి, భోజన ఖర్చులకు 25 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీలు, అలాగే కొందరికి పూర్తి సహాయం మరియు అదనపు ఆర్థిక మద్దతు లభిస్తుంది. వివిధ వయసులు, దేశాలు, వృత్తి నేపథ్యాల నుంచి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపిక ప్రక్రియలో సమగ్ర మూల్యాంకనం అనంతరం వ్యక్తిగత ఆన్‌లైన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

## ఏఎం ఎన్ఎస్ ఇండియా గ్రీన్ స్టీల్ ధ్రువీకరణ




దేశంలో సమగ్ర ఉక్కు తయారీ సంస్థగా ఏఎం ఎన్ఎస్ ఇండియా కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన కొత్త గ్రీన్ స్టీల్ వర్గీకరణ కింద ధ్రువీకరణ పొందిన తొలి సంస్థగా నిలిచింది. సంస్థ తయారు చేసే హాట్ రోల్డ్ కాయిల్స్, షీట్లకు నాలుగు నక్షత్ర రేటింగ్, కోల్డ్ రోల్డ్ కాయిల్స్, షీట్లకు మూడు నక్షత్ర రేటింగ్ లభించాయి. ఉక్కు తయారీలో కార్బన్ ఉద్గారాల తీవ్రత ప్రతి టన్నుకు 2.2 టన్నుల కంటే తక్కువగా ఉండటం ధ్రువీకరణకు ప్రమాణం కాగా, ఈ ప్రమాణాలను సంస్థ విజయవంతంగా అందుకుంది. సహజ వాయువుతో నేరుగా ఇనుము తయారీ విధానం వినియోగం, పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులపై భారీ పెట్టుబడులు వంటి చర్యల వల్ల 2015తో పోలిస్తే కార్బన్ ఉద్గార తీవ్రతను 35 శాతం కంటే ఎక్కువగా తగ్గించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో సుమారు ఒక గిగావాట్ సామర్థ్యమున్న మిశ్రమ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టు, గుజరాత్‌లో ఛూవులో 550 మెగావాట్ల ప్రాజెక్టు వంటి కార్యక్రమాలు ఈ లక్ష్యానికి బలమయ్యాయి. 2030 నాటికి ఉద్గార తీవ్రతను 20 శాతం తగ్గించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది.

## సీడీఎస్ఎల్ వార్షిక సదస్సు 'రీఇమాజిన్' నిర్వహణ

సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ముంబైలో తన మూడవ వార్షిక సదస్సు 'రీఇమాజిన్: డేటా సమన్వయంతో సెక్యూరిటీస్ మార్కెట్'ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి భారత మూలధన మార్కెట్ నియంత్రణ సంస్థ అధ్యక్షుడు తుహిన్ కాంత పాండే ముఖ్య అతిథిగా హాజరై, డేటా మూలధన మార్కెట్లకు కీలక మౌలిక వసతిగా మారిందని పేర్కొన్నారు. సదస్సులో డేటా ఆధారిత ఆవిష్కరణలు, నమ్మకం, నియంత్రణ వ్యవస్థలు, సైబర్ భద్రత వంటి అంశాలపై చర్చలు జరిగాయి. దేశవ్యాప్తంగా విద్యార్థుల కోసం నిర్వహించిన 'రీఇమాజిన్ ఐడియాథాన్ 2026'లో గోవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌కు చెందిన ప్రాజెక్ట్ సహాయక్ మొదటి బహుమతిగా ఐదు లక్షల రూపాయలు గెలుచుకోగా, మొత్తం 12 లక్షల రూపాయల బహుమతులు ప్రదానం చేశారు. సదస్సులో కృత్రిమ మేధస్సు ఆధారిత ప్యానెలిస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెట్టుబడిదారుల అవగాహన కోసం సీడీఎస్ఎల్ ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్ ఆధ్వర్యంలో అమర్ చిత్ర కథ కామిక్ శ్రేణిని 12 భాషల్లో ఆవిష్కరించారు.

## గోద్రెజ్ అగ్రోవెట్ టాకై కీటకనాశిని విడుదల




గోద్రెజ్ అగ్రోవెట్ వరి పంట కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన 'టాకై' అనే కొత్త కీటకనాశిని విడుదల చేసింది. జపాన్‌కు చెందిన ఐఎస్కె సంస్థ అభివృద్ధి చేసిన సైక్లాపిన్ సాంకేతికతతో రూపొందిన ఈ ఉత్పత్తి వరి పంటలో కాండం తినే పురుగు మరియు ఆకుముడిచే పురుగుపై ప్రభావవంతంగా పనిచేస్తుంది. మొక్కలు నాటిన 15–30 రోజుల మధ్య 160 మిల్లీలీటర్ల మోతాదులో, మళ్లీ 40–60 రోజుల మధ్య ఉపయోగిస్తే దీర్ఘకాలిక రక్షణ లభిస్తుంది. తీవ్ర దాడుల సమయంలో కాండం తినే పురుగు వల్ల 30–40 శాతం వరకు, ఆకుముడిచే పురుగు వల్ల 20–30 శాతం వరకు దిగుబడి నష్టం సంభవించవచ్చు. ప్రపంచంలో అతి పెద్ద వరి ఉత్పత్తిదారుల్లో భారత్‌లో హెక్టారుకు సగటు దిగుబడి ఇంకా తక్కువగా ఉండటంతో సమర్థవంతమైన పురుగు నియంత్రణ అవసరమని సంస్థ పేర్కొంది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేగవంతమైన మరియు దీర్ఘకాలిక ప్రభావాన్ని అందించే ఈ ఉత్పత్తి పంట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో తోడ్పడుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. త్వరలోనే మొక్కజొన్న, మిర్చి, కాబేజీ, సోయాబీన్, సెనగ, చెరకు పంటలకు కూడా అనువైన పరిష్కారాలు ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు.

## ఆర్ ఆర్ కేబుల్ కేబుల్ స్టార్ విజేతల ప్రకటన



ఆర్ ఆర్ కేబుల్ తన కేబుల్ స్టార్ విద్యావేతన కార్యక్రమం నాలుగో సీజన్ విజేతలను విశాఖపట్నంలో ప్రకటించింది. ఎలక్ట్రీషియన్ల పిల్లలు పదో తరగతి పూర్తి చేసిన తరువాత ఉన్నత విద్య కొనసాగించేందుకు ఈ కార్యక్రమం కింద ప్రతి ఏడాది కోటి రూపాయల వరకు నిధులు కేటాయిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు ఒక్కొక్కరికి పది వేల రూపాయల చొప్పున విద్యావేతనం పొందగా, ఈ ఏడాది దేశంలో రెండు వేల మంది విజేతల్లో విశాఖపట్నానికి చెందిన 59 మంది సత్కారం అందుకున్నారు. కార్యక్రమంలో రెండో సీజన్‌లో ప్రతిభ కనబరిచిన కొంతమంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను కూడా అందజేశారు. 2022లో ప్రారంభమైన ఈ పథకం ఎలక్ట్రీషియన్ల కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## ఇక్సిగో: ఎయిర్‌పోర్ట్ క్యాబ్ సౌకర్యం ప్రారంభం

ఇక్సిగో భారతదేశంలోని ప్రధాన ఎయిర్‌పోర్ట్‌లలో ప్రయాణికుల కోసం నమ్మకమైన, సరసమైన క్యాబ్ బుకింగ్‌ను ప్రారంభించింది. ప్రయాణికులు ఇకపై క్యాబ్‌లు ఆన్‌లైన్‌లో ఎంచుకోవచ్చు, కాబట్టి ఎయిర్‌పోర్ట్ చేరడం మరియు వెనక్కి వెళ్లడం సులభం అవుతుంది. ప్రయాణ సమయానికి అనుగుణంగా వివిధ రకాల వాహనాలు అందుబాటులో ఉంటాయి, రద్దు చేసుకోవడానికి 30 నిమిషాల ముందు అవకాశం ఉంటుంది, మరియు ప్రయాణ సమయంలో పూర్తిస్థాయి సహాయం అందిస్తారు. ఇది ప్రయాణికులకు విమాన ప్రయాణాలను సౌకర్యవంతంగా చేస్తుంది. ఈ సేవ ద్వారా ప్రయాణికులు భద్రత, సౌలభ్యం మరియు నమ్మకాన్ని పొందుతారు.

## టాటా మోటార్స్: ఇండోనేషియాకు పెద్ద వాహన ఆర్డర్



టాటా మోటార్స్ ఇండోనేషియాకు 70,000 యోధా మరియు అల్ట్రా టీ.7 వాహనాలను సరఫరా చేసే ఒప్పందం చేసుకుంది. ఈ వాహనాలు వ్యవసాయ కార్యకలాపాలు, గ్రామీణ సరఫరా, ఫారం–టు–మార్కెట్ ట్రాన్స్‌పోర్ట్, మరియు ప్రాంతీయ సరుకుల రవాణాను సమర్థవంతంగా చేయడానికి ఉపయోగపడుతాయి. యోధా పిక్-అప్‌లు మరియు అల్ట్రా టీ.7 ట్రక్కులు వివిధ్య వాతావరణ పరిస్థితుల్లో కూడా నమ్మకంగా పని చేస్తాయి, గ్రామీణ కనెక్టివిటీని బలోపేతం చేస్తూ సరుకుల సమర్థవంతమైన రవాణాను సులభతరం చేస్తాయి. ఈ డెలివరీ ప్రణాళిక ఇండోనేషియాలో వ్యవసాయ సహకార సంఘాలు మరియు రాష్ట్ర సమర్థన కార్యక్రమాలకు మద్దతు ఇవ్వబడుతుంది, తద్వారా గ్రామీణ జీవన ప్రమాణాలు, ఆర్థిక దృఢత్వం మరియు దేశీయ భోజన భద్రతకు సహాయపడుతుంది.




# భారత్‌పై ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్ షీట్లో సవరణలు



● జాబితా నుంచి పప్పుధాన్యాలను తొలిగించిన వైట్‌హౌస్ ● భారత్ సుంకాలను తగ్గించే జాబితా లో శ్వేతసౌధం మార్పులు

● జాబితా నుంచి పప్పుధాన్యాలను తొలిగించిన వైట్ హౌస్ ● తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై సవరించిన 'ఫ్యాక్ట్ షీట్' విడుదల

న్యూఢిల్లీ : మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో భాగంగా భారత్ సుంకాలను తగ్గించే లేదా తొలగించే అమెరికా ఉత్పత్తుల జాబితా నుంచి పప్పుధాన్యాలను శ్వేతసౌధం తొలిగించింది. అలాగే భారత్కు సంబంధించిన ఒక కీలక పదాన్ని కూడా మార్చింది. ఈ మేరకు తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై సవరించిన 'ఫ్యాక్ట్ షీట్'ను విడుదల చేసింది.భారత్ – అమెరికా వాణిజ్య ఒప్పందంలో ఉండనున్న కీలక వివరాలతో వైట్హౌస్ సోమవారం అర్ధరాత్రి ఒక ఫ్యాక్ట్ షీట్ను విడుదల చేసింది. అందులో భారత్ కొన్ని రకాల పప్పుధాన్యాలపై సుంకాలను తగ్గిస్తుందని శ్వేతసౌధం పేర్కొంది. ఆ తర్వాత మంగళవారం విడుదల చేసిన సవరించిన నివేదికలో ప్రస్తావినను తొలగించింది. నట్స్, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి జాబితా నుంచి పప్పుధాన్యాలను తొలగించింది. అలాగే గతంలో భారత్ అమెరికన్ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉంది అని పేర్కొంది. తాజాగా నివేదికలో కట్టుబడి బదులుగా కొనుగోలు చేసే ఉద్దేశంతో అన్నట్లుగా మార్పులు చేసింది.

అమెరికాకు చెందిన పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులు, డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్స్, జొన్నలు, డ్రై ఫ్రూట్స్, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి వాటిపై భారత్ సుంకాలను తగ్గించనుందని పేర్కొంది. రాబోయే ఐదేళ్లలో సుమారు 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ ఇంధనం, ఐటీ, బొగ్గు, ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని భారత్ భావిస్తోందని తెలిపింది. గత వారం వెలువడిన ఉమ్మడి ప్రకటనలో కూడా పప్పుధాన్యాల ప్రస్తావన లేదు. వైట్ హౌస్ తన తాజా సవరణ ద్వారా ఆ ప్రకటనకు అనుగుణంగా మార్పులు చేసినట్లు కనిపిస్తోంది.మన దేశానికి అగ్రరాజ్యం ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు మొదట నుంచే భారత్ అంగీకరించడం లేదు. అమెరికాతో ట్రేడ్ డీల్ వల్ల భారత రైతులకు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎటువంటి నష్టం ఉండదని ఇటీవల కేంద్ర వాణిజ్య శాఖమంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఫ్యాక్షీట్లో సవరణలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

కీలక రంగాలు రక్షితమే: వాణిజ్య కార్యదర్శి ఇదిలా ఉండగా, భారత్– అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం కింద దేశానికి అత్యంత సున్నితమైన అన్ని కీలక రంగాలను పూర్తిగా రక్షించిందని కేంద్ర వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ స్పష్టం చేశారు. వాణిజ్య ఒప్పందాల్లో భారత్ ఎప్పుడూ స్పష్టమైన దృక్పథంతోనే చర్చలు జరుపుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు, మత్స్యకారులు, పాడి రంగంపై ప్రభావం పడే అంశాల్లో రాజీపడలేదని ఆయన తెలిపారు. అలాగే, ఈ సంయుక్త ప్రకటనను చట్టబద్ధ ఒప్పందంగా మార్చేందుకు రెండు దేశాల బృందాలు పని చేస్తున్నాయని తెలిపారు. మార్చి చివరికల్లా తుది ఒప్పందం సిద్ధమై సంతకం చేసే అవకాశం ఉందని ఆయన చెప్పారు. విలేకర్లతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'భారత్ ఎప్పుడూ స్పష్టమైన




దృక్పథంతోనే ఒప్పందాలు కుదుర్చుకుంటుంది. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల జీవనోపాధికి హాని కలిగించే ఏ రంగాన్నైనా తెరిచే ప్రసక్తే లేదు. ఇది మా భాగస్వామ్య దేశాలకు కూడా స్పష్టంగా చెప్పాం. గత ఏడాది భారత్ కుదుర్చుకున్న ఐదు వాణిజ్య ఒప్పందాల్లోనూ అన్ని సున్నిత రంగాలు సురక్షితమే. అమెరికాతో ఒప్పందంలోనూ ఇదే విధానం అమలైంది. ఎక్కడైనా స్వల్ప సున్నితత్వం ఉంటే, టారిఫ్ రేట్ కోటా (టీఆర్క్యూ) విధానాన్ని ఉపయోగించి మార్కెట్ ప్రాప్యతను పరిమితం చేశాం. తద్వారా మన రైతులకు నష్టం జరగకుండా చూశాం' అని రాజేశ్ అగర్వాల్ తెలిపారు.

# ఇది ఒప్పందం కాదు అమెరికా దోపిడీ



● భారత్ -యూఎస్ ట్రేడ్ డీల్స్‌పై కాంగ్రెస్ విమర్శలు ● భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంతో భారత్‌కు ఎక్కువ నష్టమని వ్యాఖ్య

న్యూఢిల్లీ : భారత్ –అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ ఒప్పందం డీల్ కాదు, దోపిడీ అని పేర్కొంటూ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించింది. ఈ ఒప్పందం అమెరికాకు లాభదాయకంగా, భారత్కు నష్టం కలిగించేలా ఉందని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. ఇది మన రాజకీయ గౌరవం, ఆర్థిక దౌత్యం వైఫల్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.'ప్రధాని మోదీని వ్యతిరేకించని స్వతంత్ర విశ్లేషకులు కూడా ఈ ఒప్పందాన్ని లొంగుబాటు, అసమాన ఒప్పందం, అమ్ముడుపోవడం, అవమానకరమైన వెనకడుగు అని విమర్శించారు. ప్రధాని మోదీ, ఆయన అబద్దాల బృందం ఎంత గొప్పగా చెప్పినా, వాస్తవం మాత్రం ఒక్కటే. అది భారత్ నుంచి అమెరికా ఎక్కువ తీసుకుంటుంది. తక్కువ ఇస్తుంది. 2019 సెప్టెంబర్లో ట్రంప్ తరఫున ప్రచారం చేయడం సహా, మోదీ ఆయనను తీవ్రంగా మెప్పించే ప్రయత్నం చేశారు. అయినా ఫలితం రాలేదు. 2025 ఫిబ్రవరిలో తిరిగి ఎన్నికైన వెంటనే ట్రంప్ను మొదట అభినందించిన నాయకుల్లో మోదీ ఒకరు' అని జైరాం రమేశ్ అన్నారు.

'వ్యక్తిగత స్నేహం భారత్కు ఉపయోగపడలేదు'

అధ్యక్షుడు ట్రంప్తో ప్రధాని మోదీ తన వ్యక్తిగత స్నేహాన్ని బహిరంగంగా ప్రదర్శించినప్పటికీ భారత్కు ఎలాంటి ప్రయోజనం దక్కలేదని జైరాం రమేశ్ అన్నారు. 'ట్రంప్ కూడా మోదీ తనకు మంచి స్నేహితుడు అని చెబుతూనే వచ్చారు. కానీ అదే సమయంలో భారత్కు పెద్ద దెబ్బలు వేశారు. ఇది మన రాజకీయ, ఆర్థిక దౌత్యానికి ఘోర వైఫల్యం. ఈ ఒప్పందం నిజానికి డీల్ కాదు, దోపిడీ. మోదీకి వాషింగ్టన్లో ఉన్న మంచి స్నేహితుడు భారత్ను దోచుకున్నారు. ఆయనే 2025 మే 10న ఆపరేషన్ సిందూర్ను ఆపేశానని వందసార్లు పేర్కొన్నారు' అని జైరాం రమేశ్ వ్యాఖ్యలు చేశారు.

మోదీ సర్కార్ ప్రచారానికి భిన్నంగా ట్రేడ్ డీల్ : జైరాం రమేశ్

మంగళవారం కూడా ఈ ట్రేడ్ డీల్పై కేంద్రాన్ని జైరాం రమేశ్ తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం గురించి మోదీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి చాలా భిన్నంగా ఉందని అన్నారు. 'ఇది బలవంతంగా ప్రారంభించిన ఒప్పందం. భారత్ పొందిన దానికంటే ఎక్కువ త్యాగం చేయాల్సి వచ్చింది. అంతేకాదు, అమెరికా–బంగ్లాదేశ్ వాణిజ్య ఒప్పందం వివరాలు కూడా ప్రకటించింది. అందులో వస్త్రాల ఎగుమతుల్లో బంగ్లాదేశ్పై భారత్కు ఉన్న ఆధిక్యం కూడా పోయింది' అని జైరాం రమేశ్ ఎక్స్లో పోస్ట్ చేశారు.

ట్రేడ్ డీల్పై ఖర్గే ఫైర్ : అమెరికా ట్రేడ్ డీల్పై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని విమర్శించారు. ఇది మోదీ ప్రభుత్వ ద్రోహాన్ని బయట పెట్టిందని ఆరోపించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని బలవంతంగా లొంగిపోవడమే అంటూ ఎక్స్లో పోస్ట్ చేశారు.'ట్రేడ్ డీల్ విషయంలో మోదీ ప్రభుత్వం దేశ వ్యూహాత్మక ప్రయోజనాలను పణంగా పెట్టింది. మధ్యంతర వాణిజ్య ఒప్పందంలోని నిజాలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి. 25 శాతం అదనపు సుంకాలు తగ్గించేందుకు రష్యా నుంచి ఇంధనం కొనుగోలు ఆపడానికి భారత్ అంగీకరించినట్లు వైట్హౌస్ ప్రకటన స్పష్టం చేస్తోంది. చరిత్రలో తొలిసారిగా భారత వ్యవసాయ మార్కెట్లో విదేశీ ఉత్పత్తులకూ కేంద్రం ద్వారాలు తెరిచింది. ఇది దేశ రైతులను మోసం చేయడమే. మోదీ నిర్ణయంతో ఇక్కడి పాడి రైతులు నష్టపోతారు. జౌళి రంగం దెబ్బతింటుంది. వాణిజ్య ఒప్పందం విషయంలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయం ఇదేనా' అని మల్లికార్జున ఖర్గే విమర్శించారు.



# భారతమాతను అమ్మేసిన సర్కార్

● హోల్ సేల్‌గా అమెరికాకు సరెండర్ ● లోక్‌సభలో అమెరికా, భారత్ ట్రేడ్ డీల్స్‌పై రాహుల్ గాంధీ విమర్శలు

● ఒప్పందంలో అమెరికా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపణలు

● కేంద్రం తీరుపై కాంగ్రెస్ అగ్రనేత ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : భారత్ – అమెరికా మధ్యంతర ట్రేడ్ డీల్ ద్వారా భారతమాతను కేంద్ర ప్రభుత్వం అమ్మేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికా చేతుల్లో పెట్టి, రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి సర్కారు హోల్సేల్గా సరెండర్ అయిపోయిందని ఆయన ఆరోపించారు. బుధవారం లోక్సభలో కేంద్ర బడ్జెట్పై చర్చ సందర్భంగా రాహుల్ మాట్లాడారు. భారత్ – అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఏకపక్షంగా ఉందని, దీనివల్ల భారత రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. ఈ ట్రేడ్ డీల్ అమల్లోకి వస్తే, భారత మార్కెట్లోకి అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల ప్రవాహం భారీగా పెరుగుతుందని రాహుల్ తెలిపారు.అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల ధాటికి భారత రైతులు విలవిలలాడాల్సిన దుస్థితి వస్తుందన్నారు. ఇక భారతదేశ వస్త్ర పరిశ్రమ పని అయిపోయినట్టేనని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికాతో ట్రేడ్ డీల్ ఫలితంగా ఇంధన భద్రతను భారత్ కోల్పోయిందన్నారు. ఇకపై భారత్ ఎవరి నుంచి చమురును కొనాలో అమెరికాయే చెబుతుందని రాహుల్ పేర్కొన్నారు. ట్రేడ్ డీల్పై చర్చల సందర్భంగా, భారత్ను సరిసమాన భాగస్వామిగా పరిగణించాలని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ను కేంద్ర ప్రభుత్వం కోరి ఉండాల్సిందన్నారు. "మీ ప్రభుత్వం భారతదేశాన్ని అమ్మేసింది. దేశాన్ని అమ్ముతున్నందుకు సిగ్గుగా లేదా ? మీరు భారత మాతను అమ్మేశారు" అని రాహుల్ కామెంట్ చేశారు.భారత్ సుస్థిరత నుంచి అస్థిరత వైపు వైపు వెళుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. యుద్ధాల కాలం ముగిసిందని ప్రధానమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు చెబుతున్నారని, కానీ మనం ఆ కాలంలోకే వెళుతున్నామన్నారు. అంతేకాకుండా డాలర్ను రక్షించేందుకే అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకున్నట్లు ఉందన్నారు.

'అమెరికా, చైనా ఈ రెండింటికీ భారత డేటానే అత్యంత కీలకం. అమెరికా సూపర్ పవర్గా కొనసాగాలంటే భారత డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు. ఇప్పుడు జనాభాయే మన అతి పెద్ద ఆస్తిగా మారింది. ఇటీవల అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. డాలర్ను రక్షించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోంది. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. ఇంధన భద్రత అంశంలోనూ ఒప్పందంలో తగిన చర్యలు తీసుకోలేదు. భారత్, పాక్లను అమెరికా ఒకేలా చూస్తోంది. గతంలో భారత ఉత్పత్తులపై కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతం వరకూ వెళ్లింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. 100 బిలియన్ డాలర్ల అమెరికా వస్తువులు కొంటామని భారత్ భరోసా ఇస్తోంది. భారత్కు మాత్రం అమెరికా ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు' అని రాహుల్ గాంధీ అన్నారు.

# వందేమాతరం ఆలపించాకే జనగణమన

●ఉల్లంఘిస్తే మూడేళ్ల జైలు శిక్ష! ● వందేమాతరంలోని 6 చరణాలూ పాడాల్సిందే

● జాతీయ గేయంపై కేంద్రం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ : జాతీయ గేయం వందేమాతరం ఆలాపనపై కేంద్ర హోంశాఖ జనవరి 28న కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ గేయం వందేమాతరం, జాతీయ గీతం జనగణమన రెండింటినీ ఆలపించే చోట తొలుత వందేమాతరం 6 చరణాలను ఆలపించాలని హోంశాఖ నిర్దేశించింది. అధికారిక కార్యక్రమాలు, వేడుకల్లో తొలుత 3 నిమిషాల 10 సెకన్ల పాటు వందేమాతర గేయంలోని 6 చరణాలను ఆలపించాలని సూచించింది. రాష్ట్రపతి కార్యక్రమం, జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమాలు, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లోనూ ఈ ప్రొటోకాల్ను పాటించాలని కేంద్ర హోంశాఖ తెలిపింది. జాతీయ గేయం వందేమాతరం ఆలాపన జరిగే చోట తప్పకుండా అందరూ నిలబడాలని నిర్దేశించింది. న్యూస్ రీల్, డాక్యుమెంటరీ, సినిమాలలో వందేమాతరం ఆలాపన జరిగినప్పుడు ప్రేక్షకులు నిలబడడంపై మినహాయింపు ఇచ్చింది. ఇక స్కూళ్ల కార్యకలాపాలు తప్పకుండా వందేమాతరం ఆలాపనతోనే మొదలుకావాలని తెలిపింది.

కేంద్ర హోంశాఖ మార్గదర్శకాల్లో ఇంకా ఏముంది?

ప్రత్యేక కార్యక్రమాలు, వేడుకల్లో వందేమాతరం ఆలాపన చేయాలని భావిస్తే, తప్పకుండా తగిన ఆడియో సిస్టమ్ను సమకూర్చుకోవాలి. తద్వారా కార్యక్రమానికి హాజరైన అందరికీ వందేమాతరం చరణాలు సరిగ్గా, స్పష్టంగా వినిపిస్తాయి.

వందేమాతర గేయంలోని తొలి 6 చరణాలు అధికారికమైనవి. అవసరమైత్తే, ఈ గేయం ఆలాపనకు ముందు ఆ ఆరు చరణాలతో కూడిన కరపత్రాలను కార్యక్రమానికి హాజరైన వారికి పంపిణీ చేయొచ్చు. వాటిని చూస్తూ వారు సరిగ్గా వందేమాతర గేయాన్ని ఆలపించగలుగుతారు.అన్ని ప్రభుత్వ, పబ్లిక్ ఫంక్షన్లలో ఈ మార్గదర్శకాలను అమలు చేయాలి. అందరూ కలిసి తొలుత వందేమాతరం గేయాన్ని ఆలపించాలి.మంత్రులు హాజరయ్యే కార్యక్రమాలు, సభల్లో తప్పనిసరిగా వందేమాతర గేయ ఆలాపన చేయాల్సిన అవసరమేం లేదు. కానీ ఆ ప్రోగ్రాంకు వచ్చిన ప్రజానీకంతో కలిసి జాతీయ గేయాన్ని ఆలపించడం అభిలషణీయం. ఆడియో సిస్టమ్ ఉన్నా, లేకున్నా ఇలాంటి సందర్భాల్లో ఆలాపన చేయొచ్చు.

వందేమాతరాన్ని ఎలాంటి కార్యక్రమాల్లో ఆలపించాలి అనే వివరాలతో సమగ్ర జాబితాను ఇవ్వడం సాధ్యం కాదని కేంద్ర హోంశాఖ తెలిపింది. అయితే దేశభక్తితో, మాతృభూమిపై ప్రేమతో, మర్యాదపూర్వకంగా సముచిత పద్ధతిలో ఏ కార్యక్రమంలోనైనా వందేమాతరాన్ని ఆలపించొచ్చని, దానిపై అభ్యంతరం ఉండదని స్పష్టం చేసింది.అన్ని పాఠశాలలు ఉదయం వేళ వందేమాతరం ఆలాపనతోనే కార్యకలాపాలను ప్రారంభించాలని కేంద్ర హోంశాఖ తెలిపింది. విద్యార్థులు, ఉపాధ్యాయులంతా కలిసి వందేమాతరాన్ని ఆలపించాలని పేర్కొంది. ఇందుకోసం పాఠశాలల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని నిర్దేశించింది. విద్యార్థులకు జాతీయ గేయం, జాతీయ గీతం, జాతీయ పతాకంపై గౌరవాన్ని పెంచే కార్యక్రమాలను పాఠశాలలు నిర్వహించాలని కేంద్రం పిలుపునిచ్చింది.

ఉల్లంఘిస్తే మూడేళ్లు జైలు శిక్ష!

దేశ గౌరవానికి చిహ్నాలైన జాతీయ గీతం, గేయం ఆలాపన జరుగుతున్నప్పుడు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగించినా లేదా అగౌరవపరిచినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. కొత్త నిబంధనల ప్రకారం, ఇటువంటి చర్యలకు పాల్పడే వారికి గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. జాతీయ సమగ్రతను పెంపొందించేందుకు, మన జాతీయ గేయం, జాతీయ గీతాలకు తగిన గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

ఆల్టరేషన్స్ క్లాజ్తో కేంద్ర సర్కారుకు అధికారాలు

వందేమాతర గేయం 150 వసంతాల వేడుకలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వేళ జారీచేసిన ఈ మార్గదర్శకాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. గతంలోకి వెళితే, 1950 సంవత్సరం జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించింది. జాతీయ గీతం జనగణమన, జాతీయ గేయం వందేమాతరంలకు సమాన స్థాయిని ఇస్తున్నట్లు రాజ్యాంగ సభ ప్రకటించింది. ఆ రెండింటినీ సరిసమానంగా గౌరవించాలని నిర్దేశించింది. భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో ప్రజల్లో దేశభక్తిని రగల్చడంలో వందేమాతరం కీలక పాత్రను పోషించిందని రాజ్యాంగసభ కొనియాడింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ చేసిన తీర్మానంలో మార్పులు (ఆల్టరేషన్స్) అనే క్లాజ్ కూడా ఉంది. న్యాయపరమైన వ్యూహాత్మక రక్షణ చర్యలో భాగంగా ఆ క్లాజ్ను చేర్చారని అంటున్నారు. ఆల్టరేషన్స్ అనే క్లాజ్ వల్లే అధికారిక అవసరాల కోసం జనగణమనలో మార్పులు, చేర్పులు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లభించిందని చెబుతున్నారు. ఆ అధికారంతోనే ఇప్పుడు వందేమాతరం ఆలాపనపై కేంద్ర సర్కారు మార్గదర్శకాలను జారీ చేసిందని తెలుస్తోంది.

# పవన్ కల్యాణ్ ఫొటో ఉంటే మీకొచ్చిన బాధేంటి

పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు




హైదరాబాద్‌: ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటో ప్రదర్శిస్తే.. మీకొచ్చిన బాధేంటి.. అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పిటిషనర్ను ప్రశ్నించారు. దీంతో మీకేంటి సమస్య అంటూ.. ఆ పిటీషన్ ను కొట్టివేశారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటోలు ప్రదర్శించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ను సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టివేసింది. విజయవాడకు చెందిన విశ్రాంత ఉద్యోగి ఏము కొండలరావు ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉప ముఖ్యమంత్రి ఫోటో పెడితే మీకొచ్చిన బాధేంటని పిటిషనర్ను ప్రశ్నించిన.. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్ను కొట్టివేస్తున్నట్లు పేర్కొంది. ఉప ముఖ్యమంత్రి పదవికి రాజ్యాంగ హోదా లేదని, 12వేలకు పైగా సచివాలయాల్లో ప్రదర్శించడం ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పిటిషనర్ వాదించినా, ధర్మాసనం ఆ వాదనలను తిరస్కరించింది.విజయవాడకు చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి ఏము కొండలరావు వేసిన పిటిషన్పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మల్య బాగ్చి, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.. అంతకుముందు పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. రాజకీయ ప్రభావాన్ని చాటిచెప్పుకోవడానికి ప్రజాధనాన్ని ఉపయోగించకూడదని సుప్రీంకోర్టు చెప్పిందని.. అని వాదించారు. ఆ వాదనలను తిరస్కరిస్తూ ధర్మాసనం పిటిషన్ను కొట్టివేసింది.అయితే.. ఇదే విషయంపై కొండలరావు ముందుగా ఏపీ హైకోర్టులో పిల్ వేశారు. హైకోర్టు దాన్ని కొట్టేయడంతో ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా.. దీనిని ధర్మాసనం కొట్టివేసింది.

# అవిశ్వాస తీర్మానంలో లోపాలు

● సవరించి తిరిగి ప్రవేశ పెట్టాలనిలని ఓం బిర్లా ఆదేశం

● స్పీకర్‌పై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం

● తేదీలో పొరపాటు ఉందని గుర్తించిన స్పీకర్



న్యూఢిల్లీ లోక్సభ స్పీకర్ ఓంబిర్లాను పదవి నుంచి తొలగించాలంటూ విపక్ష ఎంపీలు సమర్పించిన అవిశ్వాస తీర్మాన నోటీసులో పలు లోపాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ లోపాలను కారణంగా నోటీసు తిరస్కరణకు గురికాకుండా సవరించాలని సెక్రటేరియట్కు ఓం బిర్లా ఆదేశించినట్లు సమాచారం. ఈ విషయాన్ని లోక్సభ వర్గాలు ఓ వార్త సంస్థకు తెలియజేశాయి.మంగళవారం మధ్యాహ్నం 118 మంది విపక్ష ఎంపీలు సంతకం చేసిన నోటీసును లోక్సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్కు సమర్పించారు. అయితే అదే రోజు విపక్షాలు తేదీలో పొరపాటు ఉందని గుర్తించి, ఆ నోటీసును వెనక్కి తీసుకుని సరిచేసిన కొత్త నోటీసు సమర్పించాయి. అయితే ఆ నోటీసులో నాలుగు చోట్ల తప్పు తేదీలు గుర్తించినట్లు లోక్సభ వర్గాలు తెలిపాయి. ఇవే అధికారికంగా నోటీసు తిరస్కరణకు కారణమయ్యే అవకాశముండేదని చెప్పాయి. అయినప్పటికీ ఓం బిర్లా, ఆ లోపాలను సవరించి నోటీసుపై చర్య తీసుకోవాలని సెక్రటేరియట్ను ఆదేశించినట్లు పేర్కొన్నాయి. సవరించిన నోటీసుల అందిన తర్వాత నిబంధనల ప్రకారం వాటిని పరిశీలిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ అంశం మార్చి 9న ప్రారంభమయ్యే బడ్జెట్ సెషన్ రెండో దశలో జాబితా చేయనున్నట్లు తెలిపారు.

# భారత్, పాక్ వార్‌ను నేనే ఆపా

● లేకుంటే సైనిక ఘర్షణ అణ్వస్త్ర యుద్ధంగా మారేది

● అప్పటికే 10 యుద్ధ విమానాలను కూల్చుకున్నారు: ట్రంప్

● మళ్లీ పాడిందే పాడిన డొనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్ : గతేడాది జరిగిన భారత్, పాక్ సైనిక ఘర్షణ అణ్వస్త్ర యుద్ధంగా మారి ఉండేదని, దాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. నిజంగానే భారత్, పాక్ సైనిక ఘర్షణ న్యూక్లియర్ వార్కు దారితీసేదని, వాళ్లు 10 యుద్ధ విమానాలనూ కూల్చుకున్నారని ఆయన తెలిపారు. సుంకాల హెచ్చరిక ద్వారా ఆ సైనిక ఘర్షణను ఆపానని ట్రంప్ వెల్లడించారు. తాను ఇప్పటిదాకా 8 యుద్ధాలను ఆపానని, వాటిలో 6 యుద్ధాలను సుంకాలతోనే ఆపానన్నారు. ఒకవేళ యుద్ధాన్ని ఆపకుంటే, సుంకాలను విధిస్తాను అని ఆయా దేశాలను హెచ్చరించినట్లు అమెరికా అధ్యక్షుడు తెలిపారు. సైనిక ఘర్షణతో ప్రజలు చనిపోవడాన్ని చూడాలని తాను భావించడం లేదని స్పష్టం చేశానన్నారు. తాజాగా అమెరికాకు చెందిన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు.

కోటి మంది ప్రాణాలను కాపాడాను : "ప్రెసిడెంట్ ట్రంప్ దాదాపు కోటి మంది ప్రజల ప్రాణాలను కాపాడారు అని పాకిస్థాన్ ప్రధానమంత్రి గతంలో చెప్పారు. బహుశా అణ్వస్త్ర యుద్ధానికి వాళ్లు సిద్ధమై ఉండొచ్చు. అందుకే పాక్ ప్రధాని అంతపెద్ద మాట అన్నారు. నేను ఆనాడు సుంకాల హెచ్చరిక చేసి ఉండకుంటే, ఆ సైనిక ఘర్షణ ఆగేదే కాదు" అని ట్రంప్ తెలిపారు.

ఇప్పటిదాకా 80కిపైగా సార్లు చెప్పుకున్న ట్రంప్ : భారత్, పాక్ సైనిక ఘర్షణను తానే ఆపానని 2025 సంవత్సరం మే 10 నుంచి ఇప్పటివరకు 80కిపైగా సార్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పుకున్నారు. ఆ క్రెడిట్ తనకే దక్కుతుందని ఆయన ప్రకటించుకున్నారు. 2025 మే 10న సోషల్ మీడియా వేదికగానూ దీనిపై ట్రంప్ ప్రకటన చేశారు. తన జోక్యం వల్ల భారత్, పాక్లు పూర్తి స్థాయిలో తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని వెల్లడించారు. అయితే ట్రంప్ ప్రకటనను భారత్ పదేపదే ఖండిస్తూ వచ్చింది. భారత్, పాక్ సైనిక ఘర్షణ వ్యవహారంలో మూడో పక్షం జోక్యం అనేదే లేదని తేల్చి చెప్పింది. పాక్ సైనిక ఉన్నతాధికారుల విన్నపం మేరకు కాల్పుల విరమణకు తాము అంగీకారం తెలిపామని భారత్ ప్రకటించింది.

2025 మే 7 నుంచి 10 వరకు సైనిక ఘర్షణ : జమ్మూకశ్మీరులోని పహల్గాంలో 2025 సంవత్సరం ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరిగింది. ఈ దాడిలో 26 మంది భారత పౌరులు చనిపోయారు. దీనికి ప్రతిగా ఆ ఏడాది మే 7న తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ను భారత సైన్యం మొదలుపెట్టింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే) పరిధిలోని ఉగ్రవాద స్థావరాలపై భారత త్రివిధ దళాలు భీకర దాడులు చేశాయి. ఈ దాడుల్లో పెద్దసంఖ్యలో ఉగ్రవాదులు హతమయ్యారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ జైషే మహమ్మద్ అధిపతి మసూద్ అజర్కు చెందిన 10 మంది కుటుంబ సభ్యులు కూడా చనిపోయారు. ఆ వెంటనే దాదాపు 60 భారత యుద్ధ విమానాలు, 40 పాక్ యుద్ధ విమానాలు గగనతలంలో తలపడ్డాయి. ఈక్రమంలో పదుల సంఖ్యలో పాక్ యుద్ధ విమానాలను భారత్ కూల్చేసింది.


మే 8, 9, 10 తేదీల్లో : మే 8, 9, 10 తేదీల్లో స్కాల్ప్–ఈజీ, బ్రహ్మోస్ క్షిపణులతో పాక్లోని గగనతల రక్షణ వ్యవస్థలు, రాడార్ కవరేజీ వ్యవస్థలు, వైమానిక స్థావరాలను భారత్ దెబ్బతీసింది. భారత్ బలమైన వరుస దాడులతో పాక్ గగనతల రక్షణ వ్యవస్థ బలహీనపడింది. పాక్లోని ప్రధాన రన్వేలు, వాటితో ముడిపడిన సహాయక వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. దీంతో భారత్ దాడులకు వెంటనే పాక్ వాయుసేన స్పందించే అవకాశం లేకుండా పోయింది. ఆకాశ్, బరాక్–8, ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థల ద్వారా పాక్ మిస్సైల్, డ్రోన్ దాడులను భారత్ బలంగా తిప్పికొట్టింది. అందుకే మే 10కల్లా పాక్పై భారత్ పూర్తిస్థాయిలో పైచేయిని సాధించింది. దీంతో కాల్పుల విరమణ కావాలి మహాప్రభో అంటూ భారత్తో చర్చలకు పాక్ వచ్చింది. మే 10న మధ్యాహ్నం నాటికి కాల్పుల విరమణపై భారత్, పాక్లు ఏకాభిప్రాయానికి వచ్చాయి.

# కెనడా స్కూల్‌లో కాల్పుల కలకలం

షూటర్‌తో సహా 10 మంది మృతి!

కెనడా : కెనడాలో కాల్పుల కలకలం రేపాయి. బ్రిటష్ కొలంబియాలో పాఠశాలలో ఓ దుండుగుడు జరిపిన కాల్పుల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 25 మంది గాయపడ్డారు. మృతుల్లో కాల్పులుకు తెగబడిన షూటర్ కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు.అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, ఈ ఘటన టుంబ్లెర్ రిడ్జ్ సెకండరీ పాఠశాలలో స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు జరిగింది. స్కూల్ లోపల ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు వెల్లడించారు. మరో వ్యక్తి ఆస్పత్రికి తరలిస్తుండా మరణించాడని తెలిపారు. స్కూల్ సమీపంలోని ఓ ఇంట్లో మరో రెండు మృతదేహాలు గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే వీరు కూడా స్కూల్లో జరిగిన కాల్పుల ఘటనతో ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక కాల్పులకు పాల్పడిన వ్యక్తి కూడా తనను తాను కాల్చుకుని మృతి చెందినట్లు పోలీసులు ధ్రువీకరించారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 10కి చేరింది.

25మందికి గాయాలు :ఈ ఘటనలో 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి మరింత విషమంగా ఉంది. దీంతో వారికి హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. మిగిలి వారికి స్థానిక వైద్య కేంద్రంలోనే చికిత్సను అందిస్తున్నారు.




## మకర వాహనంపై శ్రీ సోమస్కందమూర్తి సమేత కామాక్షి అమ్మవారు



తిరుపతి, : తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉదయం శ్రీ కపిలేశ్వరస్వామివారు సోమస్కందమూర్తిగా కామాక్షి అమ్మవారి సమేతంగా మకర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది.మకరం గంగాదేవికి నిత్యవాహనం. గంగ పరమశివుని శిరస్సుపై నివసిస్తోంది. గంగాదేవి వాహనమైన మకరం తపమాచరించి శివానుగ్రహాన్ని పొంది ఆ పరమశివునికి వాహనమైందని శైవాగమాలు తెలియజేస్తున్నాయి. మకరం జీవప్రకృతికి ఉదాహరణ. భగవంతుని ఆశ్రయించినంత వరకు జీవుడు నీటిలో మొసలిలా బలపరాక్రమంతో జీవించవచ్చు. అనంతరం ఉదయం 9 నుండి 10 గంటల వరకు అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షిదేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్ , టెంపుల్ ఇన్స్ పెక్టర్లు దామోదర్. రవికుమార్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి

## నూతన భవనాన్నిపరిశీలించిన టిటిడి జేఈవో



తిరుపతి, : తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవనాన్ని టిటిడి జేఈవో (వైద్యం & విద్య) డా. ఎ. శరత్ పరిశీలించారు. టిటిడి సాంకేతిక సలహాదారు ఆర్. కొండల రావుతో కలిసి నిర్మాణంలోని భవనాన్ని బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జేఈవో డా. శరత్ మాట్లాడుతూ, చిల్డ్రన్స్ ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్దిష్ట సమయాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా జరుగుతుండడంపై ఆయన సంబంధించిన అధికారులను ప్రశ్నించారు. టిటిడి ఇంజనీరింగ్ టెక్నికల్ అడ్వైజర్ సూచనల మేరకు పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు చుట్టూ పచ్చదనం, ఆసుపత్రి లోపల ధైవభక్తి, మనోధైర్యం నింపేలా దేవాతామూర్తుల ఫోటోలను, నిత్యం పర్యవేక్షించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి భవనానికి అవసరమైన ఎలక్ట్రికల్ తదితర మౌళిక సదుపాయాల పరికరాల ఎంపికలో మరింత నాణ్యమైన వస్తువులను ఉపయోగించాలని కోరారు. నూతన భవనానికి సంబంధించి జరుగుతున్న పనులపై ఆసుపత్రి ముందు శాఖల వ్హరీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఈ టి.వి. సత్యనారాయణ, ఆసుపత్రి డైరెక్టర్ డా. ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ఆర్ ఎంవో డాక్టర్ భరత్, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం తదితర అధికారులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల కేసుల్లో కఠిన శిక్షలు

### ఎన్‌డీపీఎస్ చట్టం కింద 157 మందికి శిక్షలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం, ఈగిల్ విభాగం మరియు సంబంధిత సంస్థల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా నమోదైన కేసుల్లో నిందితులకు కోర్టులు శిక్షలు విధిస్తున్నాయి. మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా దర్యాప్తు, సాక్ష్యాల సేకరణ మరియు కోర్టుల్లో సమర్థ వాదనల ద్వారా శిక్షలు సాధ్యమయ్యాయని అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 11, 2026న అనకాపల్లి జిల్లాలోని చీకటిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ అదనపు జిల్లా కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసును సమర్థంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. జనవరి 1, 2025 నుంచి ఫిబ్రవరి 6, 2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌డీపీఎస్ చట్టం కింద వివిధ కోర్టుల్లో మొత్తం 72 కేసుల్లో 157 మంది నిందితులకు శిక్షలు విధించబడ్డాయి. ఇందులో కొందరికి 20 సంవత్సరాల వరకు కారాగార శిక్ష, మరికొందరికి 10 నుంచి 15 సంవత్సరాలు, 5 నుంచి 10 సంవత్సరాలు, 3 నుంచి 5 సంవత్సరాలు, 1 నుంచి 3 సంవత్సరాల వరకు శిక్షలు విధించబడినట్లు అధికారులు తెలిపారు. కొందరికి జరిమానాలు కూడా విధించబడ్డాయి. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఎక్కువగా కేసులు నమోదైనట్లు వెల్లడించారు. ఈ విజయాల్లో ఈగిల్ విభాగం, పోలీసు శాఖ మరియు అభియోగ విభాగాల మధ్య సమర్థ సమన్వయం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పద్ధతులు మారుతున్న నేపథ్యంలో పోలీసు సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక దర్యాప్తు పద్ధతులు, సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాల సేకరణలో నైపుణ్యం పెంపు ద్వారా కేసుల్లో శిక్షలు సాధిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ మరియు ఉన్నతాధికారులు సంబంధిత అధికారులను అభినందిస్తూ, మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం ఉంటే ఈగిల్ విభాగానికి తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

## ఏపీ పర్యాటక సంస్థ స్వర్ణోత్సవ వేడుకలు

### లోగో డిజైన్ పోటీలకు ఆహ్వానం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ స్థాపించబడి 50 సంవత్సరాలు పూర్తవుతున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 18వ తేదీ నుండి గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా ప్రారంభం కానున్నాయని పర్యాటక శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.ఎల్. పద్మావతి తెలిపారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల కోసం ప్రత్యేకంగా రూపొందించనున్న లోగో డిజైన్ పోటీలకు ప్రతిభావంతులైన రూపకర్తల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక వైభవాన్ని ప్రతిబింబించేలా, సంస్థ 50 ఏళ్ల ప్రస్థానాన్ని చాటిచెప్పేలా లోగో రూపకల్పన చేయాలని సూచించారు. నిపుణుల కమిటీ ద్వారా ఉత్తమ లోగోను ఎంపిక చేసి, విజేతకు రూ.20,000 నగదు పారితోషికంతో పాటు అధికారిక సత్కారం అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన కళాకారులు, డిజైనర్లు, విద్యార్థులు తమ లోగో డిజైన్లను ఫిబ్రవరి 14వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు jayahob-harathiyam@gmail.com మెయిల్ చిరునామాలకు పంపవలసిందిగా కోరారు. స్వర్ణోత్సవ వేడుకలను రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో ప్రతి నెల ఒక వేదిక చొప్పున ఏడాది పొడవునా వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ లోగో డిజైన్ పోటీలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మావతి పిలుపునిచ్చారు.

# త్వరలో ఢిల్లీలో బీసీ గర్జన

● ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రధాని మోడీ ● 10 లక్షలకు పైగా హాజరయ్యే అవకాశం ● హక్కులు, ఆత్మగౌరవం కోసం ఉద్యమం ● చట్ట సభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రధాని నరేంద్ర మోడీ తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం, తెలంగాణ బీసీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ అధ్యక్షతనఏపీ భవన్ వేదికగా గురజాడ కాన్ఫరెన్స్ హాల్లో బీసీల మేధో మదన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ఐదుగురు రాజ్యసభ సభ్యులు బిజెపి ఎంపీలు ఆర్ కృష్ణయ్య, పాకా సత్యనారాయణ , తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కర్నూల్ పార్లమెంట సభ్యులు నాగరాజు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు అప్పలనాయుడు సదస్సు కు హాజరైనారు ఈ సందర్భంగా బీసీల మేధో మదన సదస్సును ఉద్దేశించిముఖ్య అతిథి బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరిగింది ఓబిసి డిమాండ్ సాధనకు దేశవ్యాప్తంగా ఉద్యమించాలని ప్రతి ఒక్క ఓబీసీ సోదరుడు తన ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం జాతి కోసం ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వం నేడు ఓబీసీల మీద దృష్టి సారించిందని ప్రధాని నరేంద్ర మోడీ ఓ బీసీల పక్షపాతని మోడీతోనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నేడు ఉద్యమం పతాక స్థాయికి చేరిందని ఈ దశలో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు వచ్చే ఏప్రిల్ లో 10 లక్షల మందితో ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా బీసీలకు గర్జన నిర్వహించబోతున్నామని దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలందరినీ గర్జనలో భాగస్వామ్యం చేస్తామని తెలియజేస్తున్నాం ఓబీసీ డిమాండ్ల గురించి మాట్లాడుతూ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రకారం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. అని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.

బిజెపి రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ మాట్లాడుతూకేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వారిగా లెక్కలు సేకరించాలి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నుంచి బీసీలకు మినహాయింపు ఇవ్వాలని కోరారు కుల గణన జరగనున్న నేపథ్యంలో కులాలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా కర్నూల్ పార్లమెంట్ సభ్యులు నాగరాజు మాట్లాడుతూభారత దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓ బీసీలకు రాజ్యాంగపరమైన హక్కులు నేటికీ అందని ద్రాక్ష లాగా ఉండటం దురదృష్టకరం గతంతో పోలిస్తే గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిర్విరామంగా జరుగుతున్న ఓబీసీల ఉద్యమ ఫలితంగా నేడు అన్ని పార్టీలు ఓబీసీలను అక్కను చేర్చుకునే పరిస్థితి చూస్తున్నాం దీనికి ప్రధాన కారణం ఆర్ కృష్ణ అన్న గత ఐదు దశాబ్దాలుగా నిరంతరం అలుపెరకోకుండా చేస్తున్నా బీసీ ఉద్యమనని గర్వంగా చెబుతున్నా అన్ని పార్టీలలో ఉన్న బీసీ పార్లమెంటు సభ్యులు రాష్ట్రాలలో ఉన్న అసెంబ్లీ సభ్యులు పార్టీలు కతీతంగా పార్లమెంటులో బీసీ బిల్లు మద్దతు తెలపాలని కోరుతున్నాం. అన్నారు.ఈ సందర్భంగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు అప్పలనాయుడు మాట్లాడుతూ బీసీలకు రాజకీయపరమైన స్వతంత్రం కేవలం పార్లమెంట్లో బీసీ బిల్లు సాధించడం ద్వారానే వస్తుందని తెలియజేస్తున్నా

న్యాయపరమైన ఓబిసి డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉండాలని గౌరవ ప్రధాని బీసీ బిడ్డ అయినందుకు వరుసగా మూడోసారి ప్రధాని అయినందుకు ప్రతి బీసీ బిడ్డ సంతోషించాలి ప్రధాని నరేంద్ర మోడీ గారిని ఆదర్శంగా తీసుకొని మన హక్కుల కోసం ముందుకు కదలాలని తెలియజేస్తున్నాను ఓ బీసీలకు న్యాయం నూటికి నూరు శాతం మోడీతోనే సాధ్యమవుతుందని తెలియజేస్తున్నాను నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని యువత పెద్ద ఎత్తున బీసీ బిల్లు కోసం పోరాటం చేయాలని తెలియజేశారు బీసీల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణన్నను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సభ సమన్వయకర్త డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతున్న నేపథ్యంలో చట్టసభలలో బీసీలకు సరైన న్యాయం జరగాలంటే పార్లమెంట్లో బీసీ బిల్లు ఆమోదం పొందాలని త్వరితగతిన దేశవ్యాప్తంగా కులగల జరగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పితాని ప్రసాదం,బొమ్మన కోటేశ్వరరావు ,యార్లగడ్డ సందీప్పో, గి రమణ, ప్రవీణ్ ముదిరాజ్ విశాల్ గౌడ్రీ, తం, కుమార్ రాజా, కే ఉమా ,రాజశేఖర్, హేమంత్ గౌడ్ తో పాటు పలువురు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# దోమలు పట్టుకోవడం ఎలా?

● ఇన్సెక్ట్ కలెక్టర్లకు ప్రాక్టికల్ ట్రైనింగ్ ● 15 ఏళ్ల తరువాత పున : శిక్షణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కీటకాల (దోమలు) సేకరణ ఉద్యోగుల్లో (ఇన్సెక్ట్ కలెక్టర్లు) నైపుణ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దోమల సంతతిని ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు మెళుకవలను వివరిస్తున్నారు. మలేరియా వచ్చేందుకు కారణమయ్యే ఎనాఫిలిస్ దోమ, డెంగీ/ చికెన్ గునియా కారణమైన ఎడిస్, ఫైలేరియా/మెదడు వాపు వచ్చేందుకు కారణమయ్యే క్యూలెక్స్ దోమల లార్వా దశను, పెద్ద దోమలను గుర్తించడంపై శిక్షణ కార్యక్రమంలో ప్రధానంగా వివరిస్తున్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా 2011 సంవత్సరం తరువాత గడిచిన రెండు రోజులుగా ప్రాక్టికల్స్ కోసం ఈ శిక్షణ కార్యక్రమాలు మంగళగిరిలో జరుగతున్నాయి. ఇందులో భాగంగా మలేరియా కేసులు ఎక్కువగా ఉండే ఎన్టీఆర్ జిల్లా విజయవాడ శివారులోని జక్కంపూడి , ఇతర చోట్ల ఉండే కీటకాల రకాలు, వాటి ఉనికి, కదలికలు, వృద్ధి, గుర్తింపు అంశాలపై ఇన్సెక్ట్ కలెక్టరు బుధవారం తెల్లవారుజామున శిక్షణ పొందారు. వైద్య ఆరోగ్య శాఖలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగుల విధుల నిర్వహణకు తగ్గట్లు వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు మంత్రి సత్యకుమార్ యాదవ్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు ఈ విషయంలో రాజీ ధోరణి అవలంబించవద్దని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే 2011 తర్వాత ఇన్సెక్ట్ కలెక్టర్లకు శిక్షణకు అధికారులు చర్యలు చేపట్టారు.

**మస్కిటో కలెక్షన్ ట్యూబ్ ద్వారా పట్టివేత**

దోమలు పట్టుకోవడం ఎలా? అవి ఏ సంతతికి చెందినవి, వాటివల్ల వచ్చే సమస్యలపై ఉద్యోగులకు శిక్షణలో సీనియర్లు అవగాహన కలిస్తున్నారు. సాధారణంగా పట్టుకుంటే దోమలు ప్రాణాలు విడుస్తాయి. కానీ 'మస్కిటో కలెక్షన్ ట్యూబ్ ద్వారా దోమలు పట్టుకుంటారు. గోడలు, మూలాలు, మరుగుదొడ్లు, ఇతర ప్రదేశాలపై విశ్రాంతి దశ (ముఖ్యంగా రాత్రి సమయాల్లో) ఉన్నప్పుడు టార్చ్ లైట్ సాయంతో 'మస్కిటో కలెక్షన్ ట్యూబ్ను నోట్లో పెట్టుకుని పీల్చుతారు. అప్పుడు దోమలు ట్యూబ్లోనికి వెళ్లి తెరగా ఉన్నచోట ఆగిపోతాయి. వాటిని ప్రత్యేకంగా పరీక్షించి, పట్టుబడిన దోమలు ఏ రకం, వాటివల్ల ఎటువంటి జ్వరాలు వస్తాయన్న దానిపై అవగాహనకు వస్తారు.అలాగే వాటి నిరోధానికి చర్యలు తీసుకుంటారు నీటి గురించి శిక్షణలో సమగ్రంగా వివరిస్తున్నారు.

**సత్వరం చర్యలు తీసుకునేలా..!**

దోమల వల్ల వచ్చే సమస్యలను గుర్తించి, స్థానిక జిల్లా మలేరియా, ఇతర అధికారులకు తెలియచేసి, నిరోధ చర్యలు తీసుకునే విధంగా వీరు వ్యవహరిస్తారు. సమాచారాన్ని అనుసరించి, సదరు అధికారులు యాంటీ లార్వా ఆపరేషన్, ఇండోర్ స్పేస్, ఇండోర్ రెసిడ్యుల్ స్ప్రే, ఫాగింగ్ వంటి చర్యలు తీసుకుంటారు. ఇన్సెక్ట్ కలెక్టరు తమ జోన్ పరిధిలో 'హాటుస్పాట్'గా గుర్తించిన చోట్ల కీటకాల విస్తృతిని అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, అదనపు సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వరి తెలిపారు. రాబోయే రోజుల్లో గడిచిన రెండు, మూడు సంవత్సరాల్లో ఎక్కువగా కేసులు వచ్చిన సదరు ప్రాంతాల గుర్తించి ముందుగానే 'అవేర్' (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైజరీ ఫర్ రిసిలియెంట్ ఎకోసిస్టమ్) ద్వారా అలర్ట్ జిల్లా అధికారులకు వస్తుంది. దీనివల్ల ప్రాథమిక దశలోని అవసరమే చర్యలు తీసుకున్నందుకు వీలు ఏర్పడుతుంది. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లలో కొందరు ఇన్సెక్ట్ కలెక్టర్లుగా కూడా కొన్నిచోట్ల వ్యవహరిస్తున్నారు, ఇన్సెక్ట్ కలెక్టర్ల కొరత ఉన్నచోట్ల వీరి సేవలు వినియోగిస్తున్నారు. దోమల వృద్ధి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు బాగా ఉపయోగపడనున్నాయి.

### వైసీపీ నేతల ఒత్తిడికి తలొగ్గి

# దొంగలకు కొమ్ముకాసిన పోలీసులు


● ఉద్యోగం పేరుతో మోసం.. తమ కుమార్తెను బంధించి వేధింపులు ● భూ రికార్డుల గందరగోళం.. ఎకరాల భూమిని అడుగులుగా మార్చేశారు ● అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు ● టీడీపీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కావలి ప్రతిభాభారతి, ఏపీ కల్చరల్ కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన పూర్ణచంద్రరావు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. అక్టోబర్ 20, 2021న తమ ఇంట్లో దొంగలు పడి 818 గ్రాముల బంగారం, 15.5 కేజీల వెండి, రూ. 50,000 నగదు దోచుకెళ్లారు. కేసు తీవ్రత తగ్గించేందుకు ఎఫ్.ఐ.ఆర్ లో తక్కువ మొత్తమే రాస్తామని, కానీ మొత్తం రికవరీ చేస్తామని అప్పటి సీఐ మభ్యపెట్టారు. ముగ్గురు దొంగలను పట్టుకుని వారి ద్వారా సత్తెనపల్లిలోని జ్యువెలరీ షాపుల నుండి సొత్తు రికవరీ చేసినప్పటికీ.. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి 500 గ్రాముల బంగారం 30 కేజీల వెండిని పోలీసులు తిరిగి ముద్దాయిలకే అప్పగించారు. గత ప్రభుత్వంలోని ముఖ్య నాయకుల అనుచరులు, పి.ఏ.ల ఫోన్ కాల్స్ వల్ల కేసు ముందుకు సాగకుండా అడ్డుకున్నారు. పలువురు అధికారులు బదిలీ కావడంతో తనకు అన్యాయం జరిగింది. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు టీడీపీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కావలి ప్రతిభా భారతి, ఏపీ కల్చరల్ కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్విలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కురకాల గ్రామానికి చెందిన లక్ష్మీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 30 ఏళ్లుగా తిరుమల కొండపై పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తూ తమ కుమార్తెను చదివించాను. డిగ్రీ పూర్తి చేసి ఉన్నత ఉద్యోగం కోసం కోచింగ్ తీసుకుంటున్న పెద్ద కుమార్తెను.. ఉద్యోగం ఇప్పిస్తామని, వివాహం జరిపిస్తామని నమ్మించి కొందరు వ్యక్తులు తీసుకువెళ్లారు. గత రెండు మూడేళ్లుగా తమ కుమార్తెను వారి వద్దే ఉంచుకుని, ఆమెతో అబద్ధాలు చెప్పిస్తూ తనపైనే నిందలు వేసేలా ఒత్తిడి తెస్తున్నారు. ఆమెను భౌతికంగా హింసిస్తూ, ఒక వస్తువులా వాడుకుంటూ భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్నారు. న్యాయం కోసం అన్ని కార్యాలయాలు తిరిగినప్పటికీ ఇప్పటి వరకు న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఒమ్మివరం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 397లో గల 3 ఎకరాల 12 సెంట్ల భూమిని రికార్డుల్లో ఎకరాలకు బదులుగా అడుగులలో నమోదు చేశారు. దీనివల్ల భూమి విస్తీర్ణం లెక్కల్లో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తోంది. సదరు భూమిని తన సోదరుడు కొమ్మలపాటి వెంకటేశ్వరరావు కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ పత్రాలు ఆయన పేరు మీద ఉన్నప్పటికీ, పాస్ పుస్తకాల జారీలో రికార్డుల నిర్వహణలో గందరగోళం నెలకొంది. ఈ భూమి ఉమ్మడిగా ఉన్నప్పటికీ, రికార్డుల్లో కేవలం అడుగుల లెక్కన ఎక్కించడం వల్ల భవిష్యత్తులో క్రయవిక్రయాలకు లేదా బ్యాంకు రుణాలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.సత్యసాయి జిల్లా రొద్దం మండలం తురకపట్నం గ్రామానికి చెందిన వెంకటేశులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పెనుకొండ పంచాయతీ రాజ్ విభాగంలో రోడ్డు రోలర్ క్లీనర్‌గా పనిచేస్తున్నాను. తనకు ఒకే కుమార్తె తన వృద్ధాప్యంలో తనను తన భార్యను సక్రమంగా చూసుకుంటుందని నమ్మి, తన పిత్రార్జిత ఆస్తులైన పొలము, పెనుకొండ ఆల్విన్ కాలనీలో ఉన్న ఇంటిని తన కుమార్తె పేరున దాన విక్రయ పత్రం ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాను. అయితే ఆస్తులు చేతికి వచ్చిన వెంటనే తన కుమార్తె, అల్లుడు తనను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, కనీస అవసరాలు తీర్చకుండా చిత్రహింసలకు గురిచేస్తున్నారు. చంపడానికి కూడా ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా పోలీస్ అధికారులకు, కోర్టులో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఎలాంటి న్యాయం జరగలేదు. తాను బ్రతికి ఉండగానే చనిపోయినట్లుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు తప్పుడు సమాచారం ఇచ్చి ఆస్తులను అన్యాక్రాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని దాన పత్రాలను రద్దు చేయవలసిందిగా కోరారు.ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం కాగుపాడు గ్రామానికి చెందిన కడియాల రవిశంకర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో మాజీ సర్పంచ్ కడియాల సుధేష్ణ హయాంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపిన పంచాయతీ అధికారులు, అధికార దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించారు. ఈ మేరకు అప్పటి సర్పంచ్, కార్యదర్శుల నుండి మొత్తం రూ. 15,54,244/- వసూలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ఆదేశించిన రూ. 15,54,244/- ల మొత్తాన్ని ఇంతవరకు సర్పంచ్ గానీ, అప్పటి కార్యదర్శులు గానీ ప్రభుత్వ ఖజానాకు జమ చేయలేదు. ప్రభుత్వానికి కట్టాల్సిన సొమ్ము చెల్లించకుండా, పై అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ హైకోర్టులో చెక్ పవర్ కోసం రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా పంచాయతీ అధికారి (ఖూా)రికవరీ ప్రక్రియను పూర్తి చేయకుండానే, సర్పంచ్ కి తిరిగి చెక్ పవర్ కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తక్షణమే రికవరీ మొత్తాన్ని వసూలు చేయాలని కోరాడు.వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# నేడు భారత్ బంద్

● కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల నిర్ణయం ● బ్యాంకులు, స్కూల్స్, కాలేజీలుపై ప్రభావం ● 30కోట్ల మంది పాల్గొనే ఛాన్స్ ఉందంటున్న సంఘాలు



న్యూఢిల్లీ : కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ తీసుకుంటున్న విధానాలకు నిరసిస్తూ రైతు సంఘాలతో పాటు అనేక కార్మిక సంఘాలు గురువారం (ఫిబ్రవరి 12) భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు జరిగే దేశవ్యాప్త సమ్మెలో 30 కోట్ల మంది కార్మికులు పాల్గొంటారని అంచనా. ఈ భారత్ బంద్ వల్ల బ్యాంకులు, పాఠశాలలు, కళాశాలలు, రవాణా సేవలు ప్రభావితం అయ్యే ఛాన్స్ ఉంది.

**బంద్‌కు పిలుపునిచ్చిన కార్మిక సంఘాలు :** భారత్ బంద్‌కు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ , ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ , ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ , హింద్ మజ్దూర్ సభ , అనేక ఇతర ప్రధాన కార్మిక సంఘాలు సంయుక్తంగా పిలుపునిచ్చాయి. భారత్-అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా , ఇతర రైతు సంఘాలు కూడా బంద్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ ట్రేడ్ డీల్ ప్రకారం అమెరికా ఉత్పత్తులు చౌకగా భారత్ మార్కెట్లలోకి వస్తాయని, దీంతో మనదేశంలోని అన్నదాతలు తీవ్రంగా నష్టపోతారని రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అలాగే వామపక్ష పార్టీలు, తమిళనాడుకు చెందిన వీసీకే (విదుతలై చిరుతైగల్ కట్చి), డీఎంకే వంటి రాజకీయ పార్టీలు కూడా భారత్ బంద్‌కు సంఘీభావం ప్రకటించాయి. ఈ బంద్‌లో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరాయి.

**కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా బంద్ :** సమ్మె కేవలం భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం గురించి మాత్రమే కాదని, కేంద్ర ప్రభుత్వ విధానాల గురించి కూడా అని యూనియన్ నాయకులు తెలిపారు. నాలుగు కొత్త కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని, అవి కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్నాయని ఆరోపించారు. విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఎంజీనరేగా స్కీమ్‌ను పునరుద్ధరించాలని కోరుతున్నారు. ప్రైవేటీకరణను ఆపాలని, కార్పొరేట్ అనుకూల సంస్కరణలను తీసుకురావొచ్చని డిమాండ్ చేస్తున్నారు.

**బంద్ ప్రభావం ఎంత? :** భారత్ బంద్ నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో బస్సులు, ఆటోలు, ట్రక్కులు సహా ప్రజా రవాణా సేవలు పూర్తిగా నిలిచిపోయే అవకాశం ఉంది. దుకాణాలు, మార్కెట్లు, వాణిజ్య కేంద్రాలు, స్కూల్స్, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడే ఛాన్స్ ఉంది. అయితే ఆస్పత్రులు, అంబులెన్స్‌లు వంటి అత్యవసర సేవలకు ఎటువంటి అంతరాయం ఉండకపోవచ్చు. అలాగే ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ , ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ([illegible]), బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వంటి యూనియన్లు కూడా భారత్ బంద్‌కు మద్దతు ప్రకటించాయి. అందువల్ల నగదు లావాదేవీలు, చెక్ క్లియరింగ్ వంటి కీలక సేవలు ఆలస్యం కావచ్చు. అయితే ఆర్‌బీఐ అధికారికంగా ఫిబ్రవరి 12 (గురువారం) బ్యాంకులకు ఎటువంటి సెలవు ప్రకటించలేదు. బంద్ ప్రభావంతో బ్యాంకింగ్ సేవలు కొంత మేర ప్రభావితం అయ్యే అవకాశం ఉంది.కేరళ, ఒడిశా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో భారత్ బంద్ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ప్రజలందరూ సమ్మెలో పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలని ఒడిశాలోని వామపక్ష పార్టీలు కోరాయి. కార్మికులు, రైతులు, ప్రజలు ఈ బంద్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. భువనేశ్వర్‌లో ఉమ్మడి విలేకరుల సమావేశం నిర్వహించి ఈ మేరకు వామపక్ష నేతలు వ్యాఖ్యానించారు.

**మహిళ భద్రత విషయంలో బీజేపీ విఫలం : వామపక్షాలు**

ఒడిశాలోని బీజేపీ సర్కార్ మహిళలకు నైట్ డ్యూటీలు వేస్తుందని, కానీ వారికి భద్రత కల్పించడంలో విఫలమైందని వామపక్ష పార్టీలు ఆరోపించాయి. ధాన్యం సేకరణ విషయంలోనూ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని విమర్శించాయి. ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షల్లో విస్తృతంగా అవినీతి జరుగుతోందని పేర్కొన్నాయి. మోటారు వాహన సవరణ చట్టంతో ప్రజలను వేధిస్తోందని మండిపడ్డాయి. ఒడిశాలో శాంతిభద్రతలు దెబ్బతింటున్నాయని, నేరస్థులు రాజకీయ నాయకుల రక్షణలో ఉన్నారని విమర్శించాయి. "ఒడిశాలో దళితులు, గిరిజనులు, మహిళలపై దౌర్జన్యాలు పెరిగిపోయాయి. ప్రభుత్వం ఒడిశా ఖనిజ వనరులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోంది. లక్షలాది మంది గిరిజనులు, దళితులు మరియు రైతులను నిర్వాసితులను చేస్తోంది. ఈ సమస్యలను లేవనెత్తడానికి అందరూ వీధుల్లోకి రావాలి." అని సీపీఐ నాయకుడు జనార్దన్ పాటి తెలిపారు.



# శరవేగంగా ... చైనా

# 'స్పేస్ క్యారియర్'



**మనం హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో మాత్రమే చూసిన భారీ అంతరిక్ష యుద్ధనౌకలు.. ఇప్పుడు నిజం కాబోతున్నాయా? భూమిపై ఆధిపత్యం కోసం కొట్టుకుంటున్న అగ్రరాజ్యాల పోరు, ఇప్పుడు నింగికి చేరిందా? అంటే చైనా తాజాగా విడుదల చేసిన విజువల్స్ అవుననే చెబుతున్నాయి. నంతియాన్ మెన్.. అనే పేరుతో చైనా చేపట్టిన ఒక రహస్య ప్రాజెక్ట్ ఇప్పుడు ప్రపంచ దేశాల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. గాలిలో తేలియాడే ఒక భారీ కోట.. సముద్రపు నౌకల కంటే పది రెట్లు పెద్దదైన యుద్ధ విమానం.. కంటికి కనిపించని వేగంతో దూసుకెళ్లే క్షిపణులు! ఇవన్నీ కలిపి చైనా సృష్టిస్తున్న ఆ మాయాజాలం ఏంటి? మరిన్ని వివరాలలోకి వెళితే...**

**ప్రపంచ దేశాలకు హెచ్చరిక అంటున్న కొన్ని దేశాలు**

**డ్రాగాన్ దేశం మైండ్ గేమ్ అడుతోందన్న మరి కొందరు**

ప్రపంచ దేశాల మధ్య ఆధిపత్య పోరు ఇప్పుడు భూమిని దాటి అంతరిక్షానికి చేరుకుంది. నిన్నటి వరకు అమెరికా, రష్యాల మధ్య సాగిన స్పేస్ రేస్‌లోకి ఇప్పుడు చైనా ఒక భయం కలిగించే ఆయుధంతో ఎంట్రీ ఇచ్చింది. అదే నంతియాన్ మెన్. తెలుగులో దీని అర్థం దక్షిణ స్వర్గ ద్వారం. ఈ ప్రాజెక్టులో భాగంగా చైనా రూపొందిస్తున్న ఈ స్పేస్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఇప్పుడు గ్లోబల్ డిఫెన్స్ రంగంలో హాట్ టాపిక్‌గా మారింది. ఇది కేవలం ఒక యుద్ధనౌక మాత్రమే కాదు, అంతరిక్షం నుండే ప్రపంచాన్ని శాసించగల ఒక ఫ్లయింగ్ కోట.

**ఆకాశ యుద్ధానికి సిద్ధం అయిన 'లువాఌియావో**

కేవలం సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో మాత్రమే కనిపించే అద్భుత దృశ్యాలను ఇప్పుడు చైనా వాస్తవ రూపంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఆకాశంలోనే ఉండి యుద్ధం చేయగల నంతియాన్ మెన్ అనే ఒక భారీ విమాన వాహక నౌకను చైనా రూపకల్పన చేస్తోంది. దీనికి లువానియావో అని పేరు పెట్టారు. ఇటీవల చైనా ప్రభుత్వ వార్తా సంస్థ  సిసిటివి .. దీనికి సంబంధించిన ఫోటోరియలిస్టిక్ దృశ్యాలను విడుదల చేయడంతో ప్రపంచవ్యాప్తంగా చర్చ మొదలైంది.

**చైనాఌవాఌయుసేనకు మించిపోయి**

చైనా ప్రభుత్వ రంగ సంస్థ ఏవియేషన్ ఇండస్ట్రీ కార్పొరేషన్ ఆఫ్ చైనా 2017లో మొదటిసారిగా ఈ ప్రాజెక్టు ఆలోచనను బయటపెట్టింది. అప్పటి నుండి అంచలంచెలుగా నమూనాలను ప్రదర్శిస్తూ వచ్చిన బీజింగ్, తాజాగా చైనా స్టేట్ మీడియా ద్వారా విడుదల చేసిన వీడియోలతో ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ఇది కేవలం వాయుసేన కోసం మాత్రమే కాదు, ఎయిర్-స్పేస్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ సిస్టమ్ కోసం చైనా వేస్తున్న భారీ అడుగుగా అంచనా వేస్తున్నారు.

**చైనాఌవిడుదల చేసిన వివరాఌ ప్రకారం**

ఈ నౌక పరిమాణం వింటేనే కళ్లు బైర్లు కమ్ముతాయి. ఈ భారీ విమానం పొడవు 242 మీటర్లు కాగా, రెక్కల వెడల్పు ఏకంగా 684 మీటర్లు. సుమారు 1,20,000 టన్నుల బరువుండే ఈ నౌక, సముద్రంపై ప్రయాణించే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ల కన్నా బరువైంది.

**హాలీవుడ్ఌఫెక్ట్..**

గగనతలంలో చైనా యుద్ధనౌకలుఈ నౌక నుండి క్సువాన్ ను అనే మానవరహిత అంతరిక్ష ఫైటర్ జెట్లను ప్రయోగించవచ్చు. అలాగే భూమిపై ఉన్న లక్ష్యాలను, అంతరిక్షంలోని శత్రువులను ధ్వంసం చేసే హైపర్‌సోనిక్ క్షిపణులు దీని సొంతం. భూమిపై ఏ మూలన ఉన్న లక్ష్యాన్నైనా క్షణాల్లో ధ్వంసం చేయగల హైపర్‌సోనిక్ క్షిపణులు, లేజర్ గన్‌లతో ఇది నిండి ఉంటుంది.

**ప్రపంచాఌిపత్యం కోసం**

చైనా వేస్తున్న అడుగులు ఇప్పుడు భూమిని దాటి అంతరిక్షానికి చేరాయి. హాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమాలను తలపించేలా, గగనతలంలో తేలియాడే భారీ






యుద్ధనౌక లువానియావో విజువల్స్‌ను చైనా విడుదల చేయడంతో రక్షణ రంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అయితే ఈ నంతియాన్ మెన్ ప్రాజెక్ట్ నిజంగా సాధ్యమేనా? లేక శత్రువుల మెదళ్లతో చైనా ఆడుతున్న మైండ్ గేమా?

ప్రపంచ రక్షణ వర్గాల్లో ఆందోళనచైనా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరపైకి తెచ్చిన నంతియాన్ మెన్ ప్రాజెక్ట్.. అందులోని లువానియావో అంతరిక్ష యుద్ధనౌక ఇప్పుడు ప్రపంచ దేశాల రక్షణ వర్గాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. సైన్స్ ఫిక్షన్ సినిమాల్లోని గ్రాఫిక్స్‌ను తలపిస్తున్న ఈ భారీ నౌక విజువల్స్ చూస్తుంటే.. యుద్ధ తంత్రం భూమిని దాటి నింగికి చేరిందని స్పష్టమవుతోంది. అయితే ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న అసలు నిజానిజాలపై ఇప్పుడు అంతర్జాతీయ విశ్లేషకులు భిన్న వాదనలు వినిపిస్తున్నారు.


**భౌతిక శాస్త్ర పరిమితులపై సవాఌ్లు**

చైనా స్టేట్ మీడియాసిసిటివి విడుదల చేసిన వివరాల ప్రకారం.. లువానియావో పొడవు 242 మీటర్లు, వెడల్పు 684 మీటర్లు, బరువు ఏకంగా 1.2 లక్షల టన్నులు. ప్రస్తుతం సముద్రంపై ఉన్న అతిపెద్ద ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ల కంటే ఇది పది రెట్లు పెద్దది. అయితే భౌతిక శాస్త్ర నియమాల ప్రకారం ఇంత భారీ నిర్మాణాన్ని భూమి అంచున నిలపడం ప్రస్తుతానికి అసాధ్యం అని నిపుణులు తేల్చి చెబుతున్నారు. శాస్త్రీయ ఊహలకీ పరిమితమైన ఖర్చులులక్ష టన్నుల బరువును గాలిలో నిలపడానికి కావాల్సిన శక్తివంతమైన ఇంజన్లు గానీ, అందుకు అవసర మైన న్యూక్లియర్ ఫ్యూజన్ రియాక్టర్లు గానీ ఇంకా ప్రయోగశాలలకే పరిమితమయ్యాయని అంటున్నారు. ఇటువంటి ఒక నౌకను నిర్మించేందుకు అయ్యే ఖర్చు ఒక దేశ ఆర్థిక వ్యవస్థనే కుప్పకూల్చగలదని అభిప్రాయపడుతున్నారు. అందుకే ఇది ప్రస్తుతానికి చైనా శాస్త్రవేత్తల ఊహ మాత్రమే అని మెజారిటీ నిపుణులు భావిస్తున్నారు.

చైనా హడావుడి వెనుక ఉన్న పురాతన వ్యూహంచైనా చేస్తున్న ఈ హడా వుడి వెనుక 1980ల నాటి అమెరికా వ్యూహం దాగి ఉందనే బలమైన వాదన కూడా వినిపిస్తోంది. అప్పట్లో అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ స్ట్రాటజిక్ డిఫెన్స్ ఇనిషియేటివ్ అంటే.. స్టార్ వార్స్ అనే పథకాన్ని ప్రకటించారు. అంతరిక్షం నుంచే సోవియట్ క్షిపణులను కూల్చేస్తామని అమెరికా నమ్మించింది. నిజానికి అప్పట్లో అమెరికా దగ్గర ఆ టెక్నాలజీ లేదు. కానీ అది కేవలం సోవియట్ యూనియన్‌ను భయపెట్టడానికి ఈ ఎత్తుగడ వేసింది.

**అమెరికా ఆయుధ భయాల వెనుక చైనాఌవ్యూహమా?**

అమెరికా మాటలను నమ్మి ఆందోళన చెందిన సోవియట్ యూనియన్.. ఆ కల్పిత ఆయుధాన్ని అడ్డుకోవడానికి తన రక్షణ బడ్జెట్ మొత్తాన్ని ఖర్చు చేసి ఆర్థికంగా కుప్పకూలిపోయింది. ఇప్పుడు చైనా కూడా అదే బాటలో అమెరికాను బురిడీ కొట్టించేందుకు సిద్ధమైందన్న వాదన వినిపిస్తోంది.



లువానియావో వంటి అసాధ్యమైన ఆయుధాలను చూపిస్తూ అమెరికాను అనవసరపు రక్షణ ఖర్చుల్లోకి నెట్టడం బీజింగ్ పన్నాగం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ భద్రతపై చైనా సాంకేతిక సవాళ్లుఇక లువానియావో అనే భారీ నౌక రాకపోయినా.. ఈ ప్రాజెక్ట్ నెపంతో చైనా అభివృద్ధి చేస్తున్న ఇతర సాంకేతికతలు మాత్రం అత్యంత ప్రమాదకరమైనవని అంటున్నారు. శత్రువు రాడార్లను తప్పుదోవ పట్టించే ఫాంటమ్ స్పేస్ స్ట్రైక్, హైపర్‌సోనిక్ క్షిపణులు, లేజర్ ఆయుధాలు వాస్తవ యుద్ధంలో గేమ్ ఛేంజర్స్ కానున్నాయని అంచనా వేస్తున్నారు. 2045 నుండి 2055 మధ్యలో ఈ ప్రాజెక్టు పూర్తి కావచ్చని చైనా చెబుతుండగా..ఇది సాధ్యం కాదంటున్నారు. చైనా ప్రకటనల వెనుక 10 శాతం వాస్తవం ఉన్నా.. అది ప్రపంచ భద్రతకు పెను సవాల్ అని అంటున్నారు.సౌత్ హెవెన్లీ గేట్ ప్రాజెక్ట్ ఒకే ప్లాట్‌ఫామ్ కంటే విస్తృతమైనది. ఇందులో ఆరవ తరం యుద్ధ విమానాలు వంటి తదుపరి తరం అంతరిక్ష వ్యవస్థలు అంతరిక్షం దగ్గర పనిచేయగలవని నివేదించబడింది. 2024లో జరిగిన ఒక ప్రధాన విమానయాన ప్రదర్శనలో చైనా బైడి అని పిలువబడే అటువంటి విమానం యొక్క నమూనాను ప్రదర్శించింది. లుయానియావో చుట్టూ సందేహాలు ఉన్నప్పటికీ, చైనా యొక్క ఇటీవలి అంతరిక్ష విజయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 2024లో, చాంగ్‌ఈ-6 మిషన్ మానవ చరిత్రలో మొదటిది, చంద్రునికి దూరంగా ఉన్న వైపు నుండి నమూనాలను విజయవంతంగా తిరిగి ఇచ్చింది. రాబోయే చాంగ్‌ఈ-7 మిషన్ చంద్రుని దక్షిణ ధ్రువం దగ్గర నీటి కోసం వెతకడం లక్ష్యంగా పెట్టుకుంది.లుయానియావో భావన సాక్షాత్కారానికి దశాబ్దాల దూరంలో ఉండవచ్చు, అయితే, భవిష్యత్ సంఘర్షణలు అంతరిక్షం దగ్గర ఉన్న డొమైన్‌లకు ఎలా విస్తరించవచ్చో ఇది ప్రతిబింబిస్తుందని విశ్లేషకులు అంగీకరిస్తున్నారు.

**చైనాఌఆకాశ కోట**

అమెరికా.. అంతరిక్షంలో శక్తి సమీకరణలువానియావో ఆకాశంలోకి ఎగురుతుందా లేదా అన్నది పక్కన పెడితే.. చైనా మాత్రం తన స్పేస్ మిలిటరైజేషన్ ద్వారా అగ్రరాజ్యం అమెరికాకు స్పష్టమైన హెచ్చరిక పంపింది. ఈ దక్షిణ స్వర్గ ద్వారం తెరుచుకుంటే.. అది ప్రపంచానికి శాంతిని ఇస్తుందో లేక అంతరిక్ష యుద్ధానికి దారితీస్తుందో కాలమే నిర్ణయించాలి. మరి చైనా సృష్టిస్తున్న ఈ ఆకాశ కోటపై అమెరికా రియాక్షన్ ఎలా ఉండబోతోంది? అన్నది వేచి చూడాలి.

**వి.వి.రమణ -94407 40015**

## విమాన వాహక నౌక కంటే పెద్దది



చైనా యొక్క లుయానియావో అంతరిక్ష-ఆధారిత విమాన వాహక నౌక షువాన్ ను డ్రోన్‌లను అంతరిక్షానికి సమీపంలో మోహరించాలని లక్ష్యంగా పెట్టుకుంది, అయితే చైనా ఇటీవలి చాంగ్-6 విజయం సాధించి నప్పటికీ నిపుణులు దాని సాధ్యాసాధ్యాలను అనుమానిస్తున్నారుసైన్స్ ఫిక్షన్ నుండి నేరుగా కనిపించే ఒక భావనను చైనా ఆవిష్కరించింది, ఇది భూమి యొక్క వాతావరణం అంచున పనిచేయడానికి రూపొం దించబడిన ప్రతిపాదిత అంతరిక్ష-ఆధారిత విమాన వాహక నౌక. లుయానియావో అని పిలువబడే ఈ ప్రాజెక్ట్, చైనా యొక్క ప్రతిష్టాత్మకమైన నాంటియన్మెన్ లేదా సౌత్ హెవెన్లీ గేట్ కార్యక్రమంలో భాగం మరియు యుద్ధ భవిష్యత్తును సంగ్రహావలోకనం చేయడానికి రాష్ట్ర మీడియా ద్వారా అంచనా వేయబడుతోంది.చైనీస్ రాష్ట్ర సంస్థలు విడుదల చేసిన ప్రమోషనల్ వీడియో ప్రకారం, లుయానియావోను ఒక భారీ, బూడిద రంగు, త్రిభుజాకార ఆకారపు వేదికగా ఊహించారు, ఇది దాదాపు 242 మీటర్ల పొడవు మరియు 684 మీటర్ల వెడల్పు కలిగి ఉంది, దీని బరువు దాదాపు 1,20,000 టన్నులు, ఇది ఇప్పటికే ఉన్న ఏ విమాన వాహక నౌక కంటే చాలా బరువైనదిగా నివేదించబడింది. ఈ ప్లాట్‌ఫామ్ 88 వరకు మానవరహిత యుద్ధ విమానాలను మోసుకెళ్లేలా రూపొందించబడింది, వీటిని షువాన్ ను డ్రోన్‌లుగా పిలుస్తారు, ఇవి స్టెల్త్ సామర్థ్యాలు మరియు హైపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థలతో అమర్చబడి ఉంటాయి.

ఈ క్యారియర్ సాంప్రదాయ ఉపరితలం నుండి గగనతలానికి క్షిపణులు మరియు ఆధునిక యుద్ధ విమానాలకు అందుబాటులో ఉండదని, ఇది సమీప అంతరిక్షం నుండి నేరుగా లక్ష్యాలను ఢీకొట్టడానికి వీలు కల్పిస్తుందని చైనా మీడియా పేర్కొంది. అటువంటి ప్లాట్‌ఫామ్ సాకారం అయితే, ప్రస్తుత ప్రపంచ రక్షణ వ్యవస్థలను ముంచెత్తే అవకాశం ఉందని రక్షణ విశ్లేషకుడు పీటర్ లేటన్ చెప్పినట్లు ఉటంకించబడింది.

చైనా మరియు యునైటెడ్ స్టేట్స్ దీర్ఘకాలిక భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలలో చిక్కుకున్న తైవాన్ మరియు దక్షిణ చైనా సముద్రం వంటి సంభావ్య పోరాట కేంద్రాలలో ఇటువంటి సామర్థ్యం చైనాకు వ్యూహాత్మక ప్రయోజనాన్ని అందించగలదని విశ్లేషకులు గమనిస్తున్నారు. రాకెట్, ఉపగ్రహం మరియు సమీప-అంతరిక్ష సైనిక సాంకేతికతలలో చైనా యొక్క వేగవంతమైన పెట్టుబడిపై అమెరికా ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్ వచ్చింది.

అయితే, ప్రపంచవ్యాప్తంగా రక్షణ నిపుణులు తీవ్ర సందేహంతో ఉన్నారు. భూమి వాతావరణం అంచున ఈ పరిమాణంలో ఒక వేదికను ఉంచడానికి లేదా నిలబెట్టడానికి అవసరమైన ప్రొపల్షన్ వ్యవస్థలు, ఇంధన సామర్థ్యం మరియు ప్రయోగ మౌలిక సదుపాయాలు ప్రస్తుతం లేవని వారు వాదిస్తున్నారు.

చైనా కనీసం 10-15 సంవత్సరాల దూరంలో ఉందని అంచనా వేయబడిన అటువంటి ఘనత, సాంకేతికతను ప్రయత్నించడానికి కూడా ఎలోన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్ అభివృద్ధి చేసిన వాటిలాంటి పునర్వినియోగ హెవీ-లిఫ్ట్ లాంచ్ వ్యవస్థలు చైనాకు అవసరమని నిపుణులు అంటున్నారు. అందువల్ల చాలా మంది విశ్లేషకులు లుయానియావోను తక్షణ సైనిక వాస్తవికతగా కాకుండా ఒక సంభావిత లేదా ప్రచార వ్యాయామంగా అభివర్ణించారు. ఈ ప్రకటన దేశీయ ప్రయోజనానికి ఉపయోగపడుతుందని, సాంకేతిక ఆశయాన్ని ప్రదర్శిస్తుందని, ప్రత్యర్థి దేశాలకు మానసిక సంకేతంగా కూడా పనిచేస్తుందని వారు నమ్ముతారు.

## మళ్ళీ మనమే ఛాంపియన్స్

96 శాతం మంది ఇండియాకే మద్దతుగా ఓటేస్తున్నారు



టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా సాగుతున్న ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ తన జైత్రయాత్రను ఘనంగా ప్రారంభించింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో అమెరికాపై సాధించిన ఘనవిజయంతో టీమిండియా ఫామ్ను ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ నేపథ్యంలో క్రికెట్ విశ్లేషకులు, మాజీ దిగ్గజాలు భారత్ విజయావకాశాలపై సంచలన అంచనాలు వేస్తున్నారు. దాదాపు 96 శాతం మంది నిపుణులు ఈసారి కూడా కప్పు భారత్దేనని గంటాపథంగా చెబుతున్నారు. జియోస్టార్ బ్రాడ్కాస్టర్లకు చెందిన 46 మంది క్రికెట్ నిపుణులు ఈ టోర్నీపై తమ అంచనాలను వెల్లడించారు. వీరిలో 96 శాతం మంది భారత్ కచ్చితంగా ఫైనల్ చేరుతుందని, టైటిల్ నెగ్గుతుందని జోస్యం చెప్పారు. 2007 వరల్డ్ కప్ హీరోలు ఇర్ఫాన్ పఠాన్, పీయూష్ చావ్లాతో పాటు అనిల్ కుంబ్లే, సబా కరీం, యుజ్వేంద్ర చాహల్ వంటి దిగ్గజాలు భారత్ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. గత మూడు ఐసీసీ ఈవెంట్లలో (2023 వన్డే వరల్డ్ కప్, 2024 టీ20 వరల్డ్ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ) భారత్ ఫైనల్ చేరిన ట్రెండ్ను ఈసారి కూడా కొనసాగిస్తుందని వారు భావిస్తున్నారు.

**ఫైనల్లో తలపడేది ఎవరు?**

ఈసారి ఫైనల్ మ్యాచ్ ఎవరి మధ్య జరుగుతుందనే దానిపై నిపుణుల మధ్య ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

భారత్ ఐం ఆస్ట్రేలియా: సుమారు 35 శాతం మంది నిపుణులు అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్-ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ పోరు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**భారత్ ఐం సౌత్ ఆఫ్రికా:** 30 శాతం మంది నిపుణులు 2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్ రిపీట్ అవుతుందని, మళ్ళీ భారత్-సౌతాఫ్రికా తలపడతాయని భావిస్తున్నారు.

సెమీ ఫైనల్ రేసులో నిలిచే జట్లు

సునీల్ గవాస్కర్, ఆరోన్ ఫించ్, అలాన్ విల్కిన్స్ వంటి దిగ్గజాలు సెమీ ఫైనల్ చేరే జట్లపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్ తో పాటు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్లు టాప్-4లో ఉండే అవకాశం ఉందని మెజారిటీ నిపుణులు చెబుతున్నారు. కొందరు అఫ్గానిస్తాన్, పాకిస్థాన్ జట్లకు కూడా స్వల్ప అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**ఎందుకు భారత్ కే విజయావకాశాలు?**

న్యూజిలాండ్ మాజీ బౌలర్ డానీ మోరిసన్ విశ్లేషణ ప్రకారం.. "భారత్ సొంత గడ్డపై ఆడుతోంది. ఇక్కడి పరిస్థితులు, పిచ్లపై వారికి పూర్తి అవగాహన ఉంది. ఈ బ్లూ జెర్సీని ఆపడం ఎవరికైనా కష్టమే". ఐపీఎల్ ఆడిన అనుభవం ఉండటం వల్ల విదేశీ ఆటగాళ్లు గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ, టీమిండియా బ్యాలెన్సుడుగా ఈసారి అద్భుతంగా ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫిబ్రవరి 12న నమీబియాతో జరగబోయే మ్యాచ్ కోసం ఫ్యాన్స్ ఈగర్గా వెయిట్ చేస్తున్నారు.

### ఎల్లిస్ 4 వికెట్లు..

## ఐర్లాండ్పై ఆస్ట్రేలియా ఘన విజయం




బుధవారం జరిగిన టీ20 ప్రపంచ కప్ 2026లో గ్రూప్ బి తొలి మ్యాచ్లో ఐర్లాండ్ను 67 పరుగుల తేడాతో ఓడించిన ఆస్ట్రేలియా పేసర్ నాథన్ ఎల్లిస్ తన తొలి స్పెల్లో మూడు వికెట్ల తేడాతో జట్టుకు మద్దతు ఇచ్చాడు. ఎల్లిస్ (3.5 ఓవర్లలో 4/12) టాప్ ఆర్డర్ను దెబ్బతీస్తే, లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా (4 ఓవర్లలో 4/23) మిడిల్ మరియు లోయర్ ఆర్డర్ను మెరుగుపరుచుకున్నాడు, ఐర్లాండ్ ఇన్నింగ్స్ 16.5 ఓవర్లలో 9 వికెట్లకు 115 పరుగులు చేసి 183 పరుగుల సవాలుతో కూడిన స్కోరును వెంబడించింది. అనుభవజ్ఞుడైన పాల్ స్టిర్లింగ్ రిటైర్డ్ గాయంతో బ్యాటింగ్కు రాలేదు. మిచెల్ మార్ష్ గజ్జ గాయంతో టీ20 ప్రపంచ కప్ నుండి పూర్తిగా తప్పుకున్నాడు మరియు ప్రస్తుత జట్టులో మిచెల్ స్టార్క్ (రిటైర్డ్), పాట్ కమ్మిన్స్ మరియు జోష్ హాజిల్వుడ్ (గాయాలు) ఎవరూ లేకపోవడంతో, ఎల్లిస్ ప్రధాన పేసర్గా బాధ్యతను ధైర్యంగా నిర్వర్తించాడు. రాస్ అడైర్ వేగంగా మరియు తక్కువగా బంతిని కొట్టి స్టంప్స్లోకి విసిరాడు, బెన్ కాలిట్జ్ ఎల్లిస్ సృష్టించిన పేస్ మరియు బౌన్స్ను స్టంప్స్కు లాగడానికి చాలా వేడిగా భావించాడు. అతని మొదటి స్పెల్ గణాంకాలు 3 ఓవర్లలో 3/9 మరియు ఆ తర్వాత జాంపా మిడిల్ ఆర్డర్ను పరిగెత్తాడు, జార్జ్ డాక్రెల్ (29 బంతుల్లో 41) ఐర్లాండ్ స్కోరు 100 పరుగుల మార్కును దాటేలా చేశాడు. చివరిలో, ఎల్లిస్ తన చివరి ఓవర్ కోసం తిరిగి వచ్చాడు, ఆస్ట్రేలియా తన ప్రచారాన్ని సాధ్యమైనంత ఉత్తమంగా ప్రారంభించింది. అంతకుముందు, మాథ్యూ రెన్షా మరియు మార్కస్ స్టోయినిస్ కలిసి కీలకమైన 61 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 6 వికెట్లకు 182 పరుగులు చేసింది. జోష్ ఇంగ్లిస్ (37) మరియు కామెరాన్ గ్రీన్ (21) ప్రారంభంలో ఊపును అందించగా, ఆస్ట్రేలియా మందకొడిగా బ్యాటింగ్ చేయడానికి ఎంచుకున్న తర్వాత రెన్షా (37) మరియు స్టోయినిస్ (45) మిడిల్ ఓవర్లలో కీలకమైన పరుగులు జోడించారు. ఐర్లాండ్ స్పిన్నర్లు క్రమశిక్షణతో కూడిన బౌలింగ్ ప్రదర్శన కనబరిచారు కానీ కొన్ని క్యాచ్లు వదులుకున్నారు. మొదటి ఓవర్లో ట్రావిస్ హెడ్ను వదిలేసిన తర్వాత, ఐర్లాండ్ రెండవ ఓవర్లో స్ట్రైక్ చేసింది, రెండవ ఓవర్లో స్టాండ్-ఇన్ ఆస్ట్రేలియా కెప్టెన్ను రనౌట్ చేసింది. కానీ ఇంగ్లిస్ మరియు గ్రీన్ వెంటనే ఎదురుదాడి ప్రారంభించారు. ఇంగ్లిస్ కవర్ ద్వారా బౌండరీతో ప్రారంభించి, ఆ తర్వాత మరొక బౌండరీతో, ఆపై మూడవ ఓవర్లో మూడో ఫోర్కు ఒక బౌండరీని ఎడ్జ్ చేశాడు. గ్రీన్ ఆ దాడిలో చేరాడు, బారీ మెక్కార్తీని బౌండరీ కోసం నేలపైకి దించడానికి తన దూరాన్ని ఉపయోగించాడు, తరువాత కొలంబో బ్రీజ్ స్ట్రోక్కు సహాయం చేస్తూ అతనిని ఒక టవర్ సిక్సా వేశాడు, ఆ తర్వాత పెద్ద ఆల్ రౌండర్ మరో భారీ సిక్స్తో దాడిని కొనసాగించాడు, తరువాత బంతిని మిడ్వికెట్కు తప్పుగా క్యాచ్గా మార్చాడు. గ్రీన్ మరో భారీ సిక్స్తో దాడిని కొనసాగించాడు కానీ చివరికి మిడ్వికెట్కు షాట్ను తప్పుగా పట్టుకున్నాడు, అక్కడ అతను సురక్షితంగా క్యాచ్ పొందాడు. ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ ఆ తర్వాత ఇంగ్లిస్ను అవుట్ చేయడానికి సంచలనాత్మక క్యాచ్తో ఆస్ట్రేలియా జోరును నిలిపాడు. బ్యాటర్ బంతిని స్లైస్ చేశాడు మరియు స్టిర్లింగ్ అద్భుతమైన టేక్ను పూర్తి స్థాయిలో డైవ్ చేశాడు. ఆ తర్వాత హ్యారీ టెక్టర్ ప్రమాదకరమైన గ్లెన్ మాక్స్వెల్ను తొలగించి, స్టోయినిస్ను రెన్షాతో పాటు క్రీజులోకి తీసుకువచ్చాడు. ఈ జంట ఇన్నింగ్స్ను స్థిరంగా ఉంచుతూ, స్కోరుబోర్డును కదిలిస్తూ, ఐర్లాండ్ మిడిల్ ఓవర్లలో నియంత్రణను కొనసాగించడంతో సమర్థవంతంగా స్ట్రైక్ను తిప్పడం ద్వారా స్కోరుబోర్డును కదిలించింది. ఆస్ట్రేలియా వేగవంతం చేయాలని చూస్తుండగా, మాథ్యూ హంఫ్రీస్ రిప్పర్ను ఉపయోగించి రెన్షా స్టంప్లను పగలగొట్టాడు. డీప్ మిడ్-వికెట్ ఓవర్లో సిక్స్ కొట్టిన తర్వాత స్టోయినిస్ ఆ తర్వాతి ఓవర్లో నిష్క్రమించాడు.

### ముర్ము, మోదీలకు

# అర్జున్ పెళ్లికి ఆహ్వానం



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ మంగళవారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు అనేక మంది నాయకులను కలిశారు. ఆయన రాష్ట్రపతిని రాష్ట్రపతి భవన్లో కలిసి తన కుమారుడు అర్జున్ టెండూల్కర్ మరియు సానియా చందోక్ వివాహానికి అధికారికంగా ఆహ్వానించారు. వివాహ వేడుక మార్చి ప్రారంభంలో జరగనుంది. ఈ సమావేశంలో టెండూల్కర్ తన కుటుంబంతో ఉన్నారు. "గత ఫిబ్రవరిలో, గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారు మమ్మల్ని రాష్ట్రపతి భవన్లో మర్యాదపూర్వకంగా ఆతిథ్యం ఇచ్చారు. అర్జున్ మరియు సానియా వివాహానికి ఆహ్వానించడానికి ఈరోజు రాష్ట్రపతిని కలిసినప్పుడు మేము ఆ ప్రియమైన జ్ఞాపకాలలో కొన్నింటిని తిరిగి గుర్తుచేసుకున్నాము. గౌరవనీయులైన రాష్ట్రపతి గారు, మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు ధన్యవాదాలు," అని ఆయన 'ఎ' హ్యాండిల్లో రాశారు. టెండూల్కర్ కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసి ఆయనకు వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. "గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిని అర్జున్ మరియు సానియా వివాహానికి ఆహ్వానించడం మాకు గౌరవంగా ఉంది. యువ జంటకు మీ ఆశీర్వాదాలు మరియు ఆలోచనాత్మక సలహాలకు ధన్యవాదాలు," అని ఆయన 'ఎ' హ్యాండిల్లో రాశారు, తన సమావేశం యొక్క ఛాయాచిత్రాలను పంచుకున్నారు. అతను ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కూడా కలిశాడు, అతని వివాహానికి ఆహ్వానించాడు. "మా కుటుంబానికి శ్రీ జీని కలిసే అవకాశం లభించింది మరియు అర్జున్-సానియా వివాహానికి ఆహ్వానించే అవకాశం లభించింది" అని అతను తన 'ఎ' హ్యాండిల్లో రాశాడు. భారత మాజీ బ్యాట్స్మన్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్, ప్రముఖ ముంబై వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు సానియా చందోక్తో ఆగస్టు 2025లో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ వేడుక రెండు వైపుల నుండి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు హాజరైన ప్రైవేట్ వ్యవహారం. ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ దేశీయ క్రికెట్లో గోవా తరపున ఆడుతాడు మరియు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ తరపున కూడా ఆడాడు. అతను 2020/21 సీజన్లో హర్యానాతో జరిగిన తన తొలి టి20 మ్యాచ్తో తన దేశీయ కెరీర్ను ప్రారంభించాడు. అంతకుముందు, అతను జూనియర్ స్థాయిలో ముంబైకి ప్రాతినిధ్యం వహించాడు మరియు భారత అం19 జట్టులో స్థానం సంపాదించాడు. అతను 2022/23లో గోవాకు వెళ్లి అక్కడ ఫస్ట్-క్లాస్ మరియు లిస్ట్-ఎ అరంగేట్రం చేశాడు. అర్జున్ 17 ఫస్ట్-క్లాస్ మ్యాచ్లు ఆడి, ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలతో 532 పరుగులు చేశాడు. అతను 37 వికెట్లు కూడా పడగొట్టాడు, అందులో ఒక ఐదు వికెట్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. అతను 18 లిస్ట్ ఎ మ్యాచ్లు ఆడి, 25 వికెట్లు పడగొట్టగా, 17 సగటుతో 102 పరుగులు చేశాడు. ఐపీఎల్లో, అర్జున్ 73 బంతులు వేసి 38 బౌలింగ్ సగటుతో మూడు వికెట్లు పడగొట్టాడు.



# అభిషేక్ శర్మ నమీబియా మ్యాచ్కు డౌట్




దేశ రాజధానిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి నుండి భారత ఓపెనర్ అభిషేక్ శర్మ డిశ్చార్జ్ అయ్యాడు. దేశీయ సర్క్యూట్లో పంజాబ్కు ప్రాతినిధ్యం వహిస్తున్న శర్మ కడుపులో ఇన్ఫెక్షన్తో ఆసుపత్రి పాలయ్యాడు. గురువారం ఇక్కడ అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే 2026 ఐసిసి టి 20 ప్రపంచ కప్ మ్యాచ్లో భారతదేశం నమీబియాతో తలపడే సమయంలో దూకుడుగా ఉండే ఎడమచేతి వాటం బ్యాట్స్మన్ ప్లేయింగ్ ఎలెవన్లో ఉంటాడా లేదా అనేది అస్పష్టంగా ఉంది."అభిషేక్ కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరాడు. సమస్యను నిర్ధారించడానికి కొన్ని పరీక్షలు జరుగుతున్నాయి. అతను ఈరోజు డిశ్చార్జ్ అవుతాడా లేదా అనేది ఇంకా స్పష్టంగా లేదు. కానీ ప్రస్తుతానికి నమీబియాతో జరిగే మ్యాచ్లో అతను పాల్గొనడం సందేహాస్పదంగా ఉంది" అని ఒక మూలం వార్తా సంస్థ పిటిఐకి తెలిపింది. ఇంతలో, సంజు సామ్సన్ మంగళవారం నెట్స్లో బ్యాటింగ్ చేశాడు మరియు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్తో చాలా సమయం గడిపాడు, ఇది అభిషేక్ పూర్తి ఫిట్నెస్ను తిరిగి పొందలేకపోతే భారత జట్టు యాజమాన్యం తన ఎంపికలను సిద్ధంగా ఉంచుకుంటుందని సూచిస్తుంది. అయితే, ఫిబ్రవరి 15న కొలంబోలో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్తో జరిగే పెద్ద మ్యాచ్కు శర్మను పార్క్లో ఉంచాలని యాజమాన్యం ఆశిస్తోంది. ఆదివారం తన ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తన స్థానంలో ఇచ్చిన విందుకు శర్మ హాజరయ్యాడు, కానీ అతని మిగిలిన సహచరుల కంటే చాలా ముందుగానే వెళ్ళిపోయాడు. టోర్నమెంట్లోకి తిరిగి వస్తే, నమీబియాకు ఇది నాల్గవ ప్రపంచ కప్ ప్రదర్శన, 2021 టి20 ప్రపంచ కప్లో సూపర్ 12 దశకు చేరుకున్నప్పుడు వారి అత్యుత్తమ ప్రదర్శన అరంగేట్రం. డిఫెండింగ్ ఛాంపియన్లైన భారతదేశం 50 మరియు 20 ఓవర్ల ఫార్మాట్లలో నంబర్ 1 జట్టు మరియు వైట్-బాల్ క్రికెట్లో తరంగాన్ని నడుపుతోంది. మంగళవారం సాయంత్రం, స్టార్ ఇండియన్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా నెట్స్లో రెండున్నర గంటలకు పైగా బ్యాటింగ్ చేశాడు. ఫిబ్రవరి 12న నమీబియా ఘర్షణ మరియు ఫిబ్రవరి 15న కొలంబోలో పాకిస్తాన్ ఘర్షణ జరగనున్నందున, ఆల్ రౌండర్ మారథాన్ నెట్స్ సెషన్ను కలిగి ఉన్నాడు, అనేక అద్భుతమైన సిక్సర్లు కొట్టాడని వర్గాలు తెలిపాయి. టోర్నమెంట్లో అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్లో, ప్రత్యర్థి బౌలర్లపై బ్యాటింగ్ యూనిట్ ఇబ్బంది పడటంతో భారత్ 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్లో సూర్యకుమార్ యాదవ్ 49 బంతుల్లో 84 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు, మహ్మద్ సిరాజ్ బంతితో మెరిసి మూడు వికెట్లు పడగొట్టాడు.

# యుఎఇతో బుండెస్లిగా ఎంఓయు.. అబుదాబిలో అకాడమీ



బుండెస్లిగా మరియు యుఎఇ ప్రో లీగ్ ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేస్తున్నట్లు ప్రకటించాయి, ఇందులో అబుదాబిలో అధికారిక బుండెస్లిగా అకాడమీ ప్రారంభం కూడా ఉంది. సాంకేతిక నైపుణ్యం, ప్రసారం, యువ ఆటగాళ్ల అభివృద్ధి, అభిమానుల నిశ్చితార్థం అలాగే వాణిజ్య మరియు మార్కెటింగ్ రంగాలలో సహకారాన్ని పెంపొందించడం మరియు నైపుణ్యాన్ని పంచుకోవడం ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం. స్థానిక ఫుట్బాల్ ప్రతిభను అభివృద్ధి చేయాలనే ఉమ్మడి లక్ష్యంతో బుండెస్లిగా అకాడమీ ఎంఓయులో ఒక ప్రాథమిక భాగం. జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్కు అధికారిక రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈ ఎంఓయుపై సంతకం జరిగింది. యుఎఇ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ మరియు ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ యుఎఇ ప్రో లీగ్ ఛైర్మన్ మరియు యుఎఇ ఎఫ్ఎ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్లా నాసర్ అల్ జునైబి మరియు బుండెస్లిగా ఇంటర్నేషనల్ సిఇఒ పీర్ నౌబెర్ట్ మధ్య ఎంఓయు మార్పిడిని చూశారు. ఈ భాగస్వామ్యం ప్రపంచంలోని అత్యంత వినూత్నమైన ఫుట్బాల్ లీగ్లలో ఒకదాన్ని యుఎఇ ప్రో లీగ్ యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశీయ పర్యావరణ వ్యవస్థతో కలిపిస్తుంది, యువ ఆటగాళ్లను పెంపొందించడానికి, కోచ్ విద్యకు మద్దతు ఇవ్వడానికి మరియు అత్యుత్తమ క్రీడా మరియు కార్యాచరణ నైపుణ్యాన్ని పంచుకోవడానికి ఒక వేదికను సృష్టిస్తుంది. ఈ సందర్భంలో, అబుదాబిలోని బుండెస్లిగా యుఎఇ అకాడమీకి నిలయంగా ఉండే స్పోర్ట్ ఎక్స్ డోమ్స్ అధికారికంగా ప్రారంభించబడింది. రెండు లీగ్ల నాయకత్వంతో పాటు యుఎఇకి జర్మన్ రాయబారి అలెగ్జాండర్ స్కోన్ఫెల్డర్ మరియు బుండెస్లిగా లెజెండ్ మరియు ఫిఫా ప్రపంచ కప్ 2014 విజేత బెనెడిక్ట్ హ్యూడెస్ కూడా ఆ స్థలంలో పాల్గొన్నారు. స్థానిక భాగస్వామి టార్గెట్ గ్లోబల్ స్పోర్ట్స్ సహకారంతో ప్రారంభించబడిన ఈ అకాడమీ, బుండెస్లిగా యొక్క ప్రపంచవ్యాప్తంగా గౌరవనీయమైన యువత అభివృద్ధి తత్వశాస్త్రంపై నిర్మించబడుతుంది, ఇది తరతరాలుగా ఉన్నత ఆటగాళ్లను ఉత్పత్తి చేసింది మరియు పనితీరు, వృత్తి నైపుణ్యం మరియు స్థిరత్వానికి అంతర్జాతీయ ప్రమాణాలను నిర్దేశించింది."ఈ ప్రకటనలు సింబాలిక్ భాగస్వామ్యం కంటే చాలా ఎక్కువను సూచిస్తాయి - ఇది స్పష్టమైన ఉద్దేశ్య ప్రకటన" అని బుండెస్లిగా ఇంటర్నేషనల్ జజుూ పీర్ నౌబర్ట్ అన్నారు. "యుఎఇ ప్రో లీగ్తో మా సహకారాన్ని అధికారికం చేయడం ద్వారా - సంబంధిత దేశాధినేతల సమక్షంలో - మరియు అబుదాబిలో బుండెస్లిగా అకాడమీని ప్రారంభించడం ద్వారా, మేము ఈ ప్రాంతంలో శాశ్వత ఉనికిని ఏర్పరచుకుంటాము మరియు ప్రతి స్థాయిలో ఫుట్బాల్ను అభివృద్ధి చేయడానికి దీర్ఘకాలిక నిబద్ధతను ప్రదర్శిస్తాము. మెనా ప్రాంతం, మరియు ముఖ్యంగా యుఎఇ, బుండెస్లిగాకు కీలకమైన వ్యూహాత్మక మార్కెట్, మైదానంలో మరియు వెలుపల అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. "బుండెస్లిగా యువత అభివృద్ధి, ఆవిష్కరణ మరియు అభిమానుల నిశ్చితార్థంలో నిరూపితమైన ట్రాక్ రికార్డ్ను కలిగి ఉంది. ఖూజు ప్రో లీగ్తో ఈ భాగస్వామ్యం ద్వారా, మేము మా నైపుణ్యాన్ని పంచుకోవాలనుకుంటున్నాము, తదుపరి తరం ఆటగాళ్లు మరియు కోచ్లకు మద్దతు ఇవ్వాలనుకుంటున్నాము మరియు ఈ ప్రాంతం అంతటా ఫుట్బాల్ నిరంతర వృద్ధికి అర్థవంతంగా దోహదపడాలనుకుంటున్నాము."ఈ ప్రకటన అబుదాబిలో బుండెస్లిగా ఇంటర్నేషనల్ యొక్క కొత్త ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించడంతో సమానంగా ఉంది, ఇది వీజుచీూ ప్రాంతంపై లీగ్ యొక్క వ్యూహాత్మక దృష్టిని మరియు ఈ ప్రాంతం యొక్క ఫుట్బాల్ వృద్ధిలో చురుకైన, ఆన్-ది-గ్రౌండ్ పాత్రను పోషించాలనే దాని ఆశయాన్ని నొక్కి చెబుతుంది."ఈ ఒప్పందం మరియు అది సృష్టించే అవకాశాలు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మరియు ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ మధ్య సన్నిహిత సంబంధాల యొక్క మరొక సానుకూల ఫలితం మరియు ఫుట్బాల్ అభివృద్ధి రంగంలో అర్థవంతమైన సహకారానికి పునాదిగా నిలుస్తాయి" అని ఖూజు ప్రో లీగ్ ఛైర్మన్ మరియు ఖూజు ఫుట్బాల్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్లా నాసర్ అల్ జునైబి అన్నారు.

చీఱఎలో తాజా మరియు బ్రేకింగ్ న్యూస్ : బుండెస్లిగా ఈ ప్రాంతంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న లీగ్, 2025-26 సీజన్లో అవగాహన మరియు అభిమానుల ఆసక్తిలో ఇతర ప్రధాన పోటీలను దాదాపు రెట్టింపు చేసింది. స్థిరమైన ఆన్-గ్రౌండ్ యాక్టివేషన్లు మరియు మీడియాతో ప్రసార భాగస్వామ్యం సాటిలేని చేరువ మరియు ఉత్పత్తి బలాన్ని అందించే పవర్హౌస్ వీదీజ గ్రూప్, బుండెస్లిగా మ్యాచ్లను మరియు స్థానికీకరించిన కథనాలను విస్తరించింది, అరబ్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది అభిమానులను ఆకర్షించింది మరియు లీగ్ యొక్క ప్రజాదరణ మరియు సాంస్కృతిక ప్రభావాన్ని వేగవంతం చేసింది. ఇంకా, లీగ్ ఈ వారం ప్రారంభంలో ఇన్స్టాగ్రామ్లో తన మొదటి అరబిక్ భాషా సోషల్ మీడియా ఛానెల్ను కూడా ప్రారంభించింది. బుండెస్లిగాూ= అభిమానులకు వారి అభిమాన ఆటగాళ్ళు, క్లబ్లు మరియు లీగ్తో నిమగ్నమవ్వడానికి మరిన్ని అవకాశాలను అందిస్తుంది. పవిత్ర మాసంలో స్థానిక సంస్కృతి, గౌరవం మరియు వినియోగ ధోరణులపై నిర్మించే రంజాన్ సందర్భంగా అంకితమైన "బుండెస్లిగా ట్రివియా" ప్రచారంతో పాటు బహుముఖ కంటెంట్ సృష్టికర్త నిశ్చితార్థాల ద్వారా ఈ ప్రారంభం మరింత మెరుగుపడింది. బుండెస్లిగా ఖూజు అకాడమీ ఈ విస్తృత పర్యావరణ వ్యవస్థలో ఒక ప్రధాన ప్రాజెక్టుగా పనిచేస్తుంది, యువ ప్రతిభను ప్రేరేపించడానికి మరియు రూపొందించిన విద్యా మరియు సమాజ చొరవలతో ఉన్నత శిక్షణ ప్రమాణాలను మిళితం చేస్తుంది.

సూర్య
www.suryaa.com

# సినిమా

# స్వయంభు మాగ్నమ్ ఓపస్ టీజర్ లాంచ్



నిఖిల్ సిద్ధార్థ ఎపిక్ పీరియడ్ యాక్షన్ సాగా స్వయంభుతో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ చాప్టర్ లోకి అడుగుపెడుతున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించిన భారీ పాన్-వరల్డ్ విజువల్ వండర్ ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. లార్జర్ దెన్ లైఫ్, హై-వోల్టేజ్ డ్రామాలో నిఖిల్ ఇంతకు ముందు ఎప్పుడూ చూడని వారియర్ అవతార్ లో కనిపించబోతున్నారు. మేకర్స్ పవర్ ఫుల్ టీజర్‌తో ప్రమోషన్‌లను ప్రారంభించారు. టీజర్ ‘సెంగోల్’ కథతో ప్రారంభమవుతుంది. శ్రీరాముడికి పరమేశ్వరుడు అందించిన ‘సెంగోల్’ను స్వాధీనం చేసుకునేందుకు జరిగే భీకర యుద్ధాలు కథకు బలమైన నేపథ్యాన్ని అందించాయి. రాజ్యాలు కూలిపోయినా సెంగోల్ మాత్రం అజేయంగా నిలుస్తుంది. ప్రతి ఫ్రేమ్‌లో ఆయన చూపించిన డీటైలింగ్, భారీ వరల్డ్-బిల్డింగ్ ప్రత్యేకంగా కనిపిస్తుంది. హీరో నిఖిల్ మాట్లాడుతూ.. నేను రెండేళ్లు ఎవరికీ కనిపించలేదు. ఆ సమయంలో కూడా మీడియా వారు ఎంతో సపోర్ట్ చేశారు. హ్యాపీ డేస్ వచ్చి 19 సంవత్సరాలు అవుతోంది. ఇన్నేళ్ల నా కెరీర్‌లో అప్ అండ్ డౌన్స్ ఉన్నాయి. కానీ అందరూ నాకు సపోర్ట్ చేశారు. ‘కార్తికేయ 2’ పాన్ ఇండియా విజయం తర్వాత దానికంటే అద్భుతమైన ప్రాజెక్ట్‌తో రావాలని ఇన్ని రోజులు ఆగాను. చాలా శ్రద్ధతో భయంతో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ చేసిన సినిమా ‘స్వయంభు’. ఈ సినిమా చూసిన తర్వాత నిఖిల్ మావాడు అని చెప్పడానికి మీరంతా చాలా హ్యాపీగా ఫీల్ అవుతారు. మంచి కథని బెస్ట్ టెక్నీషియన్స్ తో చేశాం. సెంథిల్ ఫ్రేం లో కనిపిస్తానని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఆయన ఫ్రేమ్ లో నేను కనిపించడం చాలా ఆనందంగా ఉంది. అలాగే రవి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇంత మంచి టెక్నీషియన్స్ ఇచ్చిన మా మధుకి థాంక్యూ. ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం భువన్, డైరెక్టర్ భరత్. ఈ టీజర్ కేవలం ఇంట్రడక్షన్ మాత్రమే. కథలో చాలా మలుపులు ఉన్నాయి. ముందు ముందు వచ్చే కంటెంట్ లో మరింత రివిల్ చేస్తాము. త్రీడీలో చూసినప్పుడు నేనే షాక్ అయ్యాను. ఈ సినిమా 3డిలో రాబోతుంది. మీరందరు కూడా చాలా ఎంజాయ్ చేస్తారు. మనమంతా ఇంత స్వేచ్ఛగా ఉండడం వెనక ఎంతోమంది త్యాగాలు ఉన్నాయి. అందరూ రాజుల గురించి మాట్లాడతారు కానీ ప్రాణ త్యాగాలు చేసిన వారియర్స్ గురించి మాట్లాడుకోరు. 1000ఏళ్ల క్రితం మన చిత్తూరు రాయలసీమ ప్రాంతంలో కృష్ణ అనే వారియర్ ఉన్నాడు. అతడి కథ ఇది. అల్లరిగా తిరిగే ఓ అండర్ డాగ్.. రాజ్యాలను శాసించే స్థాయికి ఎలా ఎదిగాడు అనేది ఇందులో చూపించాం. ఫిక్షన్ ఎలిమెంట్స్‌ఉన్నప్పటికీ ఇది నిజంగా జరిగిన కథ.

## ఫిబ్రవరి 28న అతడు

# 4కె రీరిలీజ్



సూపర్‌స్టార్ మహేష్ బాబు ఐకానిక్ క్లాసిక్ అతడు మరోసారి గ్రాండ్‌గా వెండి తెరపైకి రాబోతోంది. ప్రేక్షకుల మనసులో చెరగని ముద్రవేసిన ఈ టైమ్‌లెస్ క్లాసిక్ ఫిబ్రవరి 28న 4కె ఫార్మాట్‌లో థియేటర్లలో రీరిలీజ్ కానుంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటించారు. వెటరన్ నటుడునిర్మాత మురళీ మోహన్ ప్రతిష్టాత్మకంగా జయభేరి ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మించారు. మహేష్ బాబు స్టైలిష్ పెర్ఫార్మెన్స్, తివిక్రమ్ మార్క్ డైలాగ్స్, క్లాస్ మేకింగ్, అద్భుతమైన పాటలు, మర్చిపోలేని యాక్షన్ తో అతడు కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. ఇప్పుడు సూపర్ 4కె లో, డాల్బీ ఆడియోతో మరోసారి థియేటర్లలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.

## యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌కు

# నచ్చేలా కపుల్ ఫ్రెండ్లీ



**సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా కపుల్ ఫ్రెండ్లీ. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా తెరకెక్కిన కపుల్ ఫ్రెండ్లీ సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.**

పదిహేను రోజుల క్రితం కపుల్ ఫ్రెండ్లీ సినిమా చూశాను. మూవీ బాగా నచ్చింది. ప్రమోద్ అన్నకు వంశీ అన్నకు కాల్ చేసి ఈ సినిమా నేను డిస్ట్రిబ్యూట్ చేయాలని అనుకుంటున్నా అని అడిగాను. వారు ఓకే చెప్పడంతో ఈ ప్రాజెక్ట్ టేకప్ చేశాను. ఇది చెన్నై బ్యాక్ డ్రాప్ లో సాగే మంచి లవ్ స్టోరీ మూవీ. టైటిల్ చూసి ఇదోదే ఓన్లీ యూత్ చూడాల్సిన సినిమా అనుకుంటున్నారు. అది నిజం కాదు. ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి. శివ, మిత్ర అనే రెండు క్యారెక్టర్స్ జర్నీ చూస్తారు.

కపుల్ ఫ్రెండ్లీ మూవీలో లివ్ ఇన్ రిలేషన్ షిప్ గురించి కేవలం 15 నిమిషాలు మాత్రమే సీన్స్ ఉంటాయి. మిగతా అంతా మిత్ర, శివ అనే జంట ఒకరికొకరు పరిచయం అయ్యాక వారి జీవితాలు ఎలా మారాయి. వీళ్లు ఒకరి కొకరు ఎలా సపోర్ట్ చేసుకున్నారు అనేదే చూపిస్తున్నాం. హీరో నెల్లూరు నుంచి వచ్చి చెన్నైలో ఇంటీరియర్ డిజైనర్ గా సెటిల్ అవ్వాలని ప్రయత్నిస్తుంటాడు. హీరోయిన్ చిత్తూరు నుంచి చెన్నై జాబ్ కోసం వస్తుంది. వీళ్లు కలిశాక ఏమైంది అనేది కథ

హీరోయిన్ ప్రతి సందర్భంలో చెప్తాను చెప్తాను అని హీరోతో అంటూ ఉంటుంది. కొంచెం సస్పెన్స్ దాచేందుకే ఆమె అలా చెబుతుంటుంది. ఈ సినిమా టైటిల్ విషయంలో సెన్సార్ అభ్యంతరం చెప్పారు. టైటిల్ మార్చమని అన్నారు. కానీ మేము ఇప్పుడు టైటిల్ విషయంలో ఎలాంటి మార్పులు చేయలేమని చెప్పాం. టైటిల్ రిజిస్ట్రేషన్ విషయంలో మొదటి నుంచే సెన్సార్ వారి అనుమతి ఇచ్చేలా ఒక కొత్త పద్ధతి రావాల్సిన అవసరం ఉంది. మాకే కాదు ఈ మధ్య చాయ్ వాలా అనే సినిమాకు కూడా సెన్సార్ వారు అభ్యంతరం తెలిపారు.

కపుల్ ఫ్రెండ్లీలో శివ పాత్రలో సంతోష్ శోభన్ పర్ ఫార్మెన్స్ మనందరికీ చాలా నచ్చుతుంది. ఎంతో సెటిల్డ్ గా ఆయన నటించారు. సంతోష్ శోభన్ కు మంచి హిట్ రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ సినిమాతో ఆయనకు హిట్ రావాలి. అలాగే మంచి స్టార్ కావాలని మేము కోరుకుంటున్నాం. సంతోష్ లాంటి యంగ్ హీరోలకు సక్సెస్ వస్తే వాళ్లు మరిన్ని మూవీస్ చేస్తారు. ఇండస్ట్రీ బాగుంటుంది.

ఈ సినిమా కోసం చెన్నై నగరంలో షూటింగ్ చేశారు. చెన్నైలో షూటింగ్ చేయడం చాలా కష్టం. పర్మిషన్స్ ఇవ్వరు. తమిళ చిత్రాలకు కూడా పర్మిషన్స్ ఉండవు. కానీ ఈ సినిమా టీమ్ మాత్రం గెరిల్లా పద్ధతిలో షూటింగ్ చేశారు. ఇటీవల మేము చెన్నై లవ్ స్టోరీ సినిమా కోసం చెన్నైలో ఇలాగే షూటింగ్ చేయాల్సివచ్చింది.

## 13న ప్రపంచవ్యాప్తంగా

# “ఎ బ్యూటిఫుల్ బ్రేకప్”



తక్ష్, మటిల్డా హీరోహీరోయిన్లుగా నటించిన ఇంగ్లీష్ ఫీచర్ ఫిల్మ్ “ఎ బ్యూటిఫుల్ బ్రేకప్” ఒక ట్రెండ్ సెట్టింగ్ రొమాంటిక్ హారర్ థ్రిల్లర్. ఈ చిత్రాన్ని ప్రతిభావంతుడైన దర్శకుడు అజిత్ వాసన్ ఉగ్గిన రచన, దర్శకత్వంలో తెరకెక్కిం చారు. ఈ చిత్రాన్ని 5 నేచర్స్ మూవీస్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మించగా, ముద్రగడ రంగారావు, ఉగ్గిన సత్యనారాయణరావు సమర్పిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అజిత్ వాసన్ ఉగ్గిన మాట్లాడుతూ... “ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను చేరుకోవాలనే ఉద్దేశంతో ‘ఎ బ్యూటిఫుల్ బ్రేకప్’ చిత్రాన్ని పూర్తిగా ఇంగ్లీష్‌లో రూపొందించాం. మా సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది సంగీతం. లెజెండరీ సంగీత దర్శకుడు మాస్ట్రో ఇళయరాజా గారు మా చిత్రానికి సంగీతం అందించడం మా అదృష్టం.

## బంధాల విలువలను చాటి చెప్పే

# ‘సీతా పయనం’



యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా దర్శకత్వంలో నిరంజన్, ఐశ్వర్య అర్జున్ జంటగా తెరకెక్కించిన చిత్రం ‘సీతా పయనం’. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ మీద అర్జున్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ మూవీతో ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా ప్రధాన పాత్రను పోషించారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 14న రిలీజ్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు హాస్య బ్రహ్మ, పద్మశ్రీ డా. బ్రహ్మానందం ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో... హాస్య బ్రహ్మ, పద్మశ్రీ డా. బ్రహ్మానందం మాట్లాడుతూ... ‘మంచి మనిషి, రియల్ జెంటిల్మెన్ అర్జున్ గురించి ఈ ఈవెంట్‌కు వచ్చాను. రియల్ హీరోల్ని సత్కరిస్తున్నాను అని అర్జున్ చెప్పినప్పుడు ఎంతో సంతోషించాను. ఇలాంటి గొప్ప వారిని సత్కరించే అవకాశం అందరికీ లభించదు. అర్జున్ దర్శకత్వం వహించిన ‘జై హింద్ 2’ చిత్రంలో నేను నటించాను. అర్జున్ ఎప్పుడూ ఎవ్వరినీ డిమాండ్ చేయరు. ఎప్పుడూ సౌమ్యుడిగానే ఉంటారు. ఈ చిత్రంతో ఐశ్వర్యకు మంచి పేరు రావాలి, అర్జున్ పేరు నిలబెట్టాలని కోరుకుంటున్నాను. అనూప్ రూబెన్స్ అద్భుతమైన సంగీత దర్శకుడు. అచెంచలమైన భక్తి గల అర్జున్‌కి మంచి విజయం దక్కాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు. దర్శక, నిర్మాత అర్జున్ సర్జా మాట్లాడుతూ... “సీతా పయనం’ అనేది ఒక్కరి ప్రయాణం కాదు. నా కూతురిని ఓ మంచి కథతో, పాజిటివిటీ ఉన్న సినిమాతో పరిచయం చేయాలని అనుకున్నాను. ఇదొక డిఫరెంట్ జానర్ కథ. నా కూతురికి ఓ బహుమతిలా ఈ సినిమాని ఇవ్వాలని అనుకున్నాను. జనాలకు ఓ మంచి చిత్రాన్ని ఇవ్వాలనే బాధ్యతతో ఈ చిత్రాన్ని తీశాను.

# సాయి సింహాద్రి నటించిన ‘సన్ ఆఫ్’



సాయి సింహాద్రి సైన్మా బ్యానర్ మీద సాయి సింహాద్రిని హీరోగా, నిర్మాతగా చేసిన చిత్రం ‘సన్ ఆఫ్’. బత్తుల సతీష్ దర్శకత్వంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఈ మూవీని ఫిబ్రవరి 27న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో నాడు ట్రైలర్, పాటలను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో ప్రముఖ రైటర్, నిర్మాత కోన వెంకట్, సముద్ర, వి.ఎన్ ఆదిత్య, రామ సత్య నారాయణ రాజు, రఘు కుంచె తదితరులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం నిర్వహించిన ఈవెంట్‌లో.. ప్రముఖ రైటర్, నిర్మాత కోన వెంకట్ మాట్లాడుతూ .. ‘సినిమాలోని నటీనటులు, టెక్నికల్ టీంను బట్టి ఆ మూవీ మీద ఓ ఇంప్రెషన్ ఏర్పడుతుంది. ఈ మూవీకి కాస్ట్ అండ్ క్రూ బాగా సెట్ అయింది. సాయి ఈ మూవీ కోసం హీరో అయి నిర్మాత అయ్యాడా?.. నిర్మాత అయ్యాక హీరోగా మారాడా? తెలీదు. కానీ ఈ సినిమాలో మాత్రం మంచి కంటెంట్ ఉంది. ప్రతీ శుక్రవారం పదుల సంఖ్యలో చిత్రాలు వస్తున్నాయి. ఇలాంటి కంటెంట్ ఉన్న చిత్రాలు హిట్ అయితే ఇంకా చాలా మంది కొత్త వాళ్లు తెలుగు చిత్ర పరిశ్రమలోకి వస్తారు. ‘సన్ ఆఫ్’ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

# లవ్ స్టోరీలో ఇది కె.జి.ఎఫ్. లాంటిది




సౌమిత్ పోలాడి హీరోగా నటిస్తూ సాయి కే వెన్నంతో కలిసి దర్శకత్వం వహించిన చిత్రం నిలవే. శ్రేయాసి సేన్ నాయికగా పరిచయం అవుతుంది. హర్ష చెముడు, సుప్రియా ఐసోలా మరో జంటగా నటించారు. పిఓవి ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్ అల్లాడ, గిరిధర్ రావు పోలాడి, సాయి కే వెన్నం నిర్మించారు. ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న విడుదలకాబోతుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాయని సునీత ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ చిత్ర ట్రైలర్ ను ప్రదర్శించారు. అనంతరం సింగర్ సునీత మాట్లాడుతూ, ఈ మధ్య చాలా తక్కువ సినిమాల్లో చక్కటి భావోద్వేగాలు చూస్తుంటాం. అలా అన్నీ ఎమోషన్స్ చూపించేలా వున్న చిత్రమే ’నిలవే‘. కాలం మారినా ఇంటెన్స్ మ్యూజిక్ అలానే వుంటుంది. నేను ఇక్కడ వుండడానికి కారణం కూడా అదే. అద్భుతమైన ఫొటోగ్రఫీ, దర్శకత్వం, తగిన నటీనటులు వున్న సినిమా ఇది. ఈ సినిమా చూశాను. అర్థవంతమైన సినిమా ఇది. మ్యూజికల్ లవ్ స్టోరీ థియేటర్ లో ఆడేలా ప్రేక్షకులు తీర్పు ఇస్తారని, క్లాసికల్ మూవీస్ సఖి, ఏ మాయే చేశావే తరహాలో మంచి ఫీల్ గుడ్ సినిమా అవుతుందని భావిస్తున్నా అన్నారు.

## అవుట్ అండ్ అవుట్ కామెడీ

# ఎంటర్‌టైనర్ హే భగవాన్

**ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై ‘హే భగవాన్’ అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రంలో సుహాస్, శివానీ నగరం, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి ప్రముఖ పాత్రల్ని పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశూల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు గోపీ అచ్చర మీడియాతో మాట్లాడుతూ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే**

**మీ నేపథ్యం ఏంటి? సినీ పరిశ్రమలోకి ఎలా వచ్చారు?**

కన్నడలో ఎస్. నారాయణ అనే దర్శకుడి వద్ద పని చేశాను. సుహాస్ నాకు స్కూల్‌లో జూనియర్. ‘కలర్ ఫోటో’ నుంచి సుహాస్‌తో జర్నీ చేస్తూనే ఉన్నాను. ‘రైటర్ పద్మభూషణ్’కి కూడా నేను పని చేశాను.

**సుహాస్ కోసమే ఈ కథను రాసుకున్నారా?**

ఈ కథను సుహాస్‌ని దృష్టిలో పెట్టుకునే రాశాను. స్క్రిప్ట్‌లో సుహాస్ ఇన్వాల్మెంట్ ఏమీ లేదు. కానీ సెట్స్ మీద మాత్రం తన ఆలోచనల్ని, అభిప్రాయాల్ని పంచుకుంటూ ఉండేవాడు.

**ఈ కథలోకి శివానీ నగరం ఎలా వచ్చారు?**

‘అంబాజీపేట’తో సుహాస్, శివానీ హిట్ పెయిర్‌గా నిలిచారు. ఆల్రెడీ ఆ జంట జనాల్లో ఓ ముద్రను వేసింది. అందుకే తెలిసిన జంటతోనే వెళ్దామని, శివానీని ఈ చిత్రంలో తీసుకున్నాను.

**‘హే భగవాన్’కి స్ఫూర్తి ఏంటి?**

సుహాస్ బలమే కామెడీ. అందుకే ఈ చిత్రాన్ని అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా రాసుకున్నాను. కామెడీతో పాటుగా ఇందులో మంచి ఎమోషన్స్ ఉంటాయి. ఫాదర్ అండ్ సన్ ఎమోషన్‌ని చాలా కొత్తగా చూపించాం.

**‘హే భగవాన్’ అనే టైటిల్‌కి న్యాయం చేశారా?**

మన జీవితంలో ‘హే భగవాన్’ అని అనుకునే సందర్భాలెన్నో ఎదురవుతాయి. ఈ చిత్రంలోని పాత్రలకి కూడా అలాంటి ఘటనలెన్నో ఎదురవుతాయి.

**‘హే భగవాన్’ ఎలా ఉంటుంది?**


‘హే భగవాన్’లో ఎలాంటి కాంట్రవర్సీలను టచ్ చేయలేదు. స్టార్టింగ్ నుంచి ప్రీ క్లైమాక్స్ వరకు అంతా కూడా నవ్విస్తాం. కంప్లీట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గానే ఉంటుంది. చివర్లో ఓ ఎమోషనల్ టచ్ ఇస్తాం. ఫస్ట్ సీన్‌లోనే కథను ఓపెన్ చేస్తాం.

**నిర్మాతల గురించి చెప్పండి?**

నిర్మాత ఇది వరకు కన్నడలో ఓ సినిమాని చేశా రు. తెలుగులో ఆయనకు ఇదే మొదటి సినిమా. ఈ ప్రయాణంలో ఆయన మాకెంతో సపోర్ట్ చేశారు.

**సుహాస్ పాత్ర గురించి చెప్పండి?**

ఇంత వరకు సుహాస్ పాత్రలు అంటే జనాల్లో ఓ అభిప్రాయం ఉంది. ఇంత వరకు సుహాస్ చేసిన పాత్రల్లా కాకుండా కాస్త డిఫరెంట్‌గా ఇందులోని కారెక్టర్ ఉంటుంది. ఈ మూవీలో సుహాస్ ఆద్యంతం నవ్విస్తూనే ఉంటాడు. నరేష్, వెన్నెల కిషోర్, హర్ష వర్దన్, అజయ్ ఘోష్ ఇలా అన్ని పాత్రలు అందరినీ అలరిస్తాయి. నరేష్ తో పని చేయడం ఓ గొప్ప అనుభూతి.



# అలా జరిగిన కథ



ఎపిఆర్ సినీ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై రేణుక శ్రీనివాస్ నిర్మాతగా ప్రభు సూర్య దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం అలా జరిగిన కథ. కెవి గోలంధర్ సినిమాటోగ్రఫీ చేసిన ఈ చిత్రానికి మహావీర్ సంగీతాన్ని అందించగా కొండవీటి రవి కుమార్ ఎడిటర్ గా పని చేశారు. నిర్మాత రేణుక శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. ఇది మా బ్యానర్ నుండి వస్తున్న తొలి చిత్రం అలా జరిగిన కథ తొలి ప్రెస్ మీట్. సూర్య నాకు సినిమా కథ చెప్పినప్పుడు మంచి సక్సెస్ అవుతుందని నమ్మకంతో కథకు కనెక్ట్ అయ్యాను. సినిమాలో నటించిన నటీనటులు అలాగే సినిమా కోసం పని చేసిన సాంకేతిక నిపుణులు చాలా బాగా చేశారు. సినిమా కోసం చాలా కష్టపడ్డారు. వీరు అందరూ మా కొత్త బ్యానర్ కు బాగా సపోర్ట్ చేశారు. ముఖ్యంగా చిత్రం శ్రీను ముందుండి నడిపించారు. విజయ్ ఈ సినిమాలో కొత్త నటుడిలా అనిపించారు, ముందు ముందు మరిన్ని మంచి సినిమాలలో నటిస్తారు. జ్యోతి, వర్మ పాత్రలు చాలా కొత్తగా ఉంటాయి. సూర్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు. మీడియా వారు అందరూ మా సినిమాకు సపోర్ట్ చేసి మా నూతన బ్యానర్ ను ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు ప్రభు సూర్య మాట్లాడుతూ... సినిమా ముందుగా చేద్దాం అనుకున్నప్పుడు నా శ్రేయోభిలాషి అయిన శ్రీను గారికి చెప్పినప్పుడు ఆయన నన్ను నిర్మాతకు పరిచయం చేశారు. ఆమెకు చాలా నచ్చి ఓకే చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044